



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 5-8-2025 పేజీలు: 23



## స్పా సెంటర్లో గుట్టుగా వ్యభిచారం..




- పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ తనిఖీలు
- పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- స్పా పై వరుసగా టాస్క్‌ఫోర్స్ పంజా
- టాస్క్‌ఫోర్స్ పనితీరు భేష్

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

స్పా సెంటర్ ముసుగులో గుట్టుచప్పుడుగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులకు పక్కా సమాచారం అందడంతో ఎం.వీ.పీ కాలనీలో, గిరిజన్ భవన్ సమీపంలోని సెక్టార్-5 నందు గల యాక్షన్ బ్యూటీ జోన్ యునిసెక్స్ సెలూన్ స్పా సెంటర్ పై దాడి చేసి పలువురి ను అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ఇద్దరు నిర్వాహకులు ఉండగా, మరో ఇద్దరు కస్టమర్లను అలాగే ఆరుగురు బాధితులను అరెస్టు చేసి తదుపరి చర్యల కోసం ఎం.వి.పి పోలీసు స్టేషన్ కు అప్పగించడం జరిగినది.విశాఖలో చాలావరకు స్పా సెంటర్లలో రెండో కంటికి తెలియకుండా గుట్టుచప్పుడుగా వ్యభిచారం (తరువాయి 2వ పేజీలో)



## అవినీతిలో తగ్గేదేలే!



- సివిల్ కేసుల్లో భారీగా దందా..!
- ఎస్సైలు, రైటర్లే రింగ్ మాస్టర్లు..!
- భీమిలీ నియోజకవర్గం లో ఎస్సై,సీఐ బాదుడే బాదుడు..!
- నిఘా వర్గాలు పూర్తిగా నిశబ్దం.!!
- సంవత్సరాల తరబడి నగరంలోనే తిష్ట..
- పొలిటికల్ భయంతో మౌనం వహిస్తున్న కమిషనరేట్ అధికారి
- వెరిఫికేషన్ సర్టిఫికెట్లు,యాక్సిడెంట్ కేసుల్లో కాసుల వర్షం
- నివేదికలు ఇచ్చినా పట్టించుకోని కూటమి ప్రభుత్వం
- విశాఖ పోలీసులు తీరుపై సర్వత్రా విమర్శలు..!
- అధికారుల అవినీతి పై సీపీ మరికొంత క్షుణ్ణంగా వెతికితే.. భారీ అవినీతి వెలుగులోకి..!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖ పోలీసుల తీరు మారడం లేదు.విధులలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారుతున్నారు. సి.పి ఎంత గట్టిగా చెబుతున్నప్పటికీ కింద స్థాయి సిబ్బంది అతని మాట పట్టించుకోవడం లేదు.రాజకీయ అండదండలతో కింద స్థాయి పోలీసు సిబ్బంది మరింత రెచ్చిపోతున్నారు.పొలిటికల్ నాయకుల రంగులు వేసుకొని ఏ పార్టీ వస్తే ఆ పార్టీ రంగులు వీరు మర్చినట్లు రాజకీయ నేతలు కూడా మార్చారని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. చివరకి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. సి.పిని కూడా ఖాతరు చేయకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. పోలీస్ స్టేషనులను అవినీతికి అడ్డాలుగా మారుస్తున్నారు.గట్టిగా అడిగే నాధుడు లేకపోవడంతో కొన్ని కేసులలో సెటిల్మెంట్లు చేస్తూ భారీగా సొమ్మును వెనకేసుకొస్తున్నారు. సివిల్ కేసులలో తలదూర్చి ఇక్కడ కూడా ఇరువర్గాల మధ్య కమిషన్లు తీసుకుంటూ భారీగా ఆస్తులను కూడగడుతున్నారు. విశాఖ నగరంలోని కొన్ని పోలీస్ స్టేషన్లలో పరిస్థితి అలాగే ఉంది. చాలామంది పోలీస్ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ తాము చేసిన (తరువాయి 2వ పేజీలో)

## క్రూయిజ్ టూరిజం హబ్‌గా విశాఖ

- విశాఖ పోర్ట్ ట్రస్ట్ ప్రయత్నాలు ముమ్మరం
- ముంబైలో రోడ్‌షో యోచన

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)

విశాఖపట్నం - చెన్నై-పుదుచ్చేరి మధ్య నడుస్తున్న ఎం.వి ఎంప్రెస్ క్రూయిజ్ కు విశేష స్పందన లభిస్తున్న నేపథ్యంలో, తూర్పు తీరంలో విశాఖపట్నాన్ని ప్రముఖ క్రూయిజ్ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చర్యలు ముమ్మరం చేసింది. నగరంలోని మౌలిక వసతులు, సౌకర్యాలపై దృష్టిసారించి, కీలక పరిశ్రమల భాగస్వాములను ఆకర్షించేందుకు వీపీఏ ముంబైలో రోడ్‌షో నిర్వహించాలన్న ఆలోచనలో ఉంది. "భారత ఆర్థిక రాజధాని అయిన ముంబైలో క్రూయిజ్ ఆపరేటర్లు, పర్యాటక సంస్థలు, ప్రాంతీయ భాగస్వాములతో కలిసి క్రూయిజ్ టూరిజంపై సంభాషణలు జరపాలని చూస్తున్నాం" అని వీపీఏ చైర్మన్ డా. ఎం. అంగముత్తు తెలిపారు. "వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించడం, మౌలిక సదుపాయాల్లో లోపాలను తగ్గించడం, బంగాళాఖాతాన్ని సమగ్ర క్రూయిజ్ గమ్యస్థానంగా మార్చడం ప్రధాన లక్ష్యాలు," అని వివరించారు.

### ఈ కృషికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చిన అంశం

ఇటీవల కేంద్ర నౌకాశ్రయ, షిప్పింగ్, జలమార్గాల



మంత్రి సర్బానంద సోనోవాల్ చేతుల మీదుగా ప్రారంభమైన అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్. ఇది రూ. 100 కోట్ల వ్యయంతో నిర్మించబడింది. మొత్తం 12,600 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ టెర్మినల్‌లో 4,580 చద.మీ. భవన ప్రాంతం ఉంది. ఇందులో ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ కౌంటర్లు, వి.ఐ.పి. లాంజులు, రిటైల్ అవుట్‌లెట్‌లు ఉంటాయి. బెర్త్ పరంగా చూస్తే ఇది 180 మీటర్ల పొడవు, మూరింగ్ డాల్ఫిన్లతో నిర్మితమై, 331 మీటర్ల ఎల్.వో.ఏ కలిగిన నౌకలను హ్యాండిల్ చేయగలదు. టెర్మినల్ 2,000 మంది ప్రయాణికులకు ఒకేసారి సేవలందించగల సామర్థ్యంతోపాటు, 10 బస్సులు, 100 కార్లు, 25 ద్విచక్ర వాహనాలకు పార్కింగ్ సదుపాయం కలిగి ఉంటుంది. విశాఖ విమానాశ్రయం నుండి కేవలం 13.7 కి.మీ దూరంలో (తరువాయి 2వ పేజీలో)

## ఏయూ అనుబంధ కళాశాలల్లో నకిలీ సర్టిఫికెట్లతో ప్రవేశానికి చెక్

కఠిన ఆదేశాలు జారీ చేసిన ఆంధ్ర యూనివర్సిటీ



(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో)

విశాఖపట్నం, అల్లూరి సీతా రామరాజు, అనకాపల్లి, విజయ నగరం జిల్లాల్లో ఉన్న 305 అను బంధ కళాశాలలకు ఆంధ్ర విశ్వ విద్యాలయం కఠిన ఆదేశాలు జారీ చేసింది. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో విద్యార్థులను చేర్పించే ముందు వారి విద్యా ధృవీకరణ పత్రాలను పూర్తిగా పరిశీలించా ల్సిందిగా స్పష్టం చేసింది.

(తరువాయి 2వ పేజీలో)

## ఉక్కు శాఖా మంత్రిని కలిసిన ఎంపీ శ్రీభరత్




- తొలగించిన కాంట్రాక్టు ఉద్యోగులను పునర్నియామకం చేయాలని విజ్ఞప్తి
- స్టీల్ ప్లాంట్‌లో పూర్తిస్థాయి ఉద్యోగుల నియామకం చేయాలి

**విశాఖపట్నం ఆగస్టు 4, మేజర్ న్యూస్:** విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర ఉక్కు, పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామిని కలుసుకొని విశాఖ స్టీల్ ప్లాంట్ కు సంబంధించిన ముఖ్యమైన సమస్యలను ఆయన దృష్టి కి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కీలకంగా పనిచేసిన ఆర్ కార్డులు కలిగిన కాంట్రాక్ట్ ఉద్యోగుల పునర్నియామకాన్ని కేంద్రం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. అలాగే, స్టీల్ ప్లాంట్ లో ఉన్న కేంద్రీయ విద్యాలయాన్ని కేంద్ర విద్యా (తరువాయి 2వ పేజీలో)

(మొదటి పేజీ తరువాయి)

## స్పా సెంటర్లో గుట్టుగా వ్యభిచారం..




నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో కూడా పలుమార్లు పోలీసులు సోదాలు నిర్వహించి, పలువురుపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది. అయినప్పటికీ మళ్ళీ అదే తంతు కొనసాగుతుంది. ఇతర జిల్లాల నుంచి అలాగే ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన యువతులు ద్వారా ఈ వ్యభిచార కూపాన్ని నిర్వహిస్తున్నారు. అయితే వీటిపై విశాఖ పోలీసులు సీరియస్ గా దృష్టి సారించకపోవడం వల్ల నిర్వాహకులు మరింత బరితెగించి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. సిపి ఇకమీదట అయినా ఎప్పటికప్పుడు స్పా సెంటర్ లపై తనిఖీలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని పలువురు కోరుతున్నారు.అలాగే వరుస దాడులతో టాస్కోర్స్ అసాంఘిక శక్తులు పై ఉక్కుపాదం మోపడం తో కాస్త క్రైం రేటు తగ్గుముఖం పెట్టినట్లు కనిపిస్తుందని ప్రజలు అంటున్నారు.. టాస్కోర్స్ పోలీసుల పని తీరు భేష్..!

## క్రూయిజ్ టూరిజం హబ్‌గా విశాఖ

ఈ క్రూయిజ్ టెర్మినల్ ఉండడం మరో విశేషం. ఇటీవల జరిగిన పోర్ట్స్ కాన్క్లేవ్‌లో విశాఖపట్నం క్రూయిజ్ గమ్యస్థానంగా ఉన్న సామర్థ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రస్తుతం విశాఖ పోర్టు అథారిటీ, ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ క్రూయిజ్ ఆపరేటర్లతో కలిసి క్రూయిజ్ భారత్ మిషన్ కింద మరిన్ని దేశీయ, అంతర్జాతీయ క్రూయిజ్ సేవల ప్రణాళికను రూపొందిస్తోంది. ఇందులో భాగంగా త్వరలోనే ముంబైలో రోడ్ షో నిర్వహించడానికి కూడా పోర్టు అథారిటీ చురుకుగా ఏర్పాట్లు చేస్తోంది. వీటి ద్వారా విశాఖపట్నం తూర్పు తీరానికి గేట్‌వే క్రూయిజ్ హబ్‌గా మారబోతోందనే నమ్మకంతో అధికారులు ముందుకు సాగుతున్నారు.

## ఉక్కు శాఖా మంత్రి ని కలిసిన ఎంపీ శ్రీభరత్

మంత్రిత్వ శాఖకు బదిలీ చేయాలని, తద్వారా విద్యార్థులకు స్థిరమైన విద్యా సదుపాయాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్లాంట్ పరిధిలో నడుస్తున్న విమల విద్యాలయం సిబ్బందికి వాలంటరీ రిటైర్మెంట్ స్కీం అమలుచేయాలని, తద్వారా వారికి ఆర్థిక భద్రత కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ , సంస్థలో పూర్తిస్థాయి ఉద్యోగుల నియామకం అత్యవసరమని, దీనివల్ల ప్రమోషన్లు, ఉత్పత్తి సామర్థ్యం, ముడిసరకుల లభ్యత వంటి వ్యూహాత్మక అంశాలను సమర్థంగా ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని మంత్రికి వివరించారు. ఎంపీ శ్రీభరత్ తీసుకెళ్లిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిగణించి చర్యలు తీసుకుంటామని ఉక్కు శాఖా మంత్రి పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి మంత్రిత్వ శాఖ తరపున పూర్తి మద్దతుతో ముందుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## ప్రవేశానికి చెక్

బీహార్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి నకిలీ ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లతో కొంతమంది విద్యార్థులు, ముఖ్యంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కోర్సుల్లో ప్రవేశాలు పొందుతున్నట్టు తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ చర్యకు దిగింది. 305 అనుబంధ కళాశాలల్లో సుమారు 150%-%160 వరకు ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీలు అందిస్తున్నాయి. ఇప్పటికే అడ్మిషన్ పొందిన వారి సర్టిఫికెట్లను రెండు వారాల్లో ధృవీకరించాలని కళాశాలలపై ఆదేశాలు జారీ చేసింది.

### నకిలీ ధ్రువపత్రాలపై నిఘా

“కొంతమంది అభ్యర్థులు అసలు లేనటువంటి సర్టిఫికెట్లతో డిగ్రీల్లో చేరుతున్నట్టు మా దృష్టికి వచ్చింది,” అని కళాశాల అభివృద్ధి మండలి డీన్ ప్రొఫెసర్ టీవీ కృష్ణ తెలిపారు. “నోటీసులు పంపించాం. నివేదికలు రాగానే తగిన చర్యలు తీసుకుంటాం. నకిలీ సంస్థల వల్ల విద్యార్థులు చట్టపరమైన సమస్యల్లో చిక్కుకోవచ్చు” అని హెచ్చరించారు. విశ్వవిద్యాలయ వర్గాల ప్రకారం, తమిళనాడు విద్యార్థులు ఎక్కువగా లా కోర్సుల్లో చేరుతుండగా, ఒడిశా విద్యార్థులు ఆర్ట్స్, సైన్స్ కోర్సుల్లో అడ్మిషన్ పొందుతున్నారు. కొంతమంది పార్ట్‌టైమ్ ఉద్యోగాల కోసం విశాఖకు వచ్చి, అనుమానాస్పద అర్హతలతో డిగ్రీ చదవడానికి ప్రయత్నిస్తున్నారని అధికారులు తెలిపారు.

### ఆదేశాలు పాటించకుంటే కఠిన చర్యలు

“విద్యా ధృవీకరణ లేకుండా విద్యార్థులను చేర్చిన కళాశాలలపై చర్యలు తప్పవు. అనుబంధ కళాశాలలు, క్యాంపస్ కళాశాలలందరూ విద్యార్థుల అర్హతలను నిర్ధారించాలి,” అని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఇ.ఎన్. ధనంజయరావు పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే విద్యార్థులు, కళాశాలలు చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# అవినీతిలో తగ్గేదేలే!

(మొదటి పేజీ తరువాయి)

తప్పులను కప్పిపుచ్చుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. బార్లు, మద్యం దుకాణాల వద్ద నెలసరి మామూళ్ల వసూలు చేస్తూ ఉండటం సర్వసాధారణంగా మారింది. అవినీతికి పాల్పడుతున్న పోలీసు అధికారుల వ్యవహారంపై సిపి సీరియస్ గానే ఉన్నారు. అయితే ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నారు. సిపి స్పందించి చర్యలు తీసుకుంటున్నారు అన్న విషయం తెలిసినా కూడా కొందరు పోలీసు సిబ్బంది అస్సలు భయపడటం లేదు. మేము మోనార్కులం మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా యాక్సిడెంట్,సివిల్, చీటింగ్,ఆత్మహత్య కేసుల్లో భారీగా వసూళ్లు చేస్తూ ప్రజల జేబులను గుల్ల చేస్తున్నారు. వసూళ్లకు రింగ్ మాస్టర్లు గా ఎస్సైలు,స్టేషన్ రైటర్లే వ్యవహరిస్తుండటం విశేషం. స్టేషన్ ఖర్చులు పేరుతో స్టేషన్లో నే హుండీ పెట్టేసి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పోలీసు బాస్ మందలిస్తున్న సబ్ డివిజన్ ఏసీపీ లకు, సీఐలకు భయం లేకుండా పోతుంది.శివారు ప్రాంతాల్లో భీమిలీ నియోజకవర్గ లో ఓ స్టేషన్ సీఐ భూ సెటిల్మెంట్ కి ఏకంగా బానిస అయిపోయాడనే ఆరోపణలు వచ్చి పడుతున్నాయి. ఎమ్మెల్యే అనుచరులు వచ్చి అడిగితే చాలు నీకెంత.. నాకెంత.. అనే పరిస్థితికి వచ్చింది వ్యవహారం. పేరుకు నేను చాలా హానస్ట్ అని చెప్పుకుని రెండు చేతులతో సదరు అధికారి అడ్డగోలుగా సంపాదిస్తున్నాడు.ఎమ్మెల్యే సార్ సామాజిక వర్గం కావడంతో ఎస్సై నుండే అదే నియోజకవర్గం లో పని చేసి కులం పేరుతో రంగులు మార్చి పక్క స్కేచ్ తో పోస్టింగ్ సంపాదించారు. ఇంకా అంతే ఎమ్మెల్యే వచ్చారు అంటే ఇంకా స్టేషన్ వదిలేసి ప్రోటోకాల్ పేరుతో రోజు అంతా స్వామి సేవతో సరి పెడుతున్నాడు.ఇదే నియోజక వర్గం లో ఓ ఎస్సై సోషల్ మీడియా ను అడ్డు పెట్టుకొని ప్రమాదం లో బాధితుల కు సహాయం చేయాలని ఏకంగా బాధితల పేరున లక్షల్లో మింగేసాడు.. ఈ ఎస్సై దోపిడీ సీపీ వెతికిన దొరకదు అని నేరుగా ఆ ఎస్సై చెప్పుకోవడం గమనార్హం..!పాత నగరం సమీప స్టేషన్లో వాటాలు విషయంలో సరిగ్గా లేకపోవడంతో ఒక సిఐ.. ఏసీపీ మధ్య పెద్ద కోల్డ్ వార్ నడుస్తునట్లే చెప్పాలి.

వాస్తవానికి ఆ సీఐపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్న కానీ పోలీసు ప్రిన్సిపాల్ కి అతను కొట్టే భజన ఇష్టం.. అందుకే చర్యలు శూన్యం అంటూ పలువురు మాట్లాడుకుంటున్నారు.ఒక ఏసీపీ స్టయిలే డిఫరెంట్ అందుకే పోలీసు ప్రిన్సిపాల్ అసలు పట్టించుకోరు.. ఎందుకంటే ఎక్కడ రాద్ధాంతం చేసాడో అని భావించడం వల్ల ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు ఆడ్డుగోలు గా ప్రతి కేసుల్లో దోపిడీ చేయడం సర్వసాధారణంగా మారింది.సిటీ స్టేషన్ పరిధిలో అనేక కేసుల్లో రైటర్లు,ఇన్స్పెక్టర్ లు గుట్టుగా అవినీతి చేసి అధికారుల కు వాటాలు పంచుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.కమిషనరేట్ చరిత్రలో భారీగా పోలీసుల్లో పెరిగిన అవినీతి పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.

12..15 ఏళ్ల నుండి స్థానిక కానిస్టేబుల్స్ , ఎస్సై లు నగరంలో ఉండిపోవడం తో విచ్చలవిడిగా సంపాదనకు అలవాటు పడ్డారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉన్న పోలీసు శాఖ నేడు ఎవరూ ఇంకా చూడలేనంతగా 10 ఏళ్ళు వెనక్కి వెళ్లిపోయిందనే సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఫోటో పోజులు ఇచ్చే అధికారులు... స్టేటస్ లో కష్టాలు చెప్పి లక్షల్లో దండెసిన అధికారులు ట్రెండ్ ఇప్పుడు నడుస్తుందనే చెప్పాలి. విశాఖ పోలీసుల తీరుపై రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం పట్ల విశాఖ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పోలీస్ కమిషనర్ క్రమశిక్షణతో తన విధులు నిర్వహిస్తూ తన మార్కు పాలన సాగిస్తున్నారు. కొంతమంది పోలీసు అధికారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. విధి నిర్వహణలో అలక్ష్యం వహించకుండా,అక్రమాలకు పాల్పడకుండా ఉండాలని సిపి ఎంత చెప్పినప్పటికీ కూడా కింద స్థాయి పోలీస్ సిబ్బంది అతని మాటలను పెడచెవిన పెడుతున్నారు. తమకు రాజకీయ నేతల అండదండలు ఉండడంతో సిపి కూడా తమను ఏమి చేయలేరనే ధైర్యంతో ఉన్నారు.ఆ ధైర్యంతోనే ప్రోటోకాల్ ను సైతం పక్కనపెట్టి, కొంతమంది రాజకీయ నేతలకు ఊడిగం చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. తాము ఏ తప్పు చేసిన, తమను కాపాడేందుకు, తమ వెనుక రాజకీయ నేతలు ఉన్నారనే ధైర్యం ఎక్కువైపోయింది. కూటమినేతల అండదండలతోనే తమ బదిలీలను సైతం నిలుపుదల చేయించుకుంటూ ఎక్కువ ఆదాయం వచ్చే పోలీస్ స్టేషన్లోనే సంవత్సరాల తరబడి తిష్ట వేసుకుని ఉంటున్నారు. ఎస్సైలు అలాగే సీఐలు అదేవిధంగా కొందరు కానిస్టేబుల్స్ కూడా నగరంలోని పోలీస్ స్టేషన్లో చాలా ఏళ్లుగా ఒకే చోట విధులు నిర్వహిస్తూ ఉండటం విశేషం. ఒకే స్టేషన్లో ఎక్కువ కాలం పని చేస్తూ ఉండటం వల్ల వారు భారీగా అవినీతికి పాల్పడుతూ ఉండటం జరుగుతుంది.దీనికి తోడు నెల మామూళ్లు కూడా వసూళ్లు చేసి వాటాలు వేసుకుంటున్నారు. తమకు అనుకూలంగా ఉన్నచోట వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుంటూ పలువురు వద్ద డబ్బులు దండుకుంటున్నారు. ఎవరైనా గట్టిగా అడిగితే వారిపై తప్పుడు కేసులు పెడదామని బెదిరిస్తూ వస్తున్నారు.నగరంలో చాలామంది పోలీసుల బారిన పడి బాధితులుగా మారిన వారు కూడా ఉన్నారు. చివరికి బాధితులు సిపిని ఆశ్రయించి తమకు న్యాయం చేయాలంటూ వేడుకోవడం కూడా కనిపిస్తూ ఉంది. అయితే ఈ విషయంలో కొంతమేర సిపి స్పందించి చర్యలు తీసుకుంటున్నప్పటికీ రాజకీయ ఒత్తిళ్ల మేరకు ఆ చర్యలు తాత్కాలికంగానే మారుతున్నాయి తప్ప పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం అనేది కనిపించడం లేదు. ఇప్పటికైనా సిపి అవినీతి పోలీసు అధికారులపై దృష్టి సారించి వారి పై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అనధికారిక లేఅవుట్ల క్రమబద్ధీకరణపై అవగాహన సదస్సు




**బొబ్బిలి,ఆగస్టు 4, మేజర్ న్యూస్:** బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (బుడా)పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలలో అనధికారిక లేఔట్లను వెంటనే క్రమబద్ధీకరణ చేసే విధంగా అధికారులు, ఉద్యోగులు చర్యలు తీసుకోవాలని, బుడా అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి శ్రీమతి వాణి అన్నారు. బొబ్బిలి మండల పరిషత్ ఎంపీడీవో కార్యాలయం లో బుడా పరిధిలోగల మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయతీ కార్యదర్శులు మరియు పంచాయతీ సర్పంచులకు ఈ విషయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎల్ఆర్ఎస్-020 పథకం అనగా అనధికారిక లేఔట్ల మరియు బిల్డింగుల క్రమబద్ధీకరణ మరియు జీవో ఎంఎస్ నెంబర్ -113 సవరణపై అవగాహన మరియు ఆన్లైన్ బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ సిస్టం (ఓబిపిఏఎస్) పై శిక్షణ ఇవ్వడం జరిగింది. రియల్ ఎస్టేట్స్ వ్యాపారాలు చేస్తున్న వారితో మాట్లాడి, బిల్డింగ్స్ లేదా లేఔట్స్ కి కూడా, ప్లాన్ అప్రూవల్ తీసుకొని వ్యాపారాలు చేయాలని, అవగాహన కల్పించాలని తెలియజేశారు. అనధికారిక లేఔట్ల క్రమబద్ధీకరణ పై తక్షణమే దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎంపీడీవో పి. రవికుమార్, వివిధ గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలకు సడలింపు ఇవ్వండి



**పాలకొండ, ఆగస్టు 4,మేజర్ న్యూస్:** ఆర్ఎంపీలకు సడలింపు ఇవ్వండి అని తహసీల్దార్ రాదాకృష్ణ ను కలిసి పాలకొండ పట్టణ టిడిపి నేత పల్లా కొండలరావు కోరారు. ప్రజా ఆరోగ్యంలో నేనున్నానని ముందుకు వచ్చిన వ్యక్తి ఆర్ఎంపీ అని రాత్రి పగలు తేడా లేకుండా పిలవగానే ఆరోగ్యం గురించి అడిగి సకాలంలో ఏం చేయాలని చెప్పిన వ్యక్తి ఒక్క ఆర్ఎంపీ అని అన్నారు. పెద్ద డాక్టర్ దగ్గరికి పోతే ఫోన్ ఎత్తన పరిస్థితులు కూడా ఉంటాయి సకాలంలో ఏం చేయాలని తెలియక మరణించే పరిస్థితులు కూడా మనం చూస్తుంటాం అన్నారు. నూటికి ఒకళ్ళిద్దరూ చేసిన పనికి మమ్మల్ని బలి చేయడం కరెక్ట్ కాదని ఆర్ఎంపీ లు అవేదన చెందారు.ఎప్పటికైనా ప్రభుత్వ పెద్దలు దయ తలచి ఆర్ఎంపీలు చేస్తున్న వృత్తిని కొద్దిగా సలింపు ఇవ్వాలని మాకు న్యాయం చేస్తారని పాలకొండ రెవెన్యూ అధికారి కి వినతి పత్రం అందించారు.




## రోడ్డు భద్రతా నియమాలు,ట్రాఫిక్ నియమాలు

# పాటించడం చాలా ముఖ్యం



**పాయకరావుపేట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నియమాలు పాటించడం చాలా ముఖ్యమని శ్రీ ప్రకాష్ లో విద్యార్థులకు, డ్రైవర్లకు జరిగిన అవగాహన సదస్సులో పాయకరావుపేట సి.ఐ అప్పన్న తెలిపారు.రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని,ట్రాఫిక్ సులభతరం అవుతుందని తెలిపారు.వేగ పరిమితిని పాటించాలని,బైక్ లపై వెళుతున్నప్పుడు హెల్మెట్,ఫోర్ వీలర్స్ పై వెళుతున్నప్పుడు సీట్ బెల్ట్ నియమాలు తప్పక పాటించాలని,ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు గుర్తులను గమనించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, డ్రైవర్స్ పాల్గొన్నారు.

# సబ్సిడీపై పశుదాణ పంపిణీ



**రావికమతం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ఏభై శాతం సబ్సిడీపై అందిస్తున్న పసి దాణా సద్వినియోగ పరచుకోవాలని మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకరరావు కోరారు. చినపాచిల లో సోమవారం పశువైద్యాధికారిణి బాల తేజ ఆధ్వర్యంలో చేపట్టిన పశుదాన పంపిణీ ని శంకర్రావు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి వివిధ పథకాలు అమలు చేస్తున్నారు. వైద్యాధికారిణి బాల తేజ మాట్లాడుతూ సబ్సిడీపై ప్రభుత్వం పంపిణీ చేస్తున్న దాన అధిక ప్రోటీన్, విటమిన్ తో కూడిది అని తెలిపారు. ఈ దాణ పశువులకు మేతగా ఇవ్వడం వలన పశువులు ఆరోగ్యంగా ఉండడంతో పాటు పాల ఉత్పత్తి పెరుగుతుందని చెప్పారు ఆరోగ్యవంతమైన పెయ్యిలు కూడా పుడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నూకేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ ఫార్మాసిటీ లూపిన్ పరిశ్రమలో ప్రమాదం

- అస్వస్థతకు గురైన ఆరుగురు కార్మికులు
- ఆసుపత్రికి తరలించిన యాజమాన్యం
- ఇద్దరు కార్మికుల డిస్చార్జ్
- ప్రమాద ఘటనను గోప్యంగా ఉంచిన యాజమాన్యం
- వార్త కవర్ చేసేందుకు వెళ్లిన మీడియాపై చిందులు
- వరుస ప్రమాద ఘటనలపై కార్మికుల ఆందోళన






**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో:** ఉమ్మడి విశాఖ పరిధిలో పరిశ్రమల్లో జరుగుతున్న వరుస ప్రమాదాలు కలవరపెడుతున్నాయి. ప్రధానంగా రియాక్టర్ల పేలుళ్లతో ప్రాణ నష్టం సంభవిస్తోంది.విష వాయువులు లీక్ ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయి. తాజాగా జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లూపిన్ ఫార్మా పరిశ్రమలో ప్రమాదం సంభవించింది.విష వాయువులు పీల్చి ఆరుగురు అస్వస్థతకు గురయ్యారు.సాయి షిఫ్ట్ ఇంచార్జ్ సాయి,కెమిస్ట్ గణేష్, రాఘవేంద్ర, నాయుడు ఉద్యోగులు అస్వస్థతకు లోనయ్యారు. సోమవారం తెల్లవారు 4 గంటలకి ప్రమాదం జరిగితే యాజమాన్యం మాత్రం ఈ విషయాన్ని బయటకు తెలియనీయకుండా చాలా గోప్యంగా వ్యవహరించింది. అస్వస్థతకు గురైన కార్మికులు ప్రస్తుతం షీలా నగర్ కిమ్స్ హాస్పిటల్ ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. మిగతా ఇద్దరిని డిశ్చార్జ్ చేసినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. ఈ వార్తని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా పై యాజమాన్యం వ్యవహరించిన తీరు పట్ల విమర్శలు వస్తున్నాయి.

### కార్మికులను వెంటాడుతున్న ప్రాణభయం..

విశాఖ పరిధిలోని పరవాడ జేఎన్ ఫార్మాసిటీలో 90 వరకు కంపెనీలు ఉండగా, అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్ పరిధిలో 208 పరిశ్రమలు ఉన్నాయి. అందులో 130 వరకు రెడ్ కేటగిరీకి చెందిన ప్రమాదకర పరిశ్రమలు. అయితే ఫార్మా, కెమికల్ పరిశ్రమల్లో రియాక్టర్ల వద్ద ఉష్ణోగ్రతలు, ప్రెషర్ గేజ్‌లు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తప్పనిసరిగా చూసుకోవాలి. ఒత్తిడి ఎక్కువైనప్పుడు సెన్సర్ల ద్వారా అలారం మోగే వ్యవస్థ కచ్చితంగా ఉండాలి. రియాక్టర్‌పై రప్చర్ డిస్క్ ఉంటుంది. ప్రెషర్ ఎక్కువైనప్పుడు డిస్క్ ఊడిపోయి, ఆవిరి బయటకు తన్ని ప్రాణనష్టం తప్పుతుంది. ఇంత కీలకమైనచోట నిపుణులకు బాధ్యతలు అప్పగించాలి. అయితే ఇతర రాష్ట్రాల నుంచి కొత్తగా వచ్చినవారికి విధులు కేటాయిస్తున్నారని, ఇదే ప్రమాదాలకు కారణమవుతోందని నిపుణులు చెబుతున్నారు.

### పరిశ్రమల్లో ప్రాణభయం

"ఈ మధ్య కాలంలో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం గత కొంతకాలంగా సేఫ్టీ ఆడిట్స్ జరగటం ల్లేదు. సాధారణ తనిఖీలతోపాటు, ప్రైవేటుగా థర్డ్ పార్టీతో కొన్ని రకాల సేఫ్టీ ఆడిట్స్ నిర్వహించాలని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్ణయించింది. థర్డ్ పార్టీ ఆడిట్‌తో లోపాలను గుర్తించినప్పటికీ వాటిని పరిష్కరించకుండా కాసులు దండుకుని కళ్లు మూసుకున్నారు. ఆ పాపాలే ఇప్పుడు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రమాద తీవ్రత పరిశ్రమ దాటి బయటకు వస్తే 'ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్' అమలు చేస్తారు. విశాఖ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో పరిశ్రమల శాఖ ఈ ప్లాన్ చేయాలి. పదిహేనేళ్ల కిందట ఉన్న ఈ ప్లాన్‌ను అప్పటి నుంచీ అప్‌డేట్ చేయలేదు. ఈ వ్యవధిలో ఎన్నో కొత్త పరిశ్రమలొచ్చాయి. ప్రమాదకరమైన పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. జిల్లాల విభజనతో నైసర్గిక స్వరూపం మారిపోయింది. అందుకు తగ్గ ఆఫ్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్‌పై ఎవరూ దృష్టి పెట్టలేదు.

### విశాఖలోని కేజీహెచే దిక్కు..!

పారిశ్రామికవాడల్లో ఏదైనా ప్రమాదం సంభవిస్తే క్షతగ్రాతులకు బర్న్ వార్డులో మెరుగైన చికిత్స అందించాలంటే విశాఖలోని కేజీహెచే దిక్కు. ఈలోగా సకాలంలో వైద్యం అందక ఎంతోమంది మృతి చెందుతున్న ఘటనలు ఉన్నాయి. పరవాడ, అచ్యుతాపురం ప్రాంతంలో అధునాతన వైద్యశాల నిర్మాణంలో భాగంగా ఈ-బానింగ్ ఇండస్ట్రియల్ పార్కులో గతంలో స్థలం గుర్తించారు. విరాళాలు ఇవ్వడానికి కొన్ని కంపెనీలూ ముందుకొచ్చాయి. అయితే ఎందుకనో ఈ ప్రతిపాదన అటకెక్కింది. లారస్ ప్రమాద సమయంలో ఆధునాతన ఆసుపత్రి నిర్మాణంపై సమీక్ష నిర్వహించి వదిలేశారు. సాహితీ ప్రమాద ఘటన సమయంలో సీఎస్ఆర్ నిధులతో అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో బర్న్స్ వార్డు నిర్మిస్తామని అప్పటి మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రకటించినా ఫలితం లేదు.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వమైన ఈ దిశగా దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే కప్ ట్రోఫీ ఆవిష్కరణ - ఎమ్మెల్యే పళ్ళ శ్రీనివాస్



**మునగపాక, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా. దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో. ఆగస్టు. 18. 19.20. తేదీలలో రాష్ట్రస్థాయి. స్రీలు, పురుషులు. కబడ్డీ పోటీలునాగులపల్లి గ్రామంలో. నిర్వహించడం జరుగుతుంది. దీంట్లో భాగంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. రాష్ట్ర కబాడీ అసోసియేషన్ చైర్మన్ పల్లా శ్రీనివాసరావు చేతుల మీదుగా. ఎమ్మెల్యే కప్పు ట్రోఫీ సోమవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ నా సోదరుడు నా సహచర ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జన్మదినం పురస్కరించుకొని నాగులపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న రాష్ట్రస్థాయి స్త్రీ పురుషుల కబాడీ పోటీలు నిర్వహించటం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల పట్ల యువతకి ఆసక్తి కలిగించడంతో పాటు వాళ్లలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి తద్వారా వాళ్లకు క్రీడల ద్వారా రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తుందని మరి గత ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం ద్వారా వేలాది రూపాయలు అక్రమంగా దోచుకుని గ్రామీణ క్రీడలను భ్రష్టు పట్టించారని ఎద్దేవా చేశారు కానీ మన కూటమి ప్రభుత్వం గ్రామీణ యువతకు క్రీడల్లో మంచి అవకాశాలు ఏర్పడే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడలు ప్రోత్సహించడం ద్వారా శారీరక మానసికంగా దృఢంగా తయారు చేసి వాళ్లకు రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా ఎదగడానికి అవసరమయ్యే అన్ని అవకాశాలను కల్పించడం ద్వారా క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పించడంలో ఈ ప్రభుత్వం ముందుంటుందని తెలియజేశారు.

# బాబు షురూటీ మోసం గ్యారెంటీ రచ్చబండ కార్యక్రమం



**అచ్చుతాపురం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** బాబు షురూటీ మోసం గ్యారంటీ - గ్రామ రచ్చబండ కార్యక్రమం యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ బాబు షురూటీ మోసం గ్యారంటీ గ్రామ రచ్చబండ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సోమవారం అచ్చుతాపురం మండలంలోని జగ్గంపేట, కాజీ పాలెం, పెదపాడు, తిమ్మరాజుపేట గ్రామాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిచయం అవుతూ,గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని చంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలని ప్రతి కార్యకర్తను ధర్మశ్రీ ఆకాంక్షించారు. వైసీపీ బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అచ్చుతాపురం జడ్పిటిసి లాలం రాంబాబు ఎంపీపీ కోనా సంధ్యా బుజ్జి మండల పార్టీ అధ్యక్షులు శంకర్రావు కో ఆప్షన్ జెడ్పిటిసి నర్మల్ కుమార్ ఎలమంచిలి నియోజకవర్గ యువజన అధ్యక్షులు సింయుద్రి బుజ్జి, అచ్చుతాపురం మండల యువజన అధ్యక్షులు కారుకుండి శ్రీను వైస్ ఎం పీపీ శ్రీనివాసరావు,వివిధ గ్రామాల సర్పంచులు పీలా నరసింహారావు, దొడ్డి కృష్ణ, ఉమ్మడి జగన్, భీముని వెంకటేశ్వరరావు, చౌడుపల్లి దేవుడు, బలిరెడ్డి శ్రీను,ఎంపీటీసీలు రావి శోభన్ బాబు వైసీపీ నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### అర్జీలు పునరావృతం కాకుండా

# సమస్యలకు పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం, ఆగష్టు 4, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ భవనం లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, డి ఆర్ ఒ శ్రీనివాసమూర్తి , డిప్యూటి కలెక్టర్ లు వెంకటేశ్వర రావు, ప్రమీలా గాంధీ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్జీల పరిష్కారం పై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత గడువు లోగా పరిష్కారం చేయాలని అధికారులను అదేశించారు. అర్జీలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం అమలుపై ఉన్నతాధికారుల అదేశాలను అమలు చేయాలని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్. అర్జీల పరిష్కారంలో, ఉన్నతాధికారుల అదేశాల అమలులో కొంతమంది జిల్లా అధికారులు అలసత్వం వహిస్తున్నారని, అర్జీలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబందించిన అర్జీల పరిష్కార స్థితిపై రోజువారీ సమీక్ష నిర్వహించుకోవాలన్నారు. పి.జి.ఆర్.ఎస్.కార్యక్రమంలో ప్రజలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 198 అర్జీలు అందజేశారు.

## జర్నలిస్టుల డిమాండ్లు పరిష్కరించాలి



**రామభద్రపురం, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** జర్నలిస్టుల 8 సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని జర్నలిస్టుల సంఘం నాయకులు పివి.సత్యారావు, చౌక్కావు నారాయణరావు, ఆకుల వెంకటరావు, చౌక్కావు రామకృష్ణలు కోరారు. సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అజు రఫీ జాన్కు వినతిపత్రం అందించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉచిత ఇళ్ల స్థలాలు కేటాయించాలని, మీడియా కమిటీ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు వయస్సుతో ప్రమేయంలేకుండా పెన్షన్ మంజూరు చేయాలని, కొత్తవారికి వెంటనే అక్విడేషన్లు జారీ చేయాలని కోరారు.

## ఉద్యోగులకు రిఫ్రెష్ మెంట్ శిక్షణ కార్యక్రమాలు

**బొబ్బిలి, ఆగష్టు 4, మేజర్ న్యూస్:** బొబ్బిలి పరిధిలో ఉన్నటువంటి ఉద్యోగస్తులకు రిఫ్రెష్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులకు బిల్లులు ప్రాసెస్ చేయడం, పెన్షన్ మరియు హెచ్ సి ఎం ఎస్ఆర్టి అంశాలలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని



ఆఫీసులు యొక్క సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం,ఉప ఖజానా అధికారి అప్పలనాయుడు, సీనియర్ అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం ప్రతినిధి రాజేశ్వరి అక్కయ్య పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఒత్తిడికి లోను కాకుండా స్మార్ట్ ఎంప్లాయి స్ట్రెస్ మేనేజ్మెంట్ అండ్ రిలీఫ్ టెక్నిక్ విధానాన్ని గూర్చి ప్రసంగించారు. అనంతరం ఉద్యోగస్తులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.




## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**తెర్లాం, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కూనాయ వలస గ్రామ అంగనవాడి సెక్టార్ పరిధిలో గల అంగన్వాడి కార్యకర్తలు తల్లి పాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి .విజయబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని అందుకు తల్లి ప్రసవించిన గంటకే ముర్రుపాలు బిడ్డకు అందించాలని ఆయన సూచించారు. శిశువుకు ఆరోగ్య పరిరక్షణ బలపడుతుందన్నారు. బిడ్డకు ముర్రుపాలే తొలి టీకా అవుతుందని అందుకు ప్రతి తల్లి బిడ్డను కనడమే కాదు ఆ బిడ్డకు తల్లిపాలు కచ్చితంగా అందించాలని ఆయన కోరారు. అనంతరం కార్యకర్తలు వి. సింహాచలం అంగనవాడి కేంద్రాల్లో స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. తల్లులకు బాలింతలకు ఆరోగ్య రీత్యా తీసుకోవలసిన ఆహార వస్తువులను ప్రదర్శన ఏర్పాటు చేసి వాటిని వినియోగించే విధానాన్ని తెలియజేశారు .కార్యక్రమంలో వారితోపాటు అంగన్వాడి కార్యకర్తలువి.సింహాచలం డి. సింహాచలం ఏ. సత్యవతి ఎం . లక్ష్మి వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు గర్భిణీలు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు

## వద్దు బాబోయ్ వద్దు..
## పాత వాటితో పని చెప్పొద్దు



- **నెట్ వర్క్ అందక లబ్దిదారులు, అధికార్లతో చీవాట్లు తింటున్న కార్యకర్తలు**
- **ఐసిడిఎస్ కార్యాలయంలో విడిచి వచ్చేసిన సెల్ ఫోన్లు**

**భోగాపురం ఆగస్టు 4, మేజర్ న్యూస్:** ఇప్పుడు వాడుతున్న సెల్ ఫోన్ల తో నానా అవస్థలు పడుతున్నామని వీటి స్థానంలో కొత్త ఫోన్లను తక్షణమే ఇవ్వాలని భోగాపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యకర్తలంతా ముక్తకంఠంతో తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా సోమవారం వారంతా కార్యాలయానికి విచ్చేసి వారి వద్ద ఉన్న ఫోన్లను కార్యాలయంలో విడిచిపెట్టి వెనుదిరిగారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలో ఉన్న 11సెక్టార్ల పరిధిలో ఉన్న 272 సెంటర్ల కు చెందిన కార్యకర్తలంతా వారి ఫోన్లను మాకొద్దంటూ విడిచిపెట్టారు. తక్షణమే 5జి కొత్త సెల్ ఫోన్లు కావాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని, నెట్ సౌకర్యం కల్పించాలన్న డిమాండ్లు నేరవేరే వరకు ఫోన్లను ఎవరూ తీసుకోరని అంగన్వాడి యూనియన్ నాయకులైన కె.కొర్లమ్మ, పి. అనిత, ఎం. కృష్ణవేణి, కె. అప్పలకొండమ్మ, ఎం. శ్రీలక్ష్మి, బి. సుజాత హెచ్చరించారు. అనంతరం వారంతా కలిసి నినాదాలు చేశారు. ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు లేవని ఫోన్లను మేము తీసుకోమంటూ డ్యూటీ సమయం ముగియడంతో ఏసీడిపిఓ సుజాత తో పాటు సూపర్వైజర్లు అక్కడ నుండి వెళ్ళిపోయారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత కంటి శిబిరం



**పూసపాటిరేగ, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆప్త లిస్టు గిరిజ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఈ శిబిరాన్ని నిర్వహించగా కంటి పరీక్షలను చేయించుకునేందుకు 74 మందికి పైగా విచ్చేశారు టెన్త్ పరీక్షల్లో 37 మందికి చేస్తారు చికిత్సలు అవసరమని గుర్తించిన పలువురికి చక్కెర వ్యాధితో పాటు బీపీ వంటి వ్యాధి తీవ్రత అధికంగా ఉండడంతో 24 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారు అందరినీ సంగివలస శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రిలో శాస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



**బాడంగి, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** తల్లి పాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపే తల్లిపాలను అందించడం వల్ల శిశువు ఆరోగ్య పరిరక్షణ బలపడుతుందని సిడిపిఓ వరహాలమ్మ అన్నారు సోమవారం ఆమె ఆద్వర్యంలో రామచంద్రపురం సెక్టార్ పరిధిలో గల మల్లంపేట గ్రామం లో అంతర్జాతీయ తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా తల్లిపాలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముర్రుపాలు అంటేనే బిడ్డకు తొలి టీకా అని ప్రతి తల్లి తల్లిపాల ప్రాధాన్యతను గమనించి పిల్లలకు ఆమోదించాల్సిన అవసరం ఉందన్నారు ఆమె చిన్నారుల బరువు ఎత్తులను కొలిచారు రికార్డులను పరిశీలించి మెనూ ప్రకారం ఫీడింగ్ అందించాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఆమె ఆదేశాల మేరకు రామచంద్రపురం సెక్టార్ లోని కోడూరు గ్రామం లో సూపర్వైజర్ వై.వి. నాగమణి ఆధ్వర్యంలో, గజరాయుని వలస, ఎరుకులపాకలు గ్రామాల్లో బాడంగి సెక్టార్ సూపర్వైజర్ ఎస్.కె. గౌరమ్మ నేతృత్వంలో, అలాగే రేజేరు సెక్టార్ పరిధిలోని ఆనవరం గ్రామం లోఏ. శ్రీదేవి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు జల్సాగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు సెక్టార్లు పరిధిలో గల గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై మహిళలకు అవగాహన కల్పించారు వారితోపాటు అంగన్వాడి వర్కర్స్ గర్భిణులు, తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డివిజనల్ విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**బొబ్బిలి, ఆగష్టు 4, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సంఘం 327- ఐఎన్ టియుసి యూనియన్ సోమవారం గౌరవ సుఎరిండెంటింగ్ ఇంజినీర్ పార్వతీపురం వారిని మరియు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. జిల్లా ,డివిజన్ పరిధిథిలో కార్మికుల సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి మన గౌరవ,,రాష్ట్ర అడ్వైజర్ మరియు మాజీ సెక్రటరీ జనరల బలగ సాయికృష్ణ సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా హానరబ్బల్ ప్రెసిడెంట్ బి. రోజా కుమార్, మన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టీ .అచ్చన్న, జిల్లా రీజనల్ సెక్రటరీ, అల్లు శంకర్, మరియు జిల్లా రీజనల్ ప్రెసిడెంట్, బి.రాజేష్, మరియు అన్ని డివిజన్ ప్రెసిడెంట్ సెక్రటరీ లు మరియు డివిజన్ కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు 327 యూనియన్ కార్మిక సోదర సోదరీమణులు అందరూ కూడా పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం శశి చేశారు.




## ఎమ్మెల్యే శిరీష వ్యాఖ్యలపై ఫిర్యాదు

### కాశీబుగ్గ పోలీసులు చర్యలు తీసుకోవాలని వైకాపా నాయకులు డిమాండ్



**పలాస, ఆగష్టు 4, మేజర్‌న్యూస్:** పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తమ నాయకుడు, మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుపై చేసిన అసభ్యకరమైన పదజాలం,కులంపేరుతో దూషించడం,బురదరాజు అంటూ వ్యక్తిగతంగా పశువు అంటూ వ్యాఖ్యలు చేస్తూ అవమానానికి గురిచేస్తున్నారని ఆమెపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వైసిపి పలాస నియోజకవర్గ స్థాయి నాయకుల కాశీబుగ్గ పోలీసు స్టేషన్లో సి.ఐ. పి.సూర్యనాయణకు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం వైకాపా నాయకుల మాట్లాడుతూ తమ పార్టీకి చెందిన దున్న బాలక్రిష్ణ ఎమ్మెల్యే శిరీషాపై సోషల్ మీడియాలో పోస్టింగ్ పెడితే 41 నోటీస్ ఇవ్వకుండా ఉగ్రవాదిలా అరెస్టు చేసి పోలీసు స్టేషన్ లో పడేశారన్నారు.ఎమ్మెల్యే శిరీష టిడిపి సర్వేలో వెనకబడి ఉన్నారని ఫ్రెస్టేషన్ తో నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. మాజీ మంత్రికి పశువు అనడం,వికలాంగుడుకు బాస్టర్డ్ అని సంబోదించారని,బాస్టర్డ్ అంటే అర్థం ఆమెకు తెలుసునా అని ప్రశ్నించారు.తల్లికి ఎవరైనా ఎమైనా అంటే ఎలాంటివారైనా ఊరుకుంటారా అని ప్రశ్నించారు.రాజకీయాలలో ప్రతీ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సహజమేనన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత ప్రతీ నాయకుడు మా అధినేతకు సైకో అని సంభోదిస్తూన్నారని అలా అని ఎంత మందిని అరెస్టు చేశారో చెప్పాలన్నారు. రెండు పార్టీలకు సమాన న్యాయం ఉండాలన్నారు. టిడిపి వాళ్లు ఎలా నోరుపారేసుకున్నా వారిపై చర్యలు లేవని వైసిపి నాయకులు పోస్టులు పెడితే అరెస్టు చేస్తున్నారని,కాశీబుగ్గ సిఐ ఇక్కడ టిడిపికి కొమ్ముకాస్తు వస్తున్నారని ఆరోపించారు.తాము శిరీష వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసి, దానికి సంభందించిన రశీదు పొందామని,మా నాయకులకు ఎలా అరెస్టు చేశారో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మేలే శిరీషపై 24 గంటలలో చర్యలు తీసుకొని పోలీసులు శభాష్ అనిపించుకోవాలని,లేకపోతే టిడిపి తొత్తులం అని పోలీసులు అంగీకరించాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో పలాస ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయి. బత్తిన హేమేశ్వరరావు, ఉప్పరపల్లి ఉదయకుమార్, బమ్మిడి సంతోష్, బమ్మిడి.దుర్యోధన, మచ్చ ధనరాజ్, చింతాడ మాధవరావు, దువ్వాడ రవి, గోపి, డొక్కర దానయ్య, గుజ్జు జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పాల పోలమ్మల గ్రామ దేవత ఆలయం ప్రతిష్ట మహోత్సవం



**సారవకోట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మదనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శ్రీ పాల పోలమ్మ గ్రామ దేవత ఆలయం ప్రతిష్టా మహోత్సవంలో ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి ఈ కార్యక్రమానికి హాజరైనారు ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బొగ్గు అర్చన స్థానిక పిఎసిఎస్ అధ్యక్షులు సురవరపు తిరుపతిరావు మదనాపురం గ్రామ మాజీ సర్పంచులు పిట్ట అప్పారావు కోణార్క్ సింహాచలం పిట్ట సింహాచలం రిటైర్డ్ ఉపాధ్యాయులు గ్రామ యూత్ కమిటీ సభ్యులు మాజీ సర్పంచు సాధు చిన్ని కృష్ణ నాయుడు తదితరులు పాల్గొన్నారు నిర్వహించారు.

## రైతుల సమస్యలపై కలెక్టర్‌కు మెమొరాండం

### ధర్మాన కృష్ణదాస్ నేతృత్వంలో కలిసిన సమన్వయకర్తలు



**శ్రీకాకుళం, ఆగస్ట్ 4, మేజర్‌న్యూస్:** రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరత, సాగునీటి సమస్యలపై జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ నేతృత్వం వహించారు. ఆయా నియోజకవర్గాల సమన్వయకర్తలు కలెక్టరిని కలిసి రైతుల స్థితిగతులు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైయస్ జగన్ ప్రభుత్వం కాలంలో ఆర్బీకే ల ద్వారా రైతులకు ఎరువులు సకాలంలో అందేవని, ఇప్పుడైతే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వ్యవస్థే కూలిపోయిందన్నారు. ఖరీఫ్ సీజన్ మొదలై రెండు నెలలు కావస్తున్నా, యూరియా లభ్యం కాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న కొద్దిపాటి నిల్వలను కూడా అధికారం అడ్డం పెట్టుకుని పక్కదారి పట్టిస్తున్నారు. సాగునీరు లేకపోవడం, ఎరువులు లేకపోవడం వల్ల పంటలు పొలాల్లోనే వాడిపోతున్నాయి. ఈ పరిస్థితిని ప్రభుత్వం గమనించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధర్మాన కృష్ణదాస్ హెచ్చరించారు. అలాగే ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ పరిశీలకులు , ఎమ్మెల్సీ కుంబా రవిబాబు , మాజీ ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి, గొర్లె కిరణ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, టెక్కలి సమన్వయకర్త పేరాడ తిలక్ ఆమదాలవలస సమన్వయకర్త చింతాడ రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల పురుషోత్తం, జిల్లా అధికారి ప్రతినిధి కరిమి రాజేశ్వరరావు, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు రౌతు శంకరరావు,ఎంపీపీ గొండు రఘురామ్ , మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు సర్పంచ్ కనపల శేఖర్ రావు, కనపల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో గవర్నర్, కేంద్రమంత్రిని కలసిన సిరిపురం



**కొత్తూరు, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీ లో గోవా గవర్నర్ అశోక గజపతి రాజు, కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు, మరో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, ఆయన సతీమణి త్రివేణి మర్యాద పూర్వకంగా కలిశారు. కిషన్ రెడ్డిని ఆదివారం ఢిల్లీలో కలసి జిల్లా కు సంబంధించి న సమస్యలు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు.సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారని ఒక ప్రకటనలో వెల్లడించారు. గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఢిల్లీ లో సిరిపురం తెజేశ్వరావు దంపతులు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియ జేశారు. కేంద్ర మంత్రి రాసమ్మోహన్ నాయుడ్ని కలసి జిల్లా సమస్యలు పట్ల చర్చించారు.

## అమెరికా తెలుగు కమ్యూనిటీ సమావేశంలో ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** అమెరికాలోని బోస్టన్ నగరంలో తెలుగుదేశం పార్టీ ఎన్ ఆర్ ఐ విభాగం తెలుగు కమ్యూనిటీ ఆత్మీయ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. టిడిపి అనుసరిస్తున్న పార్టీ విధానాలను, రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్ ఆర్ ఐ లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఎప్పటికప్పుడు అర్జీలు పరిష్కారం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ఎప్పటికప్పుడు అర్జీలు పరిష్కారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికలో ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలసి అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలలో రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ రాజ్, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా విద్యాశాఖ, సర్వే అండ్ లాండ్ రికార్డులు, వ్యవసాయం, డ్వామా, మహిళా శిశు సంక్షేమం, తదితర శాఖల సమస్యలపై 140 అర్జీలుస్వీకరించారు. అర్జీలు స్వీకరణలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్ వి శ్రీధర్ రాజ ఉన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. 1950లో శ్రీకాకుళం జిల్లా ఏర్పాటయ్యిందని, వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. శ్రీకాకుళం ఔన్నత్యాన్ని చాటి చెప్పే విధంగా వజ్రోత్సవాలు నిర్వహించాలని చెప్పారు. హెరిటేజ్, గొట్టా బ్యారేజి నిర్మాణం, పొందూరు ఖాదీ, పలాస జీడిపప్పు ఫ్యాక్టరీ ఏర్పాటు, చరిత్ర కలిగిన దేవాలయాలు, తదితర వాటిపై వివరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వివిధ కమిటీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 75 ఐకాన్స్ అంటే ఆయా ప్రాంతాల్లో ప్రాచుర్యంలో ఉన్న ఐటమ్స్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. వజ్రోత్సవాల్లో శ్రీకాకుళం చరిత్ర వివరించాలని, జిల్లాలో ఉన్న ఆయా ప్రాంతాల ప్రాచుర్యం, జిల్లాలోని ప్రముఖులు, నియోజకవర్గంలో కొన్ని స్థలాలను గుర్తించి అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు చేయనున్నట్లు చెప్పారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా వచ్చే వివిధ రకాల దరఖాస్తులను పరిశీలించి ప్రజలకు సేవలందించాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయాల్లో క్యూ ఆర్ కోడ్ డిసిప్లే చేయాలన్నారు.

# ఘనంగా అండర్ 17, 19
# ఓపెన్ చెస్ సెలక్షన్స్

## ఆర్గనైజర్‌గా ఆదిత్య చెస్ అకాడమీ



**విశాఖపట్నం, ఆగష్టు 4, మేజర్‌న్యూస్:** సమతా డిగ్రీ కాలేజ్ వేదికగా, ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ తరుపున ఆదిత్య చెస్ అకాడమీ ఆర్గనైజర్‌గా నిర్వహించబడింది. శ్రీ సునీల్ కుమార్ డైరెక్టర్ మనం వనం ఫౌండేషన్ వారు సౌజన్యంతో నిర్వహించబడింది. విశాఖ U19 & U17 ఓపెన్ గర్ల్స్ - 2025 చదరంగం సెలక్షన్స్ తుది ఫలితాలు సమతా కాలేజ్ వేదికగా, ఆల్ విశాఖ చెస్ అసోసియేషన్ తరుపున ఆదిత్య చెస్ అకాడమీ ఆర్గనైజర్‌గా నిర్వహించబడింది.

U19- ఓపెన్ కోసం 70 మంది మరియు గర్ల్స్ కోసం 26 మంది పాల్గొన్నారు. గెలిచిన మొదటి నలుగురు క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



U19 ఓపెన్ & గర్ల్స్-2025 చాంపియన్షిప్ ఆగస్టు 8 & 9 తారీకు లో కర్నూల్ జిల్లా లో పాల్గొంటారు.

U17- ఓపెన్ కోసం 130 మంది మరియు గర్ల్స్ కోసం 50 మంది పాల్గొన్నారు. గెలిచిన మొదటి ఇద్దరు క్రీడాకారులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర U17 ఓపెన్ & గర్ల్స్-2025 చాంపియన్షిప్ ఆగస్టు 16 & 17 తారీకు లో కాకినాడ జిల్లాలో పాల్గొంటారు.

గెలిచిన క్రీడాకారులు అతిధులు చేతులు మీదుగా క్యాష్ ప్రైస్, ట్రోఫీలు సర్టిఫికెట్లు అందుకున్నారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ జి శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ సమత డిగ్రీ కాలేజ్ మరియు సునీల్ కుమార్ డైరెక్టర్ మనం వనం ఫౌండేషన్ పాల్గొన్నారు.

# టీడీఆర్ బాండ్లు వద్దని వినతి



**విశాఖపట్నం, ఆగష్టు 4, మేజర్‌న్యూస్:**అనకాపల్లి నుండి అచ్చుతాపురం రోడ్డు విస్తరణలో భూములు, ఇల్లు, షాపులు కోల్పోతున్న నిర్వాసితులకు టిడిఆర్ బాండ్లు వద్దని ,2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలని సోమవారం ఉదయం ప్రజా దర్బార్ లో వీఏంఆర్‌డీఏ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారికి వినతిపత్రం అందజేశారు. సిపిఎం కార్పొరేటర్ బొడ్డు గంగారావు, నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఆర్ రాము, కో కన్వీనర్ కే రామ సదాశివరావు, రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు, బాబురావు తదితరులు పాల్గొని మాట్లాడారు. రహదారి విస్తరణలో ఇల్లు పూర్తిగా పోతున్న వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. చిరు వ్యాపారం చేస్తూ ఆదాయం కోల్పోతున్న చిరు వ్యాపారులను నిర్వాసితులు గా పరిగణించి ప్యాకేజి ఇవ్వాలని, ఉపాధి కల్పించాలని కోరారు. గత ఒప్పందం ప్రకారం నిర్వాసితులకు నగదు చెల్లింపులు చేయాలని కోరారు. దీనిపై వీఏంఆర్‌డీఏ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యను అనే అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.

# రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు
- జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు



**పెద గంట్యాడ, ఆగష్టు 4, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 76 వార్డు గోపాల రెడ్డి నగర్ వద్ద డ్రైనేజీ నిర్మాణం కొరకు సుమారు రూ. 2 కోట్లు తో అభివృద్ధి పనుల కు సోమవారం శంకు స్థాపన కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొని శంకు స్థాపన చేశారు. వార్డు కార్పొరేటర్ గంథం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని వార్డుల లో ఉన్న ప్రధాన గెడ్డలు అన్ని రిటర్నింగ్ వాల్ తో నిర్మాణ పనులు చేపడుతున్నామని అన్నారు. వీటి వలన వర్షా కాలంలో ముంపు సమస్య తప్పుతుందని డ్రైనేజీ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని అన్నారు. కార్పొరేటర్ గంథం శ్రీనివాసరావు మాట్లాడుతూ వార్డులో చాలా వరకు అన్ని లోతట్టు ప్రాంతాలు అని ఈ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చేయడం వలన ముంపు ప్రాంతాలు అన్నిటికీ చాలా వరకు మేలు జరుగుతుందని అన్నారు. కార్య క్రమంలో జోనల్ కమిషనర్ శేషాద్రి, వార్డు అధ్యక్షుడు జిత్తుక రాజు, సెక్రటరీ కూన వెంకట్రావు, జీలకర రమణ, నాగ రాజు, గెడ్డం, రమణ, సురేష్, కె.నాగు, రాము నాయుడు, శివ, సోములు, కుమార్, మూర్తి, కృష్ణ, మురళి, లక్ష్మీ కూటమి నాయకులు, కార్య కర్తలు, మహిళలు, యువకులు తది తరులు పాల్గొన్నారు.

# ఆరిలోవలో వైసిపి పార్టీ కార్యాలయం ప్రారంభం



**ఆరిలోవ, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం కి ముఖ్య అతిథులుగా విశాఖ జిల్లా అధ్యక్షులు కే కే రాజు, విశాఖతూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు చేతుల మీదుగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇతర వార్డులు కార్పొరేటర్లు ఇన్చార్జులు మువ్వల సురేష్, పల్ల దుర్గారావు, పీతల గోవిందు, జిల్లా మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి, అల్లంపల్లి రాజబాబు, శ్రీనివాస్ పాత్ర, సొరాడ దాసు, కె శిరీష, సత్యాల సాగరక, వార్డ్ కార్యకర్తలు బేత దుర్గారావు, ప్రసంగి వాసు, వానపల్లి ఈశ్వరరావు, బెవర జగదీష్, బంగారు రాజు, కాకర గోవిందు, బేగం విమల, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, సచివాలయం కన్వీనర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫిర్యాదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 100 ఫిర్యాదులు
- పరిష్కరంకు చర్యలు తీసుకోండి

: సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ



(మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో)

ఫిర్యాదుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ అండ్ అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్.శంఖబ్రత భాగ్చి పోలీసు అధికారులకు ఆదేశాలు జారీచేశారు.సిపి డాక్టర్.శంఖబ్రత భాగ్చి ఆధ్వర్యంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ ఈ సోమవారం హాల్లో నిర్వహించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 100 ఫిర్యాదులు రావడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. సంబంధిత పోలీసు అధికారులు ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

**తక్షణమే అధికారులు ఆదేశాలు పాటించాలి..**

ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ సమక్షంలో నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని, ఫిర్యాదులు స్వీకరించారు.ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 100 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు ఉన్నతాధికారులకు అందజేసారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి అలాగే సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ప్రతి వ్యక్తికి ఉండాలి: మేయర్



(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ప్రతి వ్యక్తి వద్ద ఉండాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరం వద్ద విశాఖ జిల్లా కలెక్టర్ ఎమ్ ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రజా ఆరోగ్య విభాగం అధికారులు ఏర్పాటుచేసిన ఎన్ సి డి (నాన్ కమ్యూనికేబుల్ డీసిజ్) స్క్రీనింగ్ పరీక్షల తోపాటు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ పై జీవీఎంసీ ఉద్యోగుల తో పాటు ,ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదుదారుల అవగాహన కొరకు ప్రత్యేక కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి.నరేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి నగర మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ను ప్రతి వ్యక్తి కలిగి ఉండాలని నగర మేయర్ పేర్కొన్నారు. ఈ హెల్త్ ఐడి 14 నెంబర్లు కలిగి ఉంటుందని, ఇందులో వ్యక్తి యొక్క ఆరోగ్య పరీక్షలు, మందులు మొదలైనవి నిక్షిప్తమై ఉంటాయని తద్వారా ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు ఏ హాస్పిటల్ కి వెళ్లిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు చూపిస్తే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుంటుంది అన్నారు. అలాగే జీవీఎంసీ సిబ్బందికి, పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అందరికీ ఎన్ సి డి స్క్రీనింగ్ టెస్ట్ లైన బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంటు వ్యాధులు కాని వ్యాధులను తొందరగా గుర్తించుటకు వీలుంటుందని తెలిపారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్, క్యాన్సర్, నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు మొదలైనవి ప్రారంభ దశలోనే గుర్తించగలిగితే ఆ వ్యక్తికి మెరుగైన వైద్యం అందించేందుకు వీలుంటుందన్నారు. ఇటువంటి కార్యక్రమం మన జీవీఎంసీలో ఏర్పాటు చేయడం శుభపరిణామమని ఇలాగే ప్రతి వార్డులో కూడా ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి నగరంలోని ప్రతి పౌరుడికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు అందేలా చూడాలని అధికారులను మేయర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, డిపిఓ-ఎన్ హెచ్ యు ఎం.శశి భూషణ్, ఏఎన్ఎంలు, ఇతర ప్రజా ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు అండగా నిలబడాలి

### భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో గంటా



**విశాఖపట్నం ఆగస్టు 4, మేజర్ న్యూస్:** దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షేమానికి కృషి చేసి.. వారికి అండగా నిలబడాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. భీమిలి వ్యవసాయ మార్కెట్ ఆఫీస్ లో కొత్త కమిటీతో సోమవారం ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం మాట్లాడుతూ కేంద్రంలోనూ.. రాష్ట్రంలోనూ.. రైతు కోసం పని చేసే ఎన్డీయే ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయన్నారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 14 వేలు.. పీఎం కిసాన్ కింద రూ. 6 వేలు కలిపి ఏడాదికి రూ. 20 వేల చొప్పున 46.85 లక్షల మంది రైతులకు రూ. 9 వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందిస్తున్నట్టు వెల్లడించారు. రైతు బిడ్డగా వ్యవసాయ కష్టం తనకు తెలుసునని.. పండించే పంట ధర నిర్ణయించుకోలేని నిస్సహాయత రైతుదని ఆవేదన వ్యక్తం చేశారు. భీమిలిలో బలమైన జనసేన నాయకుడైన పంచకర్ల సందీప్ కూటమి ధర్మానికి కట్టుబడి.. తనకు 93 వేల రీసౌండ్ మెజారిటీ రావడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. రాజకీయంగా భవిష్యత్ లో సందీప్ ఉన్నత స్థాయికి వెళ్తారన్నారు. అధికారంలో ఉండగా ఇంట్లో నుంచి బయటకు రాకుండా చంద్రబాబు గేటును తాళ్లతో కట్టేసిన.. విశాఖలో పవన్ కళ్యాణ్ ను హోటల్ నుంచి బయటకు రానివ్వని, జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తుందనడం పట్ల మండిపడ్డారు. చంద్రబాబు తలుచుకుంటే జగన్ ఇంట్లోంచి కాలు సైతం బయట పెట్టలేరని వ్యాఖ్యానించారు. కేవలం ప్రజాస్వామ్యంపై గౌరవంతో జగన్ పర్యటనలకు 2 వేల నుంచి 3 వేల మంది పోలీసులను రక్షణ కోసం ఉంచుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ఇదే స్థాయిలో కొనసాగితే ఒక్క సీటు కూడా దక్కదనే ఫ్రస్టేషన్ లో జగన్మోహన్ రెడ్డి పిచ్చి పీక్స్ కి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రధాన కేసుల్లో నిందితుడుగా ఉన్న దోషులను స్వాతిముత్యాలుగా ప్రజలకు పరిచయం చేసిన ఆణిముత్యం జగన్మోహన్ రెడ్డి అని విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే లోకం మాధవి, మాజీ మంత్రి పడాల, కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, కూటమి నాయకులు సరగడ అప్పారావు, డి.ఎ.ఎన్. రాజు, కసిరెడ్డి దామోదరరావు, చెట్టిపల్లి గోపీ, బొడ్డేటి రఘు, కైలాష్ రెడ్డి, అక్కరమాని వెంకట్రావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 99 వినతులు



**విశాఖపట్నం ఆగస్టు 4, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 99 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో అదనపు కమీషనరు డి.వి.రమణమూర్తి తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయిర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 99 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 02, 2వ జోన్ కు 16, 3వ జోన్ కు 11, 4వ జోన్ కు 06, 5వ జోన్ కు 14, 6వ జోనుకు 18, 7వ జోన్ కు 04, 8వ జోన్ కు 15, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ & అకౌంట్సు విభాగమునకు 04, రెవెన్యూ విభాగమునకు 10, ప్రజారోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 54, ఇంజినీరింగు విభాగమునకు 18, మొక్కల విభాగమునకు 02, యుసిడి విభాగమునకు 06 కలిపి మొత్తంగా 99 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం అదనపు కమీషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు పల్లమరాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి నరేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ సి. వాసుదేవ రెడ్డి, ఫైనాన్సర్ అడ్వైజర్ మల్లికాంబ, సిసిపి ఏ.ప్రభాకర రావు డీసీఆర్ ఎస్. శ్రీనివాసరావు, పర్యవేక్షక ఇంజనీర్లు పి.వి.వి. సత్యనారాయణ రాజు, కె.వి.ఎన్ రవి, కె.శ్రీనివాసరావు, వై.కృష్ణారావు, కార్యనిర్వాక ఇంజినీరు శ్రీధర్, డిడిహెచ్ ఎం. దామోదర రావు,పిడి-యుసిడి పి.ఎమ్.సత్యవేణి, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.ప్రసన్న వాణి, డిపిఓ విజయశంకర్, శాంతి కుమారి, మేరీ గోల్డ్, డీసీపీలు హరిదాసు, రామ్మోహన్, వెంకటేశ్వరరావు ,ఏసీపీ లు రామలింగేశ్వర రెడ్డి, వెంకటరావు, రామక్రిష్ణ, షబ్నమ్ శాస్త్రి, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఎస్టేట్ ఆఫీసరు పి.సన్యాసినాయుడు, టి.పి.ఆర్.ఒ రజినికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలల్లో పూడికతీత పనులు పూర్తి చేయాలి: గంటా

**విశాఖపట్నం ఆగస్టు 4, మేజర్ న్యూస్:** జీవీఎంసీ 7 వ వార్డు చంద్రంపాలెం జాతీయ రహదారి పక్కన ఉన్న డ్రెయిన్లలో పూడికతీత పనులు రెండు నెలల్లో పూర్తి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. మురుగుతో నిండిపోయిన డ్రెయిన్లను మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మిలతో కలిసి సోమవారం పరిశీలించారు. అనేక ఏళ్లుగా పూడిక తీయకపోవడం వల్ల 3 అడుగుల మేర వ్యర్థాలు మేట వేశాయన్నారు. రూ. 75 లక్షలతో డ్రెయిన్లు శుభ్రం చేసే పనులను ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని మనుషులతో చేయించడం వల్ల ఆలస్యమవుతుందని అంటున్నారని, వేగంగా.. నాణ్యంగా పనులు పూర్తి చేయడానికి అవసరమైతే మెషీన్ లు వినియోగించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం పోలీస్ సిబ్బందిని ఇస్తామన్నారు. అపార్ట్మెంట్ ల నుంచి వచ్చే వాడుక నీటిని జీవీఎంసీ డ్రెయిన్లలో కలపడాన్ని అడ్డుకునే వారి పట్ల కఠినంగా ఉండాలని పేర్కొన్నారు. తాగునీరు సరఫరా సరిగా లేదని స్థానికులు తెలియజేయగా.. అందరికీ మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. జాతీయ రహదారికి సర్వీస్ రోడ్డుకు మధ్యలో ఉన్న డివైడర్ లో 2 నుంచి 3 అడుగులు సర్వీస్ రోడ్డులో కలిపితే ట్రాఫిక్ సమస్య కొంత పరిష్కారమవుతుందని.. ఆ దిశగా ఆమోదయోగ్య ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు.

### ఎండాడ భూ కుంభకోణంపై 2 నెలల క్రితమే లేఖ రాశా

ఎండాడ లో మాజీ సైనికోద్యోగి భూమి విషయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు లేఖ గురించి మీడియా ప్రతినిధులు



ప్రశ్నించగా, తాను రెండు నెలల క్రితమే ఈ భూమిపై వస్తున్న ఆరోపణలపై విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ కు లేఖ రాశానన్నారు. తప్పు చేసిన వారికి తగిన శిక్ష ఉండాలని, భూ కుంభకోణంపై అధికారులు నిగ్గు తేల్చాల్సి ఉందని గంటా తెలిపారు. అలాగే స్మార్ట్ మీటర్లు బిగించే ఆలోచన ప్రస్తుతానికి లేదని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, పిల్లా వెంకట్రావు, అచ్యుతరావు, గరే గుర్నాథ్, జానకిరామ్, నాగోతి సత్యనారాయణ, రమణ, మామిడి దుర్గారావు, బోయి శ్రీను, నాగోతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లికివందనం డబ్బులు ఇవ్వలేదని గడ్డి మందు తాగిన భర్త

### ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

**భోగాపురం, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఇటీవల తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాలో వేసిన నగదు ఓ వ్యక్తి మరణానికి కారణమైంది. మద్యానికి బానిసైన భర్తకు ఈ నగదు ఇవ్వలేదనే కోపంతో ఈ పరిస్థితి వాటిల్లిందని పోలీసులు వర్గాలు సైతం చెబుతున్నాయి. వివరాల్లోకి వెళితే భోగాపురం మండలం రావాడ గ్రామానికి చెందిన బుగత ఈశ్వరరావు అదే గ్రామానికి చెందిన గోవిందమ్మతో 18 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. మద్యానికి బానిసైన భర్త వేధింపులైనా భార్య కుటుంబాన్ని నెట్టుకొస్తూ వస్తుంది. ఇటీవల తల్లికి వందనం పథకంలో ఆమె అకౌంట్లో రూ.13వేలు పడింది. ఆ నగదును ఇవ్వమని భార్యని అడుగగా నిరాకరించడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. పిల్లల ఫీజు కట్టాలని ఎంత చెప్పినా వినకపోవడం అలాగే ఇటీవల రైతు భరోసా కింద పడిన నగదును భార్య అడగగా వాటిని ఇవ్వకపోవడంపై తీవ్ర మనస్థాపానికి గురైన భర్త శనివారం రాత్రి గడ్డి మందు సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. ఇది గమనించిన కుటుంబీకులు సమీప తగరపువలస ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వి.పాపారావు తెలిపారు.

## అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**



**పార్వతీపురం, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి 138 అర్జీలను స్వీకరించగా, ఐటీడిఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ, డిఆర్ఓ కె.హెమలత, కెఆర్ఆర్సీ ఎస్డీసీ పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణి భాగస్వామ్యమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీజీఆర్ఎస్ లో వచ్చే ప్రతి అర్జీకి అర్ధవంతమైన సమాధానం ఇస్తూ, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ ఆర్జీని ఆడిటింగ్ చేస్తారని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్ధ వంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షిస్తారన్నారు. అర్జీలు రీ-ఓపెన్ అయితే వాటికి కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. వచ్చిన అర్జీలను నిర్దే శించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లో అర్జీలు పెండింగ్ ఉండరాదని అధికారులకు స్పష్టం చేశారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్ లో వచ్చిన వినతులను చూడాలని, అలాగే వచ్చిన అర్జీలకు సరైన పరిష్కారం చూపుతూ, రీ ఓపెన్ కేసులు లేకుండా చూడాలని ఆదేశించారు.పాచిపెంట మండలంలోని పలు గ్రామాల్లో నివసిస్తున్న ఆదివాసీలకు గత 50 ఏళ్ల నుంచి సాగు చేసుకుంటున్న డి- పట్టా భూములకు సర్వే చేయించి శాస్వత పట్టాలు మంజూరు చేయాలని రైతులు కోరారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఫ్రీ బస్సు టిక్కెట్‌పై సిబ్బందికి శిక్షణ



**పాలకొండ, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** ఏపీఎస్ ఆర్టీసీ పాలకొండ డిపోలో మహిళా ప్రయాణికులకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే మహిళాలకు ఫ్రీ బస్ టికెట్స్‌పై పార్వతీ పురం మన్యం జిల్లా డిపిటిఓ పట్నాల వెంకటేశ్వర రావు సిబ్బందికి శిక్షణ మరియు అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ బి రమేష్ గారు డిసి ఈశ్వరరావు వి గోవింద ఎన్ ఎం యు ఏ కార్యదర్శి వావిలపల్లి రాజేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



అనారోగ్యంతో కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 'సూర్య' దినపత్రిక ఉత్తరాంధ్ర యూనిట్ బ్రాంచ్ మేనేజర్ బి. శ్రీనివాసరావును పరామర్శించిన జై భారత్ పార్టీ అధినేత, సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీ నారాయణ




## తల్లికి వందనం డబ్బులు ఇప్పించండి

**పీఓ యస్వంత్ కుమార్ రెడ్డికి వినతి**



**సీతంపేట, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటీడీఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలను సమర్పించారు. మొత్తం 36 మంది వినతి పత్రాలను సమర్పించారు.సీతంపేట మండలం పులిగుమ్మి గ్రామానికి చెందిన సవర మోహన్ తమ గ్రామానికి సిసి రోడ్డు మంజూరు చేయాలని వినతిపత్రంసమర్పించారు.జగ్గడుగూడ గ్రామానికి చెందిన సవర జయమ్మ డైరీ ఫారం మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. జలుబుగూడ గ్రామానికి చెందిన సన్నాయి టార్పాలిన్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. భామిని మండలం పాలిష్ కోట గ్రామానికి చెందిన బిడ్డిక సొంజిమిత్ర తల్లికి వందనం పథకం డబ్బులు ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.బుడ్డడుగూడ గ్రామానికి చెందిన సవర లక్ష్మి తనకు కుట్టుమిషన్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. బూర్జగూడ గ్రామానికి చెందిన సవర ఈశ్వరి సవర బాషా వాలంటీర్ ఉద్యోగం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.పాతపట్నం మండలం గురండి గ్రామానికి చెందిన తణుకు నాగరాజు తనపై నమోదైన డీఎల్ఎస్‌సి కేసు విచారణను పూర్తి చేసి తనకు ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. పాతపట్నం మండలం సంతోషపురం గ్రామానికి చెందిన అల్తి జోత్స్న అనారోగ్యం నిమిత్తం ఖర్చు అయిన మెడికల్ బిల్లును ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు.నందిగాం మండలం పెద్ద గురువూరు గ్రామానికి చెందిన పెద్దింటి జానకిరావు తన ఇల్లు అగ్నిప్రమాదం వలన కాలిపోయినది. కావున నష్టపరిహారం ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. భామిని మండలం నూకాలమ్మగూడ గ్రామానికి చెందిన సవర కుమార్ తమ గ్రామంలోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను మార్చాలని వినతిపత్రం అందజేశారు.

## కళాశాలలో లైంగిక వేధింపులు పాల్పడితే కఠిన చర్యలు



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** పని చేసే చోట గాని చదుకునే చోట గాని అబ్బాయిలచేత అమ్మాయిలకు గాని అమ్మాయిలచేత అబ్బాయిలకు గాని లైంగిక వేధింపులు జరిగితే చట్టం కఠినమైన శిక్షలు అమలు చేస్తుందని స్థానిక ఎల్విన్ పేట సబ్ ఇన్స్పెక్టర్ బి.శివ ప్రసాద్ రావు హెచ్చరించారు. సోమవారం ఆయన స్థానిక ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో విమెన్ ఎంపవర్ మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్.స్వరూప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోష్ ( ప్రెవేన్షన్ అఫ్ సెక్సువల్ హెరాష్మెంట్ ) కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈవ్ టీజింగ్ గాని బలవంతం చేయడాలు గాని చేస్తే కటకటాలు పాలవుతారని, క్షణికావేశములో తప్పులు చేస్తే భవిష్యత్తు కోల్పోవలసి ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా తాను విధి నిర్వహణలో పలుచోట్ల పట్టుకుని శిక్షించిన కేసులు ఉదాహరించి చెప్పారు. ఈ మేరకు విద్యార్థులు జాగ్రత్తగా చదువు కొని మంచి భవిష్యత్తు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి.రామయ్య, ఐక్యుఏసి కో ఆర్డినేటర్ కల్పన, అధ్యాపకులు శ్రీవాణి, స్వరూప, సత్యారావు, చిన్నారావు, కృష్ణారావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలి: ఎస్పీ మాధవ్‌రెడ్డి




**పార్వతీపురం, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం13 ఫిర్యాదులు అందాయి.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా డిసిఆర్బీ సిఐ సుధాకర్, ఎస్సై ఫ్రక్రుద్దిన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘాట్ రోడ్డులో గేర్ మీదే ప్రయాణించండి



**సీతంపేట, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** ఘాటీ రోడ్లు మీద ప్రయానించేటపుడు టూ వీలర్ అయినా, ఆటో అయినా ఏ వాహనాలు అయినా గేర్ మీదే రావాలని న్యూట్రల్ మీద రావొద్దని స్థానిక ఎస్ఐ అమ్మనరావు హితవు పలికారు. సోమవారం సీతంపేట వారపు సంత వద్ద ఆటో డ్రైవర్లు, టూ వీలర్ వారితో అవగాహన సద్దస్సు నిర్వహించారు. ఆడలి, జగత్ పల్లి వెళ్లేటపుడు జాగ్రత్తలు పాటించాలని ఎస్ ఐ అమ్మన రావు తెలిపారు.



## ఎరువుల కొరతను నివారించి రైతులను ఆదుకోవాలి

### అరకొర ఎరువులను అందించి రైతన్నలను దగా చేస్తుంది కూటమి ప్రభుత్వం: జోగారావు



**పార్వతీపురం, ఆగష్టు 4, మేజర్ న్యూస్ :**రాష్ట్రంలో గతంలో ఎండలో లేని విధంగా రైతన్నలకు సకాలంలో ఎరువులు అందనీ పరిస్థితుల్లో ఈ కూటమి ప్రభుత్వం రైతన్నలకు అవసరమైన ఎరువులను అందజేయడంలో పూర్తిగా విఫలమై మరోపక్క దలారి వ్యవస్థను అరికట్టక వారు కృత్రిమ కొరతను సృష్టించి రైతన్నలకు తీవ్ర అన్యాయం చేస్తున్న వైనాన్ని తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుల పక్షాన నిలిచి వారికి న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఫలితంగా నేడు పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరిషత్ రాజు, కురుపాం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి పాముల పుష్ప శ్రీవాణి, పార్వతీపురం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు, జిల్లా ముఖ్య నాయకులు, రైతన్నలతో కలిసి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కి హాజరై జిల్లా రెవిన్యూ అధికారిని హేమలత దృష్టికి ఎరువుల కొరత సమస్యను తీసుకువెళ్లి ఎరువుల కొరతను నివారించాలి అని కోరుతూ వినతిపత్రం అందచేయడం జరిగినది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, మాజీ మంత్రి పాముల పుష్ప శ్రీవాణి అధికారులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎరువులు కొరత తీవ్రంగా వేధిస్తుందని, రైతులుకి అవసరమైన యూరియా మరియు డిఏపి ఎరువులను ప్రభుత్వం సకాలంలో అందించడంలో పూర్తిగా విఫలమైన పరిస్థితుల్లో బ్లాక్ మార్కెట్ లోకి ఎరువులు తరలిపోయని దాని ఫలితంగా రైతన్నలు దళారులను ఆశ్రయించి అధిక రేటుకు కొనాల్సి వస్తుందని, అది కూడా సకాలంలో అందక రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి తక్షణం రైతన్నలను ఆదుకునేలా చూడాలని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున తమరికి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని కావున సమస్యల తక్షణ స్పందించే రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరడం జరిగినది. అనంతరం కలెక్టర్ కార్యాలయం వెలుపల మీడియాతో సమావేశమైన జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ రైతన్నలు ఎదుర్కొని పరిస్థితి ఇప్పుడు ఎదుర్కోవడం జరుగుతుందని, ఖరీఫ్ సీజన్లో అవసరమైన ఎరువులు రైతున్నలకు అందక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న నేపథ్యంలో టిడిపి కూటమి ప్రభుత్వం రైతులకు అవసరమైన ఎరువులను సరఫరా చేయడంలో విఫలం అవ్వడమే కాకుండా అందుబాటులో ఉన్న అరకొర ఎరువులను కూడా వారి పార్టీ వారికి ఇస్తున్న ఫలితంగా మిగతా రైతులందరూ తీవ్ర ఎరువుల కొరతను ఎదుర్కొంటున్నారని అన్నారు. వైయస్సార్ సిపి గత రెండు నెలలుగా రైతుల పక్షాన నిలిచి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళన చేపట్టిన నేపథ్యంలో నిన్న అన్నదాత సుఖీభవ అందించి అది కూడా 10 లక్షల మంది రైతులకు ఇవ్వకుండా నాడు ఇస్తామనా 20000 రూపాయలు పూర్తి స్థాయిలో అందజేయకుండా రైతులను నిలుఉనా ఈ కూటమి ప్రభుత్వం దగాచేస్తుంది అన్నారు. రైతులకు అందించే ఎరువులు విషయంలో కూడా పార్టీ జెండాలు, పార్టీ రంగులు చూసి ఇవ్వడం నిజంగా చాలా దురదృష్టకరమని కూటమి సిగ్గుమాలిన పాలనకు ఇంతకంటే నిదర్శనం ఇంకేముంటుందని యావత్ రైతాంగం చీదరించుకుంటుంది అన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు రైతుల సమస్యపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతులుకి అవసరమైన ఎరువులను అందజేసి దళారి వ్యవస్థను అరికట్టి రైతులకు న్యాయం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేయడం జరుగుతుందని, అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆందోళనలను చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ మరిశర్ల బాబుజి నాయుడు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు నగిరెడ్డి శరత్ బాబు, పార్వతిపురం పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, జడ్పీటిసి ప్రతినిధి బలగ నాగేశ్వరరావు ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, వైస్ ఎంపీపీ బంకురి రవికుమార్, సీనియర్ నాయకులు బాచీ, బంకుపల్లి వాసుదేవరావు, రెడ్డి రవి, సిరిపురపు ప్రకాష్, పెంద రమణ, పాత గౌరీ శంకర్, కురుపాం నియోజకవర్గ సీనియర్ నాయకులు, రైతు నాయకులు తదితరులు వెంట పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్‌కు వచ్చే అర్జీదారులకు ఉచిత భోజన సదుపాయం

### జిల్లా కలెక్టర్‌కు ప్రజలు, గిరిజన సంఘాలు తరుపున అభినందనలు



**పార్వతీపురం, ఆగష్టు 4, మేజర్ న్యూస్ :** పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీదారులకు ఉచిత భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. ప్రతీ సోమవారం పిజిఆర్ఎస్ కు ఎంతో మంది అర్జీదారులు వ్యయప్రయాసలకోర్చి చాలా దూరం నుండి వస్తుంటారని అన్నారు. అర్జీదారుల సౌకర్యార్థం దాతల సహకారంతో ప్రతీ సోమవారం సుమారు 500 మంది అర్జీదారులకు ఉచితంగా భోజనం సదుపాయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ అర్జీదారుడు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో అర్జీదారులకు ఉచిత భోజన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తూ అర్జీదారులకు భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు అశుతోష్ శ్రీవాత్సవ, డిఆర్ఓ ఎస్. హేమలత తదితరులు పాల్గొన్నారు

## గ్రామ స్థాయిలో సకాలంలో సామాజిక తనిఖీలు పూర్తి



**గరుగుబిల్లి, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామ పంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబం ధించి గ్రామస్థాయిలో త్వరితగతిన సామాజిక తనిఖీలు పూర్తి చేసేందు కు తగు చర్యలు చేపడుతున్నామని సామాజిక తనిఖీ విభాగం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపు నాయుడు వెల్లడించారు. మండల పరిధిలోని రావివలస,నాగూరు, దళాయివలస, గొట్టివలస, పెద్దూరు, సంతోషపురం, తదితర గ్రామ పంచా యతీల్లో సామాజిక తనిఖీల్లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన చెరువుల అభివృద్ధి పనులు,పాఠశాలల చుట్టూ నిర్మా ణం చేపట్టిన కాంపౌండ్ వాల్స్ తో పాటు, మామిడి తోటల్లో నీరు నిల్వ ఉండేలా నిర్మాణం చేపట్టిన ఫారం పాండ్స్ పనులను డి ఆర్ పి లు, ఉపాధిహామీ పథకం క్షేత్ర సహాయ కులతో కలిసి సోమవారం ఎస్ ఆర్ పి పున్నపునాయుడు పరిశీలించా రు. ఈసందర్భంగా స్టేట్ రిసోర్స్ పర్సన్ ఈదుబిల్లి పున్నపునాయుడు మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో గత ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఈ ఏడాది మార్చి 31వ తేదీ వరకు గ్రామ పంచాయతీల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వహించ డం జరుగుతుందన్నారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి ఈఏడాది మార్చి 31వ తేదీ వరకు జరిగిన దాదాపు 20 కోట్ల 7 లక్షల 46 వేల 472 రూపాయలతో చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీలను నిర్వహిస్తు న్నామని ఈసందర్భంగా ఎస్ ఆర్ పి పున్నపునాయుడు తెలిపారు. ఇప్ప టివరకు మండల పరిధిలో 18 విడత లు సామాజిక తనిఖీలు నిర్వహించ డం జరిగిందని ప్రస్తుతం 19 విడత మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో జరిగిన ఉపాధి హామీ పథకం పనుల పై సామాజిక తనిఖీలు పూర్తయిన అనంతరం గ్రామ సభలను నిర్వహిం చడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీల్లో చేపట్టిన సామాజిక తనిఖీలుపై గ్రామ సభలు పూర్తయిన అనంతరం మండల పరిషత్ అభి వృద్ధి కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమంను ప్రజాప్రతినిధులు అధికారుల సమక్షంలో నిర్వహిం చడం జరుగుతుందని పేర్కొన్నారు.

## మండల బీజేపీ అధ్యక్షునిగా కద్రక అప్పలస్వామి



**గుమ్మలక్ష్మీపురం, ఆగష్టు 4, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మీపురం మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా కద్రక అప్పలస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో మండల అధ్యక్షులుగా అప్పలస్వామి పేరును నాయకులు మద్ది దొరబాబు ప్రతిపాదించగా మిగతా సభ్యులు అందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అప్పలస్వామి రాజకీయపరంగా గతంలో దుమ్మంగి పంచాయతీలో సర్పంచ్ గా సేవలు అందించారు. పార్టీ పద్ధతిని అనుసరించి ఏకగ్రీవంగా ఎన్నిక జరగడం మంచి శు భపరిణామమని నాయకులు అన్నారు. భారతీయ జనతా పార్టీని మండలంలో మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు సాయసక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, జిల్లా ట్రెజరర్ నడుకూరు ధూళికేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల భాస్కరరావు, మాజీ మండలాధ్యక్షుడు ఎన్.దివాకర్, నాయకులు దొరబాబు,ప్రసాద్, గౌతమ్, తిరుపతి రావు మాస్టర్, కుమార్, సతీష్, హరీష్, పాలక భాస్కరరావు, పాల్గొన్నారు.

## జీరో పావర్టీ-పీ4 పాలసీ" పై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన



**బొబ్బిలి, ఆగష్టు 4, మేజర్ న్యూస్:** బొబ్బిలి కోటలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) బొబ్బిలి పట్టణం మరియు నాలుగు మండలాల ప్రభుత్వ అధికారులతో సమీక్ష సమావేశు నిర్వహించారు. పి 4 పాలసీ పై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఇప్పటివరకి ఎంతమంది బంగారు కుటుంబాలు ఎంపిక అయినది అడిగి తెలుసుకున్నారు. తుది జాబితాను ఒక వారం రోజులలో ఖరారు చేసి అందజేయమని సూచించారు. అవసరమైన చోట గ్రామసభల ద్వారా బంగారు కుటుంబాలను ఎంపిక చేయాలని, అలాగే ఎంపికలో ప్రభుత్వం ఇచ్చిన అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. నాలుగు మండలాల ఎమ్మార్వో లు, ఎంపీడీవో లు బాధ్యత వహించాలని కోరారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని లేకుండా చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఈ జీరో పావర్టీ-పి4 పాలసీ అని అన్నారు. పీ4 పాలసీ ద్వారా, కుటుంబ స్థాయిలో సాధికారతను నిర్ధారించడం దీని లక్ష్యమని, ఇళ్ల స్థలాలు ఇవ్వడం, ఇళ్లు నిర్మించడం, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించడం, 100% కుళాయి నీటి కనెక్షన్‌లను నిర్ధారించడం, ఎల్‌పిజి కనెక్షన్‌లు మరియు నమ్మకమైన విద్యుత్ సరఫరాను పైకప్పు సౌర సంస్థాపనలకు ప్రోత్సాహకాలతో అందించడం, అన్ని గృహాలకు హై-స్పీడ్ ఇంటర్నెట్ సదుపాయం కల్పించడం మరియు ప్రతి కుటుంబంలో వ్యవస్థాపకతను ప్రోత్సహించడం ద్వారా ఇది సాధించబడుతుందన్నారు. ఈ చొరవ కింద, లబ్ధిదారులైన ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలను 'బంగారు కుటుంబం' (సుమారుగా బంగారు కుటుంబాలు అని అర్థం) అని పిలుస్తారు, అయితే సంపన్న విరాళాలిచ్చేవారిని 'మార్గదర్శులు' (గైడ్‌లు) అని పిలుస్తారు అని వివరించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి, తెర్లాం,బాడంగి, రామభద్రపురం ఎంపిడిఓ లు పి. రవికుమార్, రాంబాబు, శంభంగి రామకృష్ణ, సన్యాసిరావు మరియు నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 12న డీ వార్మింగ్ డే విజయవంతం చేయాలి

### పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఆగస్టు 4, మేజర్ న్యూస్ :** ఈ నెల 12వ తేదీన జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ వైద్యాధికారులను ఆదేశించారు. విద్యార్థులందరికీ అల్బెండజోల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు పూర్తిచేయాలని అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పోస్టర్లను జిల్లా కలెక్టరు విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని విద్యాసంస్థలకు మందుల పంపిణీ జరగాలని, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. రక్తహీనత నివారణకు నులిపురుగులు నివారణ ఆవశ్యకత ఉందని గుర్తించాలని అన్నారు. నులి పురుగుల వలన రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి మందగించటం, నీరసం, ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆయన చెప్పారు. ఆల్ బెండజోల్ మాత్ర వేయడం ద్వారా రక్త హీనత నివారణ, పోషకాలు గ్రహించడం జరుగుతుందని తద్వారా ఏకాగ్రత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి మాత్రలను వేయించాలని, 12వ తేదీన మాత్రలు తీసుకొని పిల్లలకు 20వ తేదీన విధిగా అందించాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఎస్.భాస్కరరావు మాట్లాడుతూ జిల్లాలో 1,96,612 మంది బాల బాలికలు ఉన్నారని తెలిపారు. ఆల్ బెండజోల్ మాత్రలు ఇప్పటికే క్షేత్ర స్థాయికి పంపే ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 400 మిల్లీ గ్రాముల మాత్రలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. 1 నుండి 5 సంవత్సరాల చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లోను, 6 నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు పాఠశాలలు, కళాశాలలలో, నమోదు కాని, పాఠశాలలకు వెళ్ళని పిల్లలు, కిశోరి బాలికలకు అంగన్వాడీల్లో మాత్రలు ఇవ్వడం జరుగుతుందని ఆయన వివరించారు. భోజనం అనంతరం మాత్రలు మింగించాలని ఆయన చెప్పారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, మాత్రలు వేసిన అనంతరం ఎటువంటి అనారోగ్యం లక్షణం కనిపించిన వైద్యాధికారులను, వైద్య సిబ్బందిని సంప్రదించాలని ఆయన సూచించారు. ఏ మోతాదులో 1 నుండి 2 సంవత్సరాల చిన్నారులకు "అర మాత్ర" గుండగా చేసి వేయించాలి. 2 నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు "ఒక మాత్ర" బాగా నమిలి మింగేటట్లు చేయాలన్నారు. అనంతరం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టరును సంబంధిత అధికారులతో విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను తల్లితండ్రులకు వివరించాలని, దీనిపై అందరికి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడిఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ, డిఆర్ఓ కె.హేమలత, కెఆర్ఆర్సీ ఎస్డిసీ పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణి, ఆర్బీఎస్కే అధికారి డా. టి. జగన్మోహనరావు, డిసిహెచ్ఎస్ డా. జి. నాగభూషణరావు, ఐసీడీఎస్ సీడీపీఓ జి.శాంతిభవాని, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతం లాంటిది



**గుమ్మ లక్ష్మీపురం, ఆగస్టు 4, (మేజర్ న్యూస్):** తల్లిపాలు చిన్నారులకు అమృ తం లాంటివని, ప్రతి తల్లి తమ చిన్నారులకు ము ర్రూ పాలను పట్టాలని రేగిడి పిహెచ్సి వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. భద్రగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని రేగిడి సెక్టార్లో సోమవారం తల్లిపాలు వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంగన్వాడి కేంద్రాల్లో ఈనెల 7వ తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ఈ మేరకు రేగిడి సెక్టార్ పరిధిలోని ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాలు వారోత్సవాలు యొక్క ప్రాముఖ్యతను తెలియ చేయాలన్నారు. అదేవిధంగా పౌష్టికాహా రంపై మరింత అవగాహన కల్పించేందుకు ర్యాలీలతో పాటు గర్భిణీలు, బాలింతలతో సమావేశాలను నిర్వహించాలన్నారు. పౌష్టికాహార ప్రదర్శనలో భాగంగా కాయకూరలు ,ఆకుకూరలు, పళ్ళు, తదితర వాటిని ప్రదర్శించడంతో పాటు పౌష్టికాహారం యొక్క ఆవశ్య కతను ప్రదర్శించారు. తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సూపర్వైజర్ గౌరమ్మ తెలిపారు. తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా వారం రోజులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పి.రాధాకృష్ణ అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఇరిగేషన్ కార్యాలయం ఎదుట

# రైతుల ఆందోళన



**పాలకొండ, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** తోటపల్లి ఎడమ కాలువ చివర గ్రామాల ఆయకట్టు రైతులు స్థానిక ఇరిగేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారాడ సుమంత్ నాయుడు, టిడిపి రైతుల ప్రతినిధి బృందం ఇరిగేషన్ డి .ఈ గన్నిరాజు కు వినతి పత్రం అందజేశారు. ఆయకట్టు రైతులు తరపున అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు వినతిపత్రం అందజేశారు. సాగునీరు ఎప్పుడు ఇస్తారు? సాగునీరు ఇవ్వకుంటే క్రాఫ్ హాలిడే ప్రకటించండి అని నిలదీశారు. రేపు సాయంత్రం సాగునీరు పాలకొండ ప్రాంతానికి వచ్చే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంటు దాసు అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది రైతుల ఆందోళన చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో తోటపల్లి ఎడమ కాలువ ఆయకట్టు రైతులు అనేక రూపాల్లో ఆందోళన కార్యక్రమాల చేపట్టిన సందర్భంగా జూన్ 4వ తేదీన ,సభ కలెక్టరు సమక్షంలో రైతు సంఘాలతో జాయింట్ సమావేశం జరిపారని, ఆ సందర్భంగా షట్టర్లు బాగు చేస్తామని, పూడికలు తీస్తామని ,లస్కర్లని 32 మందిని నియమిస్తామని ,ఖరీఫ్ సీజన్ కు సాగునీరు అందించే విధంగా చర్యలు చేపడతామని ,హామీ ఇచ్చినప్పటికీ అధికారులు నేటికీ హామీలు అమలు చేయకపోవడం శోచనీయమైన చర్యని, ప్రస్తుతం సాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలని ,శాశ్వత పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్ని గ్రామాల్లో పర్యటించి ఆందోళన తీవ్రతం చేస్తామని, ప్రభుత్వానికి హెచ్చరించారు. రాయబారాలకు వినతి పత్రాలు పరిష్కారం చేసే రోజులు కావని ,తోటపల్లి ఎడమ కాలువ ఆయకట్టు రైతులందరూ అనుబంధాలతో నిమిత్తం లేకుండా ఐక్య పోరాటాల ద్వారా సాధ్యమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకొండ రుద్రపేట ఓని, లంబూరు తదితర గ్రామాల నుండి ఆయకట్టు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రైతుల ఆందోళన కో మద్దతుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాలా రమణారావు పాల్గొన్నారు.

## ఏవోబి కేటగిరి గిరిజన యువతకు పోలీసు ఉద్యోగాలు కేటాయించాలి

### జిల్లా ఎస్పీకి వినతి అందించిన టిఆర్ఎఫ్ నాయకులు



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 4 (మేజర్ న్యూస్):** ఆంధ్ర ఒడిస్సా బోర్డర్లో ఉంటున్న గిరిజన యువతకు పోలీసు ఉద్యోగాల్లో అర్హత కల్పించాలని ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు రొబ్బ లోవరాజు కోరారు. సోమవారం ట్రైబల్ రైట్స్ ఫారం ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో ఆంధ్ర ఒడిస్సా బోర్డర్ కి చెందినటువంటి ఆదివాసి నిరుద్యోగులకు పోలీసు శాఖలో ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ రిక్రూట్మెంట్ కి సంబంధించి ప్రకటించిన ఫైనల్ లిస్టులో తమ జిల్లాకు సంబంధించి ఏవోబి కేటగిరిలో పోస్టులు కేటాయించకపోవడం చాలా అన్యాయమని, కావున తమ గిరిజన యువతకు మా కేటగిరి పోస్టులు మాకు ఇప్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటికుప్పల రామకృష్ణారావు,ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు,తోయక గణేష్,ఈశ్వరరావు,మహేశ్వరి, లక్ష్మణ్,వినయ్,ప్రవీణ్ పాల్గొన్నారు.

## 8వ తేదీ లోపు పాలకొండ ఆయకట్టు భూములకు సాగు మీరు ఇవ్వాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



**పాలకొండ, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** మండలం లో ఆయకట్టు భూములకు సాగు నీరు ఇవ్వాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో పాలన అధికారి కి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రతినిధి వర్గం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ తోటపల్లి ఎడమ ప్రధాన కాలువ ద్వారా పాలకొండ చివరి ఆయకట్టు భూములకు సాగునీరు రాక వరి నాట్లు వేసిన పంటలు ఎండకు ఎండిపోతున్నాయి.కావున తక్షణమే సంబంధిత శాఖ అధికారులతో చర్చించి సాగునీరు పాలకొండ చివరి ప్రాంతానికి అందించాలని ఆయకట్టు రైతులు మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున విజ్ఞప్తి చేసుకుంటున్నాము. ఈనెల ఎనిమిదో తేదీ నాటికి సాగునీరు అందించకపోతే పదో తేదీ నుండి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు ఆయుకట్టు రైతులతో ఆందోళనకు అనుమతి మంజూరు చేయాలని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పాలన అధికారి వారికి విజ్ఞాపన చేయటం జరిగింది.పలు డిమాండ్స్ తో రెవెన్యూ డివిజనల్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి వారికి విజ్ఞాపన పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు అంపోలు చిన్నమనాయుడు నీటి సంఘం డైరెక్టర్(వడమ). పిట్ట రమణ, కిమిడి రామ్మూర్తి,ఎందవ సూరిబాబు, కే త్రినాధ తదితరులు పాల్గొన్నారు.

## ఇది కూటమి ప్రభుత్వం కాదు - కోతల ప్రభుత్వం

### బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంలో శంభంగి



**బొబ్బిలి, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** ప్రస్తుత ప్రభుత్వం కూటమి ప్రభుత్వం కాదు కోతల ప్రభుత్వం అని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలో గల 15వ వార్డులో బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పట్టణ వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి హామీ చేయలేదని శంభంగి ఎద్దేవాచేశారు. ప్రస్తుతం అమలు చేస్తున్న అమ్మకు వందనం పథకం, రైతులకు అందజేసిన అన్నదాత సుఖీభవ లో కోతలు పెట్టిన విషయం తెలిసిందే అని చెప్పారు. అమ్మకు వందనం పథకం కింద ఇప్పటికీ కొంతమంది కి తల్లులకు డబ్బులు పడలేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాట అమలు చేయాలని అంతవరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, వార్డు ఇంచార్జ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోళగాన రమాదేవి,వైసీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు,వివిధ వార్డు ఇంచార్జ్ లు,వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన ఐటీడీఏ ఏపీవో పి.మురళీధర్



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 4 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం యూత్ ట్రైనింగ్ సెంటర్లో నడపబడుతున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని పార్వతీపురం ఐటీడీఏ ఏపీఓ పి. మురళీధర్ సోమవారం సందర్శించారు. గుమ్మలక్ష్మీపురంలో ఈనెల 9 న ప్రపంచ ఆదివాసి ఉత్సవాలు జరిపేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం పార్వతీపురం ఐటీడీఏ ఏపీవో మురళీధర్ మినీ స్టేడియం, మరియు వై టి సి లను సందర్శించారు. ముందుగా ఆయన అక్కడ జరుగుతున్న కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించి మహిళలతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వై టి సి పరిసరాలను చూసి సిబ్బందిపై ఆగ్రహ వ్యక్తం చేశారు. గర్భిణీలు ఉంటున్న వై టి సి ప్రాంగణంలో చెత్త మరియు పాన్ పరాగ్, గుట్కా వంటి కాళీముచ్చులు మరియు మరుగుదొడ్లు చూసి వై టి సి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజన గర్భిణీలు ఉన్న ప్రాంతం ఇలాగే ఉంచుతారా అని, ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రం చేస్తూ ఆరోగ్యంగా ఉండేటట్టు చూడాలని వారికి సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల ఆగస్టు 9 న ఆదివాసి ఉత్సవాలు సందర్భంగా అధికారుల సూచనలమేరకు వై టి సి పరిసరాలను చూడడం జరిగిందని, దాదాపు తొమ్మిది వేల మంది ఈ కార్యక్రమానికి వచ్చే అవకాశం ఉందని, అందువలన వారికి భోజన వసతి సదుపాయాలను పరిశీలించానని తెలిపారు.జిల్లా అధికారులు ఇంకా ఎక్కడ జరుపుతారు ఆదేశాలు ఇచ్చిన తర్వాత త్వరగా వచ్చిన ఏర్పాట్లు పూర్తి చేస్తామని మరియు వై టి సి లో ఉన్న గర్భిణీల వసతి గృహం పరిసర ప్రాంతాలు చూసి సిబ్బందికి హెచ్చరించి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని తెలియజేశామన్నారు. ఈయన వెంట భద్రగిరి గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ డీఈ చాణిక్య, ఏఈ అప్పారావు, వై టి సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తల్లి పాల వారోత్సవాలు



**బొబ్బిలి, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా సోమవారం పక్కి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులు బిడ్డ పుట్టిన వెంటనే పాలు ఇవ్వడం వలన బిడ్డకు కలుగు లాభాల గురించి అలాగే బిడ్డకు పాలు ఇవ్వని ఎడల తల్లికి కలుగు నష్టాలు.బ్రెస్ట్ క్యాన్సర్ రావడం బిడ్డకు బిడ్డకు మధ్య వ్యవధి ఉండదు వెంటనే గర్భం వచ్చే అవకాశాలు ఎక్కువ ఉంటాయని ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జాగాన విజయలక్ష్మి తెలిపారు. గర్భసంచి యధా స్థితిలో రాదు దానివలన పొట్ట పెద్దగా కనిపిస్తుంది. తల్లి బిడ్డల మధ్య అనుబంధం తక్కువ ఉంటుంది . డబ్బులు ఎక్కువ ఖర్చు అవుతాయి అనే మొదలగు విషయాల గురించి చెప్పటమైనది. ఈరోజు 5 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు జరిపించడం అయినది. ఈ కార్యక్రమమునకు సెక్టార్ సూపర్వైజర్ వై రాజు.స్కూల్ టీచర్ శ్రీదేవి గారు. హెచ్‌ఎం గారు. మహిళా పోలీసుల ఇద్దరు. ఏఎన్ఎంస్.ఆశాలు. ఎం ఎం ఎల్ హెచ్ పి. అంగన్వాడి కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు. అలాగే రాచెరువు వలస అంగన్వాడీ కేంద్రంలో మీటింగు ర్యాలీ సూపర్వైజర్ పద్మ సమక్షంలో జరిపించనమైనది మెట్టవలస గ్రామంలో సెక్టార్ సూపర్వైజర్ ఎం సుబ్బలక్ష్మి మీటింగు. గృహ సందర్శన చేసి గర్భిణీలకు సూచనలు ఇవ్వడం అయినది కో మటి పల్లిలో మీటింగ్ సూపర్వైజర్ ఎన్ ప్రభావతి ఆధ్వర్యంలో సమావేశం పై ర్యాలీ జరిపించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) పాల్గొంటారని తెలిపారు.అలాగే ఉపాధ్యక్షులు, డైరెక్టర్ లు కూడా ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు.

# హామీలు నెరవేర్చకుండా మోసం చేసిన కూటమి ప్రభుత్వం

### జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు, వైకాపా కన్వీనర్ అచ్యుతరావు



**గరుగుబిల్లి, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని ఈనేపథ్యంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేయించే బాధ్యతను వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగిందని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూ జీనాయుడు అన్నారు.రాష్ట్ర వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరి యు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై యస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు ఆధ్వర్యంలో సోమ వారం మండల పరిధిలోని నాగూరు, సంతోషపురం,తదితర గ్రామాల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఉమ్మ డి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడుతో పాటు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి కూర్మి నాయుడు, ముదిలి గౌరునాయుడు, అంబటి గౌరునాయుడు,తెర్లి ఎల్లం నాయుడు, అక్కేన వెంకటనాయు డు, బొత్స అప్పలనాయుడు,అల్లు సూర్యనారాయణ, అశోక్ బ్రహ్మ బంకురు అప్పలనాయుడు, వాసిరెడ్డి చంద్రమౌళి,బొబ్బిలి వెంకటదామో దరరావు, గుంట్రెడ్డి చంద్రశేఖరరావు, తదితరులు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం 14 నెలల పాలనలో సూపర్ సిక్స్ హామీలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాలలో జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు చైర్మన్ బాపూజీనాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలని పేర్కొన్నారు. అదే విధముగా అర్హులైన చాలా మందికి పింఛన్లు, పక్కాగృహాలు మంజూరు కాలేదన్నారు. మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పార్టీలకతీతంగా అర్హు లైన ప్రతి ఒక్కరికి మాజీ ముఖ్య మంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వైఫల్యాలపై వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలిచి పోరాడుతుందన్నారు. ప్రజల పక్షాన నిలిచి కూటమి ప్రభు త్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లే బాధ్యత ప్రతిపక్షంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగింద న్నారు.ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్త లు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శక్తి టీమ్ అవగాహన కార్యక్రమం



**పాలకొండ, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** మహిళలు, బాల బాలికల రక్షణ కొరకు రూపొందించబడిన శక్తి యాప్ యొక్క ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాన్ని పాలకొండ శక్తి టీమ్ ఆధ్వర్యంలో స్థానిక సత్యసాయి స్కూల్ మరియు కాలేజీ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ ఎస్ ఐ పి. సురేష్ కుమార్ మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కొరకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో 112 నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందగలరని చెప్పారు. సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల పై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ మంచి, చెడులను గుర్తించి, తల్లితండ్రులను, పెద్దవారిని, ఉపాధ్యాయులను గౌరవిస్తూ మంచి నడవడికతో బాధ్యతగల పౌరులుగా ఎదగాలని ఆకాక్షించారు. బాలబాలికల రక్షణ కోసం 112 సైబర్ క్రైమ్ కొరకు 1930 నంబర్లను సంప్రదించాలని తెలియ చేశారు. మాదక ద్రవ్యాలు నేరాల గురించి 1972 బాల్య వివాహాలు నిరోధించడానికి 1098 పై టోల్ ఫ్రీ నెంబర్లకి ఫోన్ చేసి తక్షణ సహాయం పొందవలెను అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి లక్ష్మీనారాయణ. డి వెంకటరమణ. ఏ శ్రీను. ఎల్ సింహాచలం స్కూల్ హెచ్‌ఎం కే ప్రసాదరావు మరియు ఇతర సిబ్బంది ఏ ఎస్ ఐ పి. సురేష్ కుమార్ వారి టీం సభ్యులు హెడ్ కానిస్టేబుల్ %ఎష్ట్ర% ప్రకృతాంబ కానిస్టేబుల్ గణపతి, రాము, శోభరాణి గణేష్ బాబు, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### రావుపల్లి అయ్యప్పస్వామి ఆలయంలో

# దొంగలు హల్‌చల్

### గేటు తాళాలు విరగ్గొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు

### ఏమి దొరకక పోవడంతో వెనదిరిగిన దొంగలు

### కొద్ది రోజుల క్రితం గట్టాలమ్మ తల్లి ఆలయంలో చోరీ




**గరుగుబిల్లి, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని ఆలయాల్లో వరుస దొంగతనాలు జరుగుతుండ డంతో గ్రామస్తులు, భక్తులు,ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలోకి ఆదివారం అర్ధరాత్రి దొంగలు చొర బడి కింద ఉన్న అయ్యప్పస్వామి సన్నిధానం తాళాలు విరగగొట్టారు. అదేవిధంగా మొదటి అంతస్తులో ఉన్న శ్రీఅయ్యప్పస్వామి ఆలయం ప్రధాన గేటు తాళాలతో పాటు గెడలను విరగ్గొట్టి లోపలకి ప్రవేశిం చారు.అయితే గుడి లోపల ఎటు వంటి నగదు లేకపోవడంతో దొంగలు వెను తిరిగారు.గడిచిన కొద్ది రోజుల క్రితం గ్రామ%శీ% సమీపంలోని శ్రీ గట్టాలమ్మ తల్లి ఆలయంలో దొంగలు చొరబడి చోరీ చేయడం జరిగిందన్నా రు.గ్రామంలోని ఆలయాల్లో వరుస దొంగతనాలు జరుగుతుండడంతో గ్రామస్తులు తోపాటు భక్తులు ఆందో ళన వ్యక్తం చేస్తున్నారు.అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి దొంగలు పడడంతో గరుగుబిల్లి పోలీ సులకు ఫిర్యాదు చేయడం జరిగిం దని గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తెలిపారు.అదే విధంగా గడిచిన కొద్దిరోజుల క్రితం గ్రామం సమీపం లోని శ్రీగట్టాలమ్మ తల్లి ఆలయంలో చోరీ జరిగిందన్నారు.ఆలయాల్లో వరుసగా దొంగతనాలు జరుగుతుం డడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని సర్పంచ్ మహేష్ పేర్కొ న్నారు.ఈమేరకు దొంగతనాలు జరగకుండా ఉండేలా పోలీసులు తగు చర్యలు చేపట్టాలని కోరారు.

## నేడు మార్కెట్ కమిటీ అధ్యక్షులు ప్రమాణ స్వీకారం

**బొబ్బిలి, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** బొబ్బిలి మార్కెట్ కమిటీ అధ్యక్షులు గా ఎస్. వెంకట నాయుడు మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేస్తారని సెక్రటరీ ఎం. కాళేశ్వరరావు తెలిపారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) పాల్గొంటారని తెలిపారు.అలాగే ఉపాధ్యక్షులు, డైరెక్టర్ లు కూడా ప్రమాణస్వీకారం చేస్తారని తెలిపారు

## తల్లిపాలతోనే బిడ్డకు లాభాలు



**రామభద్రపురం, ఆగస్టు 4 మేజర్ న్యూస్:** తల్లిపాలతోనే బిడ్డకు శ్రేష్టమైనవని ఐసీడీఎస్ సూపర్వైజర్ కృష్ణకుమారి అన్నారు. మండలంలోని గొల్లలపేట గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలతో ఎన్నో లాభాలు ఉన్నాయని, కావున ప్రతీ ఒక్కరూ తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. తల్లిపాల ఆవశ్యకతపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. తల్లిపాలు ఇవ్వడంవల్ల భవిష్యత్తులో బ్రస్ట్ క్యాన్సర్ రాదని, డెలివరీ తరువాత తల్లుల్లో ఒబిసిటీ రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రతిభ ఉన్నవారికే పురస్కారాలు

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం, ఆగష్టు 4, మేజర్ న్యూస్:** ఆగష్టు 15వ తేదీన నిర్వహించే 79వ భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉద్యోగులకు ఇచ్చే ప్రతిభ పురస్కారాలు వారి పని తీరు ఆధారంగా ఇవ్వడం జరుగుతుందనీ స్పష్టం చేశారు. ఎందుకు ఎటువంటి సిఫార్సులు చేయించరాదని తెలిపారు. పురస్కారా ల్లో ఎటువంటి లోపాలున్నా సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరణ గావిస్తారని తెలియజేశారు. వేదిక ఏర్పాట్లు, పెరేడ్ నిర్వహణ, స్టాల్స్ ఏర్పాటు, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర ఏర్పాట్లు సంబంధిత శాఖలు పూర్తి చేయాలన్నారు. పారిశుధ్యం నిర్వహణ, మంచినీరు ఏర్పాటు చేయాలని తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అందించే ప్రతిభ పురస్కారాలకు చక్కని పనితీరు కనబరిచిన ఉద్యోగులను మాత్రమే సిఫార్సు చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల శకటాలను ప్రభుత్వ పథకాలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో రూపొందించాలని తెలియజేశారు. శకటాల నమూనాలకు జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ ఆమోదం తీసుకోవాలన్నారు. వివిధ శాఖలకు అప్పగించిన పనులను సక్రమంగా పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్ మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

### ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



**సీతంపేట ఆగష్టు 4 మేజర్ న్యూస్:** ఆగష్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని సీతంపేట, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట, ఐటిడిఎ పరిధిలోని నాలుగు మండలాల గిరిజన ప్రజలతో సీతంపేట ఐటిడిఏలోని ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో ఆగస్ట్ 9వ తేది ఉదయం 10 గంటలకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పీవో తెలిపారు. అదే విధంగా శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి సీతంపేట ఐటిడిఎ పరిధిలో ఉన్న 16 మండలాల గిరిజన ప్రజలతో పాతపట్నంలోని మార్కెట్ యార్డు ఆవరణలో ఆగస్ట్ 9వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పీవో తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ పండుగను గిరిజన ఆచార, సాంప్రదాయాలు, గిరిజన సంస్కృతి ఉట్టిపడేలా నిర్వహిస్తామని తెలిపారు. గిరిజన కళాకారులతో గిరిజన నృత్యాలను, గిరిజన వేషధారణలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. కావున సీతంపేట, ఐటిడిఎలో నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి సీతంపేట, భామిని, పాలకొండ, వీరఘట్టం మండలాలకు చెందిన గిరిజన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీవో కోరారు. అదే విధంగా పాతపట్నంలో నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లాలోని సీతంపేట ఐటిడిఎ పరిధిలోగల 16 మండలాలకు చెందిన గిరిజన ప్రజలు, ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీవో కోరారు.

## అంగరంగ వైభవంగా శ్రీ దాడితల్లి కమ్యూనిటీ హాల్ భూమి పూజ కార్యక్రమం



**బొబ్బిలి, ఆగష్టు 4, మేజర్ న్యూస్:** బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో గల,గొల్లపల్లి 10వ వార్డు అంబేద్కర్ కాలనీలో,గొల్లపల్లి గ్రామ ప్రజల ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ గొల్లపల్లి దాడితల్లి అమ్మవారి పేరు మీదుగా శ్రీ దాడితల్లి కమ్యూనిటీ హాల్ యొక్క భూమి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ డైరెక్టర్ రౌతు రామ్మూర్తి నాయుడు, టౌన్ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావులు పాల్గొని, భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.సాంప్రదాయ పద్దతిలో అందరూ పూజలు చేసి,అందరూ కొబ్బరికాయలు కొట్టడం జరిగింది.ఈ కార్యక్రమం 10వ వార్డు కౌన్సిలర్ కాకల గోవిందమ్మ మరియు మాజీ కౌన్సిలర్ కాకల వెంకట్రావు మరియు 10 వ వార్డు పెద్దల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా అవార్డు మాజీ కౌన్సిలర్ కాకల వెంకటరావు మాట్లాడుతూ,ఈ స్థలంలో దాడితల్లి అమ్మవారి పేరు మీదుగా,శ్రీ దాడితల్లి కమ్యూనిటీ హాల్ కట్టాలని ఎన్నో సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, అవి నెరవేరలేదని,చాలాసార్లు ఈ స్థలం కోసం గ్రామస్తులు అందరూ కలిసి ఎన్నో పోరాటాలు చేసామని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత, బొబ్బిలి శాసనసభ్యులు బేబీనాయన వారి సహకారంతో, నేడు ఇక్కడ దాడి తల్లి కమ్యూనిటీ హాల్ కట్టుకోవడానికి అవకాశం దొరికిందని అన్నారు.స్థలం కోసం పోరాటం చేసిన గ్రామ పెద్దలకు మరియు మహిళలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కమ్యూనిటీ హాల్, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఉపయోగపడాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా మహిళలు కంచెర్ల లక్ష్మి,పప్పల భవానమ్మ,సునీతమ్మ,అన్నపూర్ణమ్మ,పైల సరోజనమ్మ,మండల రత్నాలమ్మ, కర్రి మంగమ్మ మాట్లాడుతూ ఈ స్థలం కోసం ఎంతో పోరాటం చేశామని,ఈ స్థలం గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఉపయోగపడే విధంగా,శ్రీ దాడితల్లి కమ్యూనిటీ హాల్ పేరుతో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తున్నామని తెలియజేశారు.ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు దీని వినియోగించుకునే విధంగా పెద్దలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఇది అందరికీ ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సావు కృష్ణమూర్తి నాయుడు, కురిమెల్ల మధుబాబు, దమలపాటి జోగారావు,దాసరి రమణ,ధమ్మా సత్తి బాబు, రాంబార్కి రాజగోపాల రావు,దేశెట్టి చిన్నారావు, ముళ్ళు నరసింహులు,పిరిడి ఈశ్వరావు,గొర్లి కృష్ణ, తిరామారెడ్డి ప్రసాద్,రౌతు దామోదరావు,కూరాకుల పెద్దలు మామిడి వెంకటి, కంచెర్ల ప్రసాద్ గురు భవాని, గురు భవాని బైరెడ్డి సత్తి, దోసెలు అప్పారావు,గొల్లపల్లి గ్రామంలో గల అన్ని కులాలు పెద్దలు,మహిళలు, యువత పెద్ద స్థాయిలో పాల్గొన్నారు.

## 15వ తేదీ వరకు అన్నదాతా సుఖీభవ పేర్లు నమోదు చేసుకోవాలి

**రామభద్రపురం, ఆగష్టు 4, మేజర్ న్యూస్:** మండలంలోని అన్నదాతా సుఖీభవ పథకం రాని లబ్దిదారులు ఈ నెల 15వ తేదీలోగా మళ్లీ వారి పేర్లు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అమరా శివ తెలిపారు. మండల వ్యవసాయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఆధార్ మ్యాపింగ్ లేనివారు, ఎన్పీసీఐ లింకు లేనివారికి, భూమికి ఆధార్ లింకు లేనివారికి మాత్రమ అన్నదాతా సుఖీభవ రాలేదన్నారు. దీనిపై సంబంధిత అధికారులతో ఈ పనులు చేయించుకొని మళ్లీ ఈ పథకానికి తమ పేర్లు నమోదు చేస ఎకోవాలని కోరారు.

## సెల్‌ఫోన్లతో పనులు చేయలేము



**బాడంగి, ఆగష్టు 4, మేజర్ న్యూస్:** సెంటర్ నిర్వహణకు ప్రభుత్వం అందించిన సెల్‌ఫోన్లు ఆధునిక యాప్స్‌కు సరిపడకపోవడం వల్ల అంగన్వాడి కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటువంటి సెల్‌ఫోన్లతో పనులు చేయలేమని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు వి.లక్ష్మి తెలిపారు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో బాడంగి సిడిపిఓ కార్యాలయాన్ని అంగన్వాడి కార్యకర్తలు ముట్టడి చేశారు. ఈ సందర్భంగా వి.లక్ష్మి మాట్లాడుతూ, “పోషణ ట్రాకర్, బాల సంజీవని యాప్‌లు ఫోన్లలో సపోర్ట్ కావడం లేదు. ఫోటో క్యాప్చర్, ఓటిపి, ఎఫ్ఆర్ఎస్ తప్పనిసరి చేయడంతో నెట్, సర్వర్ సమస్యల వల్ల లబ్ధిదారులకుసరుకులపంపిణీలోఅంతరాయమవుతోంది,”అని చెప్పారు.అన్ని యాప్స్‌ను ఒకే యాప్‌గా విలీనం చేయాలని, ఎఫ్ఆర్ఎస్, ఇన్–అవుట్ విధానాన్ని రద్దు చేయాలని, 5జి నెట్‌వర్క్‌తో కూడిన ట్యాబ్లెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. “ఈ ఫోన్ల వలన మానసిక ఒత్తిడితో కొంతమంది హాస్పిటల్‌లో చేరిన దృష్ట్యా, ఆగష్టు 4న ఫోన్లను తిరిగి సమర్పించి, ఆగష్టు 5 నుంచి ఆన్లైన్ పనులు చేయలేమని అధికారులకు తెలియజేస్తున్నాం” అని తెలిపారు. సెంటర్ హాజరు, లబ్ధిదారుల వివరాలు, ఆహార పంపిణీ తదితరాలన్నీ పుస్తకాల ద్వారా నమోదు చేస్తామన్నారు.ఇందులో ప్రధానమంత్రి మాతృవందన పథకాన్ని అంగన్వాడీలకు అప్పగించవద్దని, వేతనాలు పెంచాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా చేయాలని, గ్రాట్యుటీ జీవోలో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి.శ్రీను, బాడంగి ప్రాజెక్టు నాయకులు సిచ్.రవణమ్మ, లక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మాకు ఫారెస్టు భూములు వద్దు

### సాగుచేసిన భూమికి పట్టాలు ఇవ్వాలి

### సర్వేను బహిష్కరించిన కాకర్లవలస గిరిజనులు



**రామభద్రపురం, ఆగష్టు 4, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాకర్లవలస, కారేడువలస గిరిజన గ్రామాల్లో సోమవారం రిజర్వు ఫారెస్టు, రెవెన్యూ అధికారుల సర్వేను గిరిజనులు బహిష్కరించారు. తాము దశాబ్దకాలం నుంచి సాగుచేస్తున్న భూములకే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వే చేయడానికి వచ్చిన అధికారులను నెట్టివేయడమే కాకుండా గిరిజనులు పోలీసులతో తీవ్ర వాగ్వివాదం చేశారు. తమ భూములు కాకుండా ఎక్కడో కొండమీద ఉన్న రిజర్వు ఫారెస్టు భూములు తమకు కేటాయించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. కొం డలను గిరిజనులకు అప్పగించి తాము సాగచేస్తున్న భూములను లాగే సుకోవడంపై గిరిజనులు తీవ్రంగా మండిపడ్డారు. పార్వతీపురం ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ మహేంద్ర ఆధ్వర్యంలో ఒక టీము, మండల సర్వేయర్ వంగపండు సాయికుమార్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులతో ఒక టీము ఆ గ్రామం వెళ్లి మాట్లాడడానికి ప్రయత్నించగా వారు ససేమిరా అన్నారు. ప్రస్తుతం తాము సాగుచేసుకుంటున్న భూములు తప్ప వేరే చర్చలు లేవని ఖరాకండిగా తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోను ఆర్వోఎఫ్ ర్ భూముల్లోకి తాము వెళ్లబోమని తేల్చి చెప్పారు. దీంతో ఎస్ఐ వెలమల ప్రసాదరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి వారికి వచ్చజెప్పడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఏపీఐఐసీకి కేటాయించిన భూములను గిరిజన ఎలు ఎలా స్వాధీనం చేసుకుంటారని అధికారులు ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూమి గిరిజనులకే దక్కుతుందని సీఐటీయు నాయకుడు బలసా శ్రీను స్పష్టం చేశారు. దీం తో రెవెన్యూ, ఫారెస్టు అధికారులు వెనుదిరిగారు. ఈ ఆందోళనలో గిరిజన నాయకులు తౌడమ్మ, లక్ష్మీ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎరువుల సమస్యలను
# వెంటనే పరిష్కరించాలి

**జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**



**విజయనగరం, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** జిల్లాలో యూరియాతో సహా ఎరువులు కొరత రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, ఇతర నాయకులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. సోమవారం విజయనగరం జిల్లా కలెక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులకు అనేక హామీలు ఇచ్చింది. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ రూపంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోగా రైతులను మరిన్ని కష్టాలకు గురిచేస్తోందనీ విమర్శించారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద సంవత్సరానికి రూ.20వేలు ఇస్తామని, జూన్,2024 నుంచే దీన్ని అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పింది. ఈ రెండు సంవత్సరాలకు గాను ప్రతి రైతుకు రూ.40వేలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.5వేలు మాత్రమే ఇచ్చారు. రైతులను ఈ రకంగా మోసం చేశారు. అంతేకాక 7లక్షల మందికి ఈ పథకాన్ని కోసేశారు. దీనివల్ల వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతులు అధిక వడ్డీలతో ప్రైవేటు అప్పుల మీద ఆధారపడే పరిస్థితిని సృష్టించారనీ విమర్శించారు. ఏరైతుకూ గిట్టుబాటు ధర దొరకడంలేదునీ, రైతు తాను పండించిన పంటలను రోడ్డుమీద వేయాల్సిన పరిస్థితి ఉందన్నారు..మా ప్రభుత్వంలో రైతుల్ని ఆదుకున్న ధరల స్థిరీకరణ నిధిని ఎత్తివేసి, రైతులను కష్టాల పాలు చేశారనీ విమర్శించారు. ఉచిత పంటల బీమాను రద్దుచేశారు. గత ఏడాది ఇన్సూరెన్స్‌ను చెల్లించకపోవడంతో రైతులకు బీమా డబ్బులు రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. అంతే కాదు రైతులకు సున్నావడ్డీ పథకాన్నికూడా ఎత్తివేశారనీ విమర్శించారు. . రైతుకు విత్తనం నుంచి పంట అమ్మకం వరకూ అండగా ఉన్న ఆర్బీకేల వ్యవస్థను పూర్తిగా నీరుగార్చారు. గ్రామస్థాయిలో రైతులకు చేదోడుగా ఉన్న వ్యవస్థలను ధ్వంసం చేశారనీ విమర్శించారు. వీటన్నింటితోపాటు రైతులకు ఎరువులను పంపిణీచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందింది. ఎరువుల కొరతతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఎరువులకోసం మళ్లీ రైతులు క్యూలో నిలబడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయనీ రైతులకు అందుబాటులో ఎరువులు ముఖ్యంగా యూరియా దొరక్కపోవడంతో ఎక్కడకు వెళ్లాలో రైతులకు అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితులను ప్రైవేటు వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి రైతులను దోపిడీ చేస్తున్నారనీ ఆరోపించారు. యూరియా కేటాయింపులకు, సరఫరాకు మధ్య చాలా వ్యత్యాసం ఉంది. పొటాష్ కలిసిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు అమాంతం పెరిగిపోయాయన్నారు. బఫర్ స్టాక్ నిర్వహణ లోపం కారణంగా యూరియా ధరలను సైతం వ్యాపారస్తులు పెంచేస్తున్నారు. యూరియా బస్తాపై బ్లాక్ మార్కెట్లో రూ.60 నుంచి రూ.100 వరకు అదనంగా డిమాండ్ చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. . రైతాంగం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి, అధిక రేట్లు పెట్టి ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద ఎరువులు కొంటున్నారన్నారు. ఉన్న అరకొర ఎరువుల కోసం రైతు సేవా కేంద్రాల వద్ద అన్నదాతలు పడిగాపులుకాస్తున్నారు. ఎర్రటి ఎండల్లో క్యూల్లో నిలబడలేక కొంత మంది సొమ్మసిల్లి పడిపోతున్న పరిస్థితులు ఉన్నాయన్నారు.పరిస్థితులు కళ్లముందు కనిపిస్తున్నా, ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా దీనిపై కథనాలు వస్తున్నా.. ప్రభుత్వం మాత్రం స్పందంచడంలేదనీ విమర్శించారు. కళ్లముందు కనిపిస్తున్న రైతుల సమస్యలను పరిష్కరించకుండా కక్షసాధింపు రాజకీయాలు, డైవర్షన్ రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. .రైతులు ఓవైపు కష్టాలు పడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం సమీక్షలు చేసే పరిస్థితికూడా కనిపించడంలేదన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం తీవ్రంగా తీసుకున్నట్టుగా ఎక్కడా కనిపించలేదు. రైతుల సమస్యల పట్ల ప్రభుత్వం చాలా ఉదాసీనతతో వ్యవహరిస్తోందనీ విమర్శించారు .ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, మాజీ ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పి.ఏ.సి మెంబర్ బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు), శాసన మండలి సభ్యులు డా.పెనుమత్స సురేష్ బాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నెక్కల నాయుడు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలు అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా పరిధిలో ఉన్న ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వీటిని బాగు చేసేదెప్పుడు..

**రాళ్లుగా మారిన సిమెంట్ బస్తాలను ఆసుపత్రి ఆవరణలోనే వదిలేసిన వైనం**



**భోగాపురం, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** ఆసుపత్రి ఆవరణమంతా పచ్చగా పరిశుభ్రంగా ఉండాలంటూ ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడ పక్కన పెడుతున్న పరిస్థితి కనిపిస్తుంది. భోగాపురం మండలం సుందరపేట సి.హెచ్.సి లో గత రెండేళ్ల క్రితం నూతన భవన నిర్మాణానికి వేసిన సిమెంట్ బస్తాలు నిర్లక్ష్యంగా విడిచిపెట్టడంతో రాళ్లుగా మారిన పరిస్థితి ఏర్పడింది. కళ్ళముందే నిధులు దుర్వినియోగం అవుతున్నా ఎవ్వరికీ పట్టనట్లుగా ఉండడం గమనార్హం. వచ్చామా వెళ్ళామా అన్నట్లుగా ఇక్కడ వైద్య సిబ్బంది తీరు కనిపిస్తుందే తప్ప ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్న ఆలోచన లేకపోవడం పలు విమర్శలకు దారితీస్తుంది. ఉన్న స్థలాన్ని వినియోగించుకొని, పచ్చదనానికి మొక్కలేయాల్సింది పోయి ఎక్కడికక్కడ నీరు చేరి దోమలు వ్యాప్తి చెందేలా చేయడంపై అక్కడికి వచ్చే రోగులు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై ఆసుపత్రి వైద్యాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సిందే.

## జర్నలిస్టుల
# డిమాండ్లు పరిష్కరించాలి

**ఏపీ డబ్ల్యు జె ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా ,కలెక్టర్ కి వినతి**



**విజయనగరం, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** జర్నలిస్టులు సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఉన్న గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి,అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ధర్నాను ఉద్దేశించి ఏపీ డబ్ల్యు జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె రమేష్ నాయుడు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల కోకొల్లలుగా ఉన్నాయన్నారు.ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మా గురించి పట్టించుకునే వారు లేరన్నారు. పరిష్కారం జర్నలిస్టుల ఇంటిస్థలాల కేటాయింపు, మీడియా కమిటీ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు వయసుతో ప్రమేయం లేకుండా పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు .ఆంధ్రప్రదేశ్ మాస పత్రిక ప్రచురణ పునరుద్ధరణ చేయాలన్నారు. సమాచార శాఖను బలోపేతం చేయాలి,అక్రిడేషన్లు జారీ చేయాలి,జర్నలిస్టులు అందరికీ రాయితీపై ఆంధ్రప్రదేశ్లో ప్రయాణ సౌకర్యం కల్పించాలనీ డిమాండ్ చేశారు.జర్నలిస్టులు కమిటీ ఏర్పాటు చేయాలి,మీడియా అకాడమికి గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులకు అవార్డులు ప్రకటించాలి, ఉద్యోగ భద్రత, కార్మిక బీమా సదుపాయం వర్తింప చేయాలి,ఆరోగ్య భీమా పై సమీక్ష,వృద్ధాశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .అనంతరం వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ అంబేద్కర్ కి అందజేశారు. ధర్నాలో ఫెడరేషన్ నాయకులు బూరాడ శ్రీనివాసరావు(ఎ బి ఎన్), యుగంధర్(సాక్షి), విజయలక్ష్మి,(ఏ ఎన్ఐ) చానల్ సునీతారెడ్డి(ఏం ఏం మీడియా) నాగరాజు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలు ప్రభుత్వానికి పట్టవా

**ఎంపిపి చౌక్కావు లక్ష్మణరావు సూటిప్రశ్న**



**రామభద్రపురం, ఆగస్టు 4 మేజర్ న్యూస్:** రైతులకు ఆర్థిక భారం మోపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి చౌక్కావు లక్ష్మణరావు అన్నారు. స్థానిక మండల పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాలలో పశు వ్యాధులకు సంబంధించి మందులతోపాటు రసాయన ఎరువుల కొరత తీవ్రంగా ఉందన్నారు. సకాలంలో దొరక్క రైతున్నలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. పశువులకు సంబంధించిన మందులు ఎర్ఎస్కేలకు సరఫరా చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని దాంతో పశువులకు సీజనల్ వ్యాధులు సోకుతే ఆర్ఎస్లలో ఉచితంగా దొందాల్సిన రైతులు ప్రైవేటు దుఖాణాలలో కొనుగోలు చేసి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ఎరువుల విషయంలో కూడా సకాలంలో రైతులకు సరిపడా రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం లేదన్నారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ ఎండల పార్టీ ఉపాధ్యక్షుడు డర్రు పైడిరాజు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కిర్ల చంద్రశేఖర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీమంత్రి శత్రుచర్ల పుట్టినరోజు వేడుకలు



**పార్వతీపురం, ఆగస్టు 4 మేజర్ న్యూస్:** మాజీ మంత్రి: శత్రుచర్ల విజయరామరాజు పుట్టినరోజు వేడుకలు సోమవారం నాడు , జిఎంవలస మండలం,చినమేరంగి గ్రామంలో తన నివాసంలో ఘనంగా జరిగిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే బేబీ నాయన, పాల్గొని విజయరామరాజుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గం పరిధిలో గల జిఎంవలస, గరుగుబిల్లి, కురుపాం ,గుమ్మలక్ష్మీపురం, కొమరాడ మండలాల తెలుగుదేశం ,జనసేన, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని ,శత్రుచర్ల విజయరామరాజుకి శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా పాతపట్నం పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గాల నుండి, తెలుగుదేశం నాయకులు విచ్చేసి మాజీ మంత్రి విజయరామరాజుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆరుసార్లు శాసనసభ్యునిగా, మూడుసార్లు పార్లమెంట్ సభ్యునిగా, ఒక పర్యాయం ఎమ్మెల్సీగా, రెండుసార్లు క్యాబినెట్ మంత్రిగా, శత్రుచర్ల విజయరామరాజు పని చేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన శత్రుచర్ల 45 సంవత్సరాలుకు పైగా, కురుపాం నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల ఇప్పటికీ పరిష్కారానికి కృషి చేస్తూనే ఉన్నారు. నాగూరు, పాతపట్నం ,పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎమ్మెల్యేగా పనిచేశారు. పార్వతీపురం పార్లమెంట్ స్థానానికి మూడుసార్లు ఎంపీగా పనిచేశారు. రాష్ట్ర అటవీ శాఖ, రవాణా శాఖ, మైనర్ ఇరిగేషన్ శాఖలకు మంత్రిగా శత్రుచర్ల విజయరామరాజు పనిచేశారు. మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శత్రుచర్ల విజయరామరాజు పుట్టినరోజు వేడుకల్లో, అధిక సంఖ్యలో శత్రుచర్ల అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టినరోజు కార్యక్రమానికి, పెద్ద కేక్ కట్ చేసి, అందరితో ఆనందం పంచుకున్న శత్రుచర్ల విజయరామరాజు, వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేసి, వారితో ఆనందం పంచుకున్నారు.

# ఆకుమడులకు నీరు లేదు...! నీటి తీరువా కట్టాలా..?



**మునగపాక, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ఆకుమడులకు నీరు లేదు గాని నీటి తీరువా కట్టాలా..? అంటూ ఏపీ రైతు సంఘం నాయకులు యస్ బ్రహ్మాజీ ధ్వజమెత్తారు. స్థానిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో సోమవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం గిట్టుబాటు లేక వలస బాట పడుతున్న తరుణంలో నీటి పన్నులు ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత కొద్ది రోజులుగా రెవిన్యూ అధికారులు రైతులకు నీటి పన్నులు కట్టాలని డిమాండ్లు చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితులలో నీరు లేక ఆకుమడులు వేసుకోలేని పరిస్థితులు లో రైతులు డోలాయమానంలో ఉన్నారన్నారు. శారదా నది ద్వారా ప్రవహించే నీరు గోడారి ఆనకట్ట మరమ్మత్తులు చేపట్టని కారణంగా నీరు వృధాగా పోయే పరిస్థితి ఉందన్నారు. రైవాడ నీరు ఇతర ప్లాంట్లకు తరలిపోవడంతో కనీసం నాలుగు మాసాలైనా రైతులకు నీరు పారే పరిస్థితి లేకపోవడం బాధాకరమన్నారు. రైతు బాంధవులం అని చెప్పుకునే ప్రభుత్వాలు ముందుగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వలసల ను నివారించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే అయినా కూటమి ప్రభుత్వం నీటి తీరువా పన్నులను వెనక్కి తీసుకోవాలని, లేని పక్షంలో ఏపీ రైతుసంఘం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో దాడి భాస్కరరావు, బి శెట్టి సన్యాసినాయుడు, పొలిమేర రాము, వేగి సూరిబాబు, దాడి నాయుడు తదితర రైతులు పాల్గొన్నారు.

## పూడిమడక పంచాయతీ రెవెన్యూ పరిధిలో ఉప్పు గల్లీలు భూములను పూడిమడక ప్రజలకే చెందాలి



**అచ్చుతాపురం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మత్స్యకారుల మత్స్య కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేపలు తాతయ్య మాట్లాడుతూ పూడిమడక గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 300 ఎకరాలు ఉప్పు గల్లీలు ఉన్నాయి. ఆ ఉప్పు గల్లీలు పూడిమడక గ్రామ ప్రజలు తరతరాలుగా ఉప్పు పండించి జీవనం చేస్తున్నారు. చేపల వేట నిషేధించిన సమయంలో ఆ ఉప్పు గల్లీలు మాకు జీవన ఆధారం అయ్యాయి. ఆ ఉప్పు గల్లీలు ఉన్న భూమిని ఇప్పుడు ఏపీఐఐసీ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు మత్స్య కార్మిక సంఘంగా తీవ్రంగా ఖండిస్తున్నాం. ఉప్పు గల్లీలు భూములను ఆధారపడుతున్న గ్రామ ప్రజలకు చెందనివిగా గుర్తించి పూడిమడక గ్రామ ప్రజలు మత్స్యకారులుకు చేతు వృత్తిదారులు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల ఐక్యం చేసి పోరాటాలు ఉధృతం చేస్తాం ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కే సోమునాయుడు చింతకాయల మహేష్ ఏ రాము మైలపల్లి శంకరు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన మొబైల్ ఫోన్లు అప్పగించిన అంగన్వాడీలు

**రావికమతం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** అంగన్వాడి కేంద్రాల ద్వారా అమలవుతున్న వివిధ సేవలు ఆన్లైన్లో నమోదుకు ప్రభుత్వం ఇచ్చిన మొబైల్ ఫోన్లు ను సోమవారం ఐసిడిఎస్ కార్యాలయానికి అంగన్వాడి సిబ్బంది తిరిగి అప్పగించారు . మూడేళ్ల క్రితం ఇచ్చిన ఫోన్లు నెట్వర్క్ స్పీడ్ కు అనుగుణంగా పనిచేయలేదని, దీనివలన పేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా పోషక పదార్థాలు ఇవ్వడంలో తీవ్ర జాప్యం అవుతుందని, రోజువారి సమయం అంతా ఆన్లైన్లో నమోదుకే సరిపోతుందని సిబ్బంది తెలిపారు. దీనికి నిరసనగా ఫోన్లు అప్పగించమన్నారు. మంగళవారం నుంచి పూర్వపు పద్ధతి పుస్తకాలలో సంతకాలు చేయించుకుని పోషక పదార్థాలు లబ్దారులకు పంపిణీ చేయాలని నిర్ణయించమని సిబ్బంది విలేఖరులకు తెలిపారు.

## జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా మోసా అప్పలరాజు నియామకం



**పాయకరావుపేట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా మండలంలోని కొర్లయ్య పేట గ్రామానికి చెందిన మోసా అప్పలరాజు నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ మత్స్యకార సంఘం సెక్రటరీ జనరల్ అనంత నగేష్ బాబు నుండి నియామక పత్రం అందుకున్నారు.మోసా అప్పలరాజు రాష్ట్ర అధ్యక్షులుగా నియామకం జరగటం ఇది రెండవసారి.ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి,జాతీయ మత్స్యకార సంఘం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.తనకు పదవి కల్పించిన సంఘం సెక్రటరీ జనరల్ అనంత నగేష్ బాబుకు,ఆల్ ఇండియా చైర్మన్ నందకుమార్ కు,ఆల్ ఇండియా వర్కింగ్ చైర్మన్ ప్రభాకరన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## టి డి ఆర్ బాండ్లు వద్దని వివిఎంఆర్‌డిఏ కమిషనర్, చైర్మన్‌లకు వినతి



**అచ్చుతాపురం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి నుండి అచ్చుతాపురం రోడ్డు విస్తరణలో భూములు, ఇల్లు, షాపులు కోల్పోతున్న నిర్వాసితులకు టిడిఆర్ బాండ్లు వద్దని ,2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలని ఈరోజు విశాఖపట్నం విఎంఆర్డిఏ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి కమిషనర్, చైర్మన్ లకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం కార్పొరేటర్ బొడ్డు గంగారావు, నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఆర్ రాము, కో కన్వీనర్ కే రామ సదాశివరావు, రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జె.డి లక్ష్మీనారాయణను ఘనంగా సత్కరించిన తోట నగేష్



**పాయకరావుపేట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జె.డి లక్ష్మీనారాయణ విశాఖపట్నం నుండి బయలుదేరి వస్తుండగా పాయకరావుపేట వద్ద జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్,జనసేన నాయకుడు తోట నగేష్ పాయకరావుపేట వద్ద ఘన స్వాగతం పలికారు.అనంతరం పాయకరావుపేట రఘుపతి కన్వెన్షన్ హాల్లో జే.డీ లక్ష్మీనారాయణను శాలువాతో తోట నగేష్ ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తోట నగేష్ పాయకరావుపేట పరిధిలో ఉన్న తాండవ షుగర్ ఫ్యాక్టరీ సంబంధిత సమస్యల పై ఒక వినతిపత్రాన్ని జేడీ లక్ష్మీనారాయణకు అందజేశారు. వినతిపత్రంలో ఫ్యాక్టరీ సిబ్బందికి వేతన బకాయిలు,మౌలిక సదుపాయాల కొరత, యాజమాన్య సమస్యలు వంటి అంశాలను వివరించారు.జె.డి లక్ష్మీనారాయణ వినతిపత్రాన్ని పరిశీలించి,సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి,సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగతా శ్రీనివాస్,కంభంపాటి రమణ,వేముల వెంకటరమణ,కర్రి శ్రీను,ఇంజరపు సూరిబాబు,పెంకే శ్రీను,జగతా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలకు బానిసవుతున్న విద్యార్థులకు కౌన్సిలింగ్



**దేవరాపల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** చెడు వ్యసనాలకు బానిసై పెడదారి పడుతున్న విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారిణి-1, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి హెచ్ ఉమ, ఎస్ఐ వి. సత్యనారాయణ, ఉపాధ్యాయ సిబ్బంది సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగతులకు చెందిన పలువురు విద్యార్థులు పాఠశాలకు ఎగనామం పెట్టి, చెడు వ్యసనాలకు అలవాటు పడి బయట తిరుగుతున్న విషయం తెలుసుకున్న ప్రధానోపాధ్యాయురాలు పలువురు విద్యార్థులను గుర్తించి మందలించారు. ఇటీవల కాలంలో కొంతమంది విద్యార్థులు పాఠశాలకు హాజరు కాకుండా స్కూలు ప్రహరీకి అవతల వైపు ఉండి అందులో ఒకరు మరి కొంతమంది విద్యార్థులని కర్రలతో విసక్షణారహితంగా కొట్టాడు. ఆ వీడియోను అందులోని ఒక వ్యక్తి వీడియో తీశాడు. ఆ వీడియో ఆలస్యంగా వెలుగులోకి రావడంతో వాట్సప్ గ్రూపులో హల్ చల్ చేస్తుంది. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ వి. సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారిణి ఉమ రంగంలోకి దిగి ఆ వీడియోలో ఉన్న విద్యార్థులను గుర్తించి విచారణ చేసి కౌన్సిలింగ్ నిర్వహించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులను అభ్యసించి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు.

## సీసీ రోడ్డు డ్రైనేజీలకు శంకుస్థాపన



**మునగపాక, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మండలం లో మల్లవరం పంచాయతీ శివారు కుంచవానిపాలెం గ్రామంలో జ.డ్పి.టి.సి. నిధుల నుండి సీ.సీ డ్రైన్ 4 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జ.డ్పి.టి.సి. పెంటకోట. స్వామి సత్యనారాయణ, సర్పంచ్ ఇందల. హేమలత, సింహాచలం నాయుడు సోమవారం కొబ్బరికాయ కొట్టి పూజ కార్యక్రమం నిర్వహించారు, సాలాపు. నర్సింగరావు, పంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామస్తులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఎరువులు తీవ్ర కొరత

## - గగ్గోలు పెడుతున్న ఖరీఫ్ రైతాంగం
## - వైసీపీ నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజం



**కొత్తూరు, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో రైతాంగం తీవ్రంగా ఎదుర్కొంటున్నారని, మండల వైసీపీ నేతలు ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మండలం లోని గులివిందల పేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ , మండల పార్టీ అధ్యక్షులు గాంధీవలస ఆనందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చి ఏడాది గడచినా ఖరీఫ్ సీజన్ లో రైతులకు అవసరమైన ఎరువులు సరఫరా చేయలేని దుస్థితి లో ఉందని ఆరోపించారు. కొత్తూరు మండలంలో వ్యవసాయ శాఖ లెక్కలు ప్రకారం మండలానికి 1050 మెట్రిక్ టన్నులు యూరియా అవసరముండగా 300 మెట్రిక్ టన్నులు సరఫరా చేశారని , అదేవిదంగా డి ఏ పి 750 మెట్రిక్ టన్నులు అవసరం కాగా కేవలం 130 మెట్రిక్ టన్నులు సరఫరా చేయగలిగినట్లు తెలిపారని అన్నారు. మార్కెట్ లో ప్రైవేట్ డీలర్లు ఇష్టా రాజ్యంగా అధిక ధర ల కు అమ్ముతున్నా ఏమీ చేయలేని నిస్సాహాయ స్థితి లో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. అన్నదాత సుఖీభవ నిధులు రైతుల ఖాతాల్లో పూర్తి స్థాయిలో పడలేదని అర్హులైన వారికి సుఖీభవ అందలేదని వారు తెలిపారు.ఎరువులు అధిక ధరలు వలన సుఖీభవ వేసినా ఫలితం లేదన్నారు. నానా కోర్రీలు వేసి చాలా మందికి రాకుండా చేశారని వారు ఆరోపించారు.వర్షాలు లేక ఖరీఫ్ రైతు ఆకాశం వైపు చూపు రైతుకు రావాల్సిన రాయితీ ఏదీ కూడ అందక బ్యాంకు లో తీసుకొన్న రుణాలకు వడ్డీ చెల్లించలేక రైతులు కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరచి రైతులని ఆదుకోవాలని,లేని పక్షం లో రైతు కన్నీరు పెడితే ఏ ప్రభుత్వం బాగుపడదని అన్నారు. అదేవిధంగా రైస్ మిల్లర్లకు చెల్లించాల్సిన బకాయలు తక్షణమే చెల్లించాలని వైసీపీ నేతలు డిమాండ్ చెశారు. అధిక ధరలకు ఎరువులు అమ్ముతున్న ప్రైవేట్ డీలర్లు పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.మీడియా సమావేశం లో యంపిపి సవర సావిత్రి సవర రమేష్, గండివలస ఆనందరావు, మాజీ చైర్మన్ సిహెచ్ సూర్యనారాయణ సర్పంచ్ యర్లంకి ధర్మరావు, మురపాక శంకరరావు ,చింతాడ నారాయణారావు, పారాపురం యంపిటిసి వి లక్ష్మీనారాయణ , తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి ఘన స్వాగతం

**డుంబ్రిగుడ, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వినియోగదారుల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్కు ఘన స్వాగతం లభించింది. కించుమండ గ్రామంలో దిచ్చేసిన ఆయనకు కూటమి నేతలు, గిరిజన మహిళలు పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా స్వాగతం పలికారు. గిరిజన సమస్యల పరిష్కారానికే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. గిరిజనుల పలు సమస్యలపై ఆర్జీలను సమర్పించారు. కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు యోగా గురువు సుప్రజ...




**నరసన్నపేట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** నేషనల్ యోగా స్పోర్ట్స్ ఫెడరేషన్, స్వామి వివేకానంద ధ్యాన యోగ సమితి ఆధ్వర్యంలో ఆదివారం నరసన్నపేటలో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో రెండు విభాగాల్లో ( ట్రెడిషనల్ యోగా, సుపైన్ యోగా) నరసన్నపేట శ్రీరామ్ నగర్ కు చెందిన యోగా గురువు వండాన సుప్రజకు మొదటి బహుమతి లభించింది, విజయవాడ లో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఈమె ఎంపికయ్యారు. శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి చేతుల మీదుగా బహుమతులు అందు కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఎ యం సి పాలకవర్గ జాబితా కోసం ఎదురు చూపు

**కొత్తూరు, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజక వర్గం పరిధి లో గల హిరమండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం జాబితా కోసం కూటమి పార్టీ నేతలు ఎదురు చూస్తున్నారు.ఎ యం సి చైర్మన్ ను జనసేన పార్టీ నాయకుడు మామిడి రామకృష్ణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ సుమారు ఇరవై రోజులు పూర్తి కావస్తుంది. వైస్ చైర్మన్, పాలకవర్గ జాబితా ఇంకా కార్యాలయానికి చేరలేదని హిరమండలం ఎ యం సి కార్యాలయం వెల్లడించింది. గతంలో ఎ యం సి చైర్మన్ , వైస్ చైర్మన్ తో సహా డైరక్టర్లు పేర్లు ఎంపిక చేస్తూ మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసేది. అయితే ఇందుకు విరుద్ధంగా ఒక్క చైర్మన్ పేరు ప్రభుత్వం ప్రకటించింది.వైస్ చైర్మన్, డైరక్టర్లు ఎంపిక లో కూటమి వర్గాల్లో ఒక ఏకాభిప్రాయానికి రాకపోవడం వల్ల జాబితా ప్రకటించలేదా అన్న అనుమానాలు కూటమి వర్గాల్లో వ్యక్తమౌతున్నాయి . ఇప్పటికే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనసేన కు కేటాయించ డం తో దేశం పార్టీ లో గల ఆశావహుళు లు తీవ్ర అసంతృప్తి తో ఎమ్మెల్యే పై పరోక్షంగా మండిపడుతున్నారు. ఈ విషయం పై హిరమండలం మార్కెట్ కమిటీ కార్యాలయం లో అన్ డ్యూటీ లో ఉన్న గ్రేడ్ వన్ సూపర్ వైజర్ యాసిన్ తో సంప్రదించగా ఇంతవరకు ఎటువంటి ఉత్తర్వులు ప్రభుత్వం నుండి రాలేదని అన్నారు.

## వేద గణితంలో విజ్ఞాన భారతి విద్యార్థులు ప్రతిభ..



**నరసన్నపేట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** భారతీయ విద్యా కేంద్రం గణిత విజ్ఞాన మేళ సంస్కృతి మహోత్సవం 2025 మహారాణి పేట విజయనగరం జిల్లాలో ఆదివారం నిర్వహించారు. నాగావళి సంకుల్ పాఠశాలలు12, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల పాఠశాలలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నిర్వహించిన పోటీలలో విజ్ఞాన భారతి నరసన్నపేట విద్యార్థులు వేద గణితంలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. బహుమతి పొందిన విద్యార్థులు నవనీత్ సత్య సాయి,లిఖిత్ చంద్ర,హర్షిత్ సుబ్రమణ్యంలను భారతీయ విద్యా కేంద్రం అధికారులు శ్రీధర్ , ఏవీఎస్ ఆచార్యులు, డి రాజశేఖర్ , పాఠశాల ప్రబంధ కారినికమిటీ అధ్యక్షులు నానాజీ గాడ్గే , పాఠశాల కరస్పాండెంట్స్ డాక్టర్ సురేష్ కుమార్ , ప్రబంధ కార్యనికమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానాచార్య డిల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎన్.శైలజ , సిహెచ్ .శ్రీదేవి, బి.అంజలి, ఎస్. హేమ కుమారి, కె.అరుణ, పి.అనురాధ, సిహెచ్ .సూర్యనారాయణ అభినందనలు తెలియజేశారు.

# రైతు సమస్యలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన వైఎస్ఆర్ పార్టీ నాయకులు

**- జిల్లా అధ్యక్షునితో కలిసి ఫిర్యాదు చేసిన పద్మనాభం మండలం నాయకులు**

**- రైతులను పట్టించుకోని మండల వ్యవసాయ అధికారులు**



**పద్మనాభం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం స్థానిక వైసీపీ నేతలు ఎంపీపీ కంటుబోతు రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, తదితరులు జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు కె కె రాజు మరియు ఎమ్మెల్సీ వి కళ్యాణి తదితరులతో కలిసి రైతు సమస్యలపై స్థానిక కలెక్టర్ ఆఫీసులో కలెక్టర్ కు ఫిర్యాదు చేసారు. రైతులు అందరూ కలిసి వరి నాట్లు వేయడానికి వ్యవసాయం చేస్తూ వరి నాట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నవారికి తగు మోతాదులో ఎరువులు అందుబాటులో లేవని,

రైతుల గురించి కనీసం పట్టించుకోవట్లేదని, వారికి ఎటువంటి సహాయ సహకారాలు అందించడం లేదని, ఎరువులను, విత్తనాలను సరఫరా చేయటంలో అధికారి యంత్రాంగం విఫలమైందని, అధికారులు కూడా ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలకు తప్ప రైతులు పట్ల ఎటువంటి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం లేదని తెలియజేశారు .వ్యవసాయం దండుగన్న ప్రభుత్వం అధికారంలో ఉండటం వల్ల రైతులందరూ తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలియజేయడం జరిగింది. మండలంలో ఉన్న వ్యవసాయ అధికారులు కూడా రైతులకు సకాలంలో సమాచారం అందించడం లేదని, రైతులు విత్తనాలు, ఎరువులు నిమిత్తం ఆఫీస్ కి వెళ్లేటప్పుడు అధికారులు ఎవరూ కూడా అందుబాటులో ఉండటం లేదని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## కార్పొరేషన్ల సబ్సిడీ రుణాల జాడ ఎక్కడ?

**రావికమతం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** వివిధ కార్పొరేషన్ ల ద్వారా యువతకు స్వయం ఉపాధికై ప్రకటించిన సబ్సిడీ రుణాలు కోసం మండలంలోని వివిధ వర్గాలకు చెందిన యువత ఎదురుచూస్తున్నారు. గత ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసిన కార్పొరేషన్ రుణాలు పునరుద్దిస్తూ ప్రస్తుత ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధికై వివిధ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై రుణం ఇచ్చేందుకు ఈ ఏడాది ఏప్రిల్ లో నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు మండలంలో ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, బ్రాహ్మణ కార్పొరేషన్ కాపు కార్పొరేషన్, వైశ్య కార్పొరేషన్, ఈ బీసీ కార్పొరేషన్, కమ్మర కుమ్మరి మేదర వర్గాలకు కలిపి 63 మందికి రుణాలు కేటాయించింది. వీటిలో లబ్దికోసం 72 మంది దరఖాస్తు చేశారు. వీరికి ఈ ఏడాది మే నెలలో అప్పటి ఎండిఓ కే వెంకన్న బాబు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులను గుర్తించి తదుపరి చర్యలకే బ్యాంకు మేనేజర్లకు సిఫార్సు చేశారు. మూడు నెలలు అయినప్పటికీ సబ్సిడీ రుణాలకు అర్హులుగా గుర్తించిన వారికి బ్యాంకుల నుంచి ఎటువంటి మంజూరు సమాచారం చేరలేదు. దీంతో స్వయం ఉపాధికి దరఖాస్తు చేసి అర్హులుగా గుర్తింపు పొందిన యువత రుణాల కోసం ఎదురుచూస్తున్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

### ప్రజలు సహకరించాలని కోరిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు



**నర్సీపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం డివిజన్ రోలుగుంట సెక్షన్ 33కెవి రోలుగుంట ఫీడర్ లో ఆర్ డి ఎస్ ఎస్ వర్క్ లో భాగంగా బొద్దేపల్లినుండి రోలుగుంట సబ్ స్టేషన్ పరిధిలో 06-08/2025 బుధవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు రోలుగుంట, కొమరవోలు , కొంతలం, కె నాయుడుపాలెం, చెట్టుపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది కావున వినియోగదారులు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు కోరారు.

## కమ్మెళ్ళను సత్కరించిన టిడిపి శ్రేణులు



**నక్కపల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మండల తెలుగు యువత అధ్యక్షులుగా నియమితులైన మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన కమ్మెళ్ళ శివరామకృష్ణంరాజు లను మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట గ్రామానికి చెందిన టిడిపి శ్రేణులు ఇందుకూరి రవి వర్మ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. కష్టపడినందుకు శివ రామకృష్ణంరాజుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో గుర్తింపు లభించిందని రవివర్మ, సుధా రాజు, విజయ్ బాబు లు అన్నారు. శివరామకృష్ణంరాజును సత్కరించిన వారిలో అయినంపూడి రామకృష్ణంరాజు, శరత్ రాజు,ఒడ్డిమెట్ట దేవస్థానం చైర్మన్ పైలా సూకన్న నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కన్నారావు, భీమిరెడ్డి శివ, పోతుల గణేష్, పైలా సత్యనారాయణ, వెంకట గణేష్, పైలా వరాలు బాబు, పల్లా శ్రీనివాస్ , రామకృష్ణ, దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

## పాడి పరిశ్రమలుపై ఆధారపడి రైతులకు 50% రాయితీ




**కశింకోట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మండలంలోని కన్నూరుపాలెం గ్రామంలో వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమ పై ఆధారపడిన రైతులకు కూటమి ప్రభుత్వం ఆసరాగా నిలుస్తోంది.వేసవిలో ఎండు గడ్డి కొరత ఏర్పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరికి 50 శాతం 50% రాయితీపై సమీకృత మిశ్రమ దాన అందించేందుకు చర్యలు చేపట్టింది.మాజీ మంత్రి వర్యులు,శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాలు మేరకు జిల్లా పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో 50 కేజీల బస్తా ధర రూ1110 కాగా ప్రభుత్వం 50% రాయితీపై రూ.555కు కన్నూరుపాలెం పశువైద్య కేంద్రం వద్ద రైతులుకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కన్నూరుపాలెం పశు వైద్య అధికారి దయానా, సన్యాసి రావు పాల్గొన్నారు.

## పదవులు బాధ్యతలను పెంచుతాయి



**ఉక్కునగరం, గాజువాక ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** పదవులు భాద్యతలను పెంచుతాయి అని స్టీల్ ప్లాంట్ ఎస్సీ , ఎస్టీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎస్. మోహన్ బాబు అన్నారు. ఉక్కు క్లబ్ కార్యదర్శిగా ఎన్నికైన శ్యాంసుందర్ రావును మోహన్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి బొకే,శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవులు భాద్యతలను పెంచుతాయి అని అన్నారు . ఇంకా ఈ కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ యూత్ హాస్టల్స్ అసోసియేషన్ చైర్మన్ సి. హెచ్. రవి పాల్ , యూత్ హాస్టల్స్ ట్రెజరర్ ఈ. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో గ్యాస్ గోడౌన్ ఏర్పాటుకు మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతి పత్రం

### సానుకూలంగా స్పందించిన మంత్రి మనోహర్



**కొయ్యూరు, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** పౌర సరఫరా శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ పాడేరు పర్యటనలో భాగంగా సోమవారం కొయ్యూరు మండల జనసేన పార్టీ తరపు నుండి మండల ప్రెసిడెంట్ గూడెం లక్ష్మారావు గ్యాస్ గోడౌన్ ఏర్పాటుకు వినతి పత్రం అందించారు. ప్రస్తుతం వస్తున్న గ్యాస్ సుమారు 60 కిలోమీటర్ల దూరం నుంచి వస్తున్నందున అదనపు చార్జీలు వసూలు గిరిజనులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని లక్ష్మణరావు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా పౌరసరఫరా సరుకులు కోసం కాకరపాడులో నిర్మించిన 25 లక్షల బిల్డింగు నిరు ప్రయోగంగా ఉండడం వల్ల, అక్కడ గ్యాస్ గోడౌన్ ఏర్పాటు చేసినట్లయితే 33 పంచాయతీల్లో ఉన్నటువంటి కొయ్యూరు మండల ప్రజలు ఏ ఇబ్బందులు గురవకుండా, ఏ అదనపు చార్జీలు లేకుండా గ్యాస్ అనేది సరఫరా సులభ తరం అవుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు మండల ప్రధాన కార్యదర్శి శేషుబాబు ఉపాధ్యక్షులు పొట్టిక రాంప్రసాద్ , వీర మహిళా సిగ్గే సాయి భావన జయంతి, బకులూరు పంచాయతీ జనసేన ప్రెసిడెంట్ కూడా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవులు బాధ్యతలను పెంచుతాయి



**ఉక్కునగరం, గాజువాక, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** పదవులు భాద్యతలను పెంచుతాయి అని స్టీల్ ప్లాంట్ ఎస్సీ , ఎస్టీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎస్. మోహన్ బాబు అన్నారు .ఉక్కు క్లబ్ కార్యదర్శిగా ఎన్నికైన శ్యాంసుందర్ రావు ను మోహన్ బాబు మర్యాద పూర్వకంగా కలిసి బొకే,శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవులు భాద్యతలను పెంచుతాయి అని అన్నారు . ఇంకా ఈ కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ యూత్ హాస్టల్స్ అసోసియేషన్ చైర్మన్ సి. హెచ్. రవి పాల్ , యూత్ హాస్టల్స్ ట్రెజరర్ ఈ. శ్రీనివాసరావు పాల్గొన్నారు .

# ఉచిత కంటి పరీక్షల లబ్ధిదారులకు కళ్లద్దాలు పంపిణీ

### ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన కౌన్సిలర్ రాజేష్ బాబు



**నర్సీపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** గత నెల స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో గో హాస్పిటల్స్ హైదరాబాద్ వారు నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్న లబ్ధిదారులకు ఉచితంగా కళ్లజోడులు అందజేసే కార్యక్రమం సోమవారం నాడు నర్సీపట్నంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ చిన్న కుమారుడు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ లబ్ధిదారులకు ఉచిత కళ్లజోడులను స్వయంగా అందజేశారు. విశాఖపట్నం శంకర్ ఐ హాస్పిటల్. గో హాస్పిటల్స్ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో 21 మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు (ఆపరేషన్లు) నిర్వహించడం జరిగిందని తెలిపారు.

150 మందికి పైగా లబ్ధిదారులకు కంటిచూపు అవసరానికి అనుగుణంగా రూ. 1200 నుండి రూ. 1500 విలువైన కళ్లజోడులను గో హాస్పిటల్స్ వారు ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. ఉచిత కళ్ళజోళ్ళు అందజేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారికి, గో హాస్పిటల్స్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పెదంచల,గంగువాడ వైసిపి సీనియర్ నేతలతో ఆత్మీయ కలయిక

**- పలాస హరి ప్రసాద్‌ను కలిసిన "బల్ల" "దువ్వాడ".**

**- నియోజకవర్గ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించిన నేతలు.**



**పలాస, ఆగష్టు 4, మేజర్‌న్యూస్:** వైయస్సార్సీపి సీనియర్ నాయకులు,పలాస మాజీ జడ్పిటిసి,ప్రముఖ న్యాయవాది వరిస హరి ప్రసాద్ తో పలాస కాశీబుగ్గ పురపాల సంఘం చైర్మన్ బళ్ళ గిరిబాబు,పలాస పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు,న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా) సోమవారం పలాస రూరల్ మండలం పెదంచలలో ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 2029 నాటికి మళ్లీ వైయస్సార్సీపి అధికారంలోకి తేవడంతో పాటు ముఖ్యమంత్రి గా వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని చేసేందుకు తగ్గ కార్యాచరణ పై నేతలు చర్చించుకున్నారు.పలాస నియోజక వర్గంలో తాజా రాజకీయ పరిణామాలపై హరి ప్రసాద్,బళ్ళ గిరిబాబు, దువ్వాడ శ్రీధర్ మధ్య కొంతసేపు చర్చ జరిగింది.కొత్త జిల్లా కేంద్రంగా పలాస ఏర్పడనున్న నేపథ్యంలో బడుగు,బలహీనవర్గాల ప్రజానీకం ఆకాంక్షలు, పారిశ్రామిక అభివృద్ధి, విద్య, ఆర్థిక, వ్యవసాయ, సామాజిక, సాగు, త్రాగునీరు,ఉద్యోగ, ఉపాధి, సామాజిక రంగాలతో పాటు అన్ని వర్గాలకు అందే విధంగా ఇప్పటి నుంచి రాజకీయ కార్యాచరణ తో కూడిన ఎజెండా రూపొందించుకోవాలన్న అభిప్రాయం వైసీపీ నేతలు వ్యక్తం చేశారు.ఇందుకు తగ్గ నాయకత్వం రాజ్యాధికారం లోకి రావాలంటే నమ్మకమైన నాయకత్వం ఉండాలని,అందుకు ప్రజాక్షేత్రం నుంచే తగు అభిప్రాయ సేకరణ చేయవలసిన అవసరం ఉందంటూ,ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల నాటికి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావడమే కాక సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకునేందుకు తగ్గ వాతావరణం సృష్టించవలసిన ఆవశ్యకతపై వైసీపీ సీనియర్లు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం గంగువాడ గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని గ్రామ పెద్దలతో వైఎస్సార్సీపీ బలోపేతానికి వచ్చే ఎన్నికల్లో మరింత ఐకమత్యంగా పనిచేయాలంటూ వైసిపి పెద్దలు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు మరడ భాస్కర్ రెడ్డి, గొర్లె వేణు, వల్లభ వైకుంఠరావు, పైల వెంకట్రావు,అస్మాన్ బాలరాజు, డబ్బీరు నాగు, వరిస రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి యోగా విజేతలు అభినందించిన ప్రిన్సిపల్...



**నరసన్నపేట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదలవలస ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులు జిల్లా స్థాయి యోగా పోటీలలో ప్రతిభ చాటారు. ఆదివారం నరసన్నపేట గవర్నమెంట్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన జిల్లాస్థాయి యోగా పోటీలలో పాల్గొన్న ముగ్గురు విద్యార్థులు ఎం. భారతి (గోల్డ్ మెడల్) జి. యశస్వి (సిల్వర్ మెడల్) జె. శరణ్య (సిల్వర్ మెడల్) సాధించారు. వీరిని సోమవారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపల్ పైడి ప్రవీణ అభినందించారు. ఈ కార్యక్రమములో ఫిజికల్ డైరెక్టర్ ఎం. నీలం ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

**-పెన్షన్లు పంపిణీలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్**



**ఆమదాలవలస, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. ఆమదాలవలస మండలం తొగరాం సచివాలయం పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు స్పౌజ్ పెన్షన్లు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ స్పౌజ్ పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. భర్తకు పెన్షన్ వస్తూ ఆ భర్త మరణిస్తే అటువంటి పింఛన్ భార్యకు అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పెన్షన్లు పంపిణీ జరగకపోవడంతో అర్హులైన చాలామంది లబ్ధిదారులు తీవ్ర అన్యాయానికి గురయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ పెంపుదల చేసి, ఇంటి వద్దకే అందించడం జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసి ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న రాష్ట్రంపై వైసీపీ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. నియోజకవర్గన్ని స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామానికి సిసి రోడ్డు, బిటి రోడ్డు సౌకర్యాలు కల్పిస్తూ ఇంటింటికి తాగునీటి సౌకర్యం కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ప్రతి గడపకు సుపరిపాలన అందిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి ఖగేశ్వరరావుకు రెండు గోల్డ్ మెడల్స్..




**నరసన్నపేట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట గవర్నమెంట్ హైస్కూల్లో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి యోగాసన స్పోర్ట్స్ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి బొమ్మాలి ఖగేశ్వరరావు యోగాసనాల్లో ప్రజలు చూపి రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ బహుమతులను నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అందించారు. 45 సంవత్సరాల నుంచి 55 సంవత్సరాల లోపు వ్యక్తులకు యోగాసనం ఇవ్వడంలో బ్యాంక్ బెండు గోల్డ్ మెడల్, హ్యాండ్ బ్యాలెన్స్ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. బొమ్మాలి ఖగేశ్వరరావు సాధారణమైన కుటుంబంలో పుట్టి ఆర్మీ సైనిక జీవితంలో ఎన్నో దేశాలు తిరిగి ఇప్పుడు మన నరసన్నపేటలో పేద ధనిక కులమత సంబంధాలు లేకుండా ఉచితంగా ఆర్మీ శిక్షణ అందిస్తున్నారు. పంజాబ్లో ఘట్కా అనే క్రీడను నిర్వహిస్తున్నారు. ఆ గేమ్ కి ఇతనే డైరెక్టర్గా వ్యవహరిస్తున్నారు 18 సంవత్సరాల నుంచి చదువుకున్న ప్రతి విద్యార్థికి కూడా ఎటువంటి ప్రతిఫలం పొందకుండా ఉచితంగా శిక్షణ ఇచ్చి వారి యొక్క జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. నరసన్నపేట నియోజకవర్గ పెద్దలకు విద్యార్థులకు ఉద్యోగ కాకుండా శారీరిక దారుఢ్య అంతరంగిక వ్యవహారాలలో ఆరోగ్య శిక్షణ ఇవ్వడం కూడా జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈయనతో పాటు ఈ శిక్షణా కార్యక్రమాల్లో రిటైర్డ్ ఆర్మీ సూరపు సురేష్ చేదోడు వాదోడుగా ఉంటున్నారు. వీరిద్దరూ ఉచిత శిక్షణ ఇస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

## ఎంఈఓగా రాములు బాధ్యతలు స్వీకరణ




**ఆమదాలవలస, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం ఎంఈఓగా కేపి రాములు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎంఈఓగా పనిచేసిన రాజేంద్రప్రసాద్ పదవీ విరమణ చేయడంతో ఈ నూతన బాధ్యతలను రాములు స్వీకరించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం మండల విద్యాశాఖ అధికారులు, ఎమ్మార్సీ సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలసి పనిచేయడం ద్వారా అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఎంఈఓ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతో విధులు నిర్వహించినప్పుడు మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాములకు పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ- 2 టింగరాజు యుటిఎఫ్ పూర్వ కార్యదర్శి గొంటి గిరిధర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ పైల రవికుమార్, స్టాఫ్ సెక్రటరీ పైడి రామస్వామి నాయుడు, సీనియర్ ఉపాధ్యాయులు సిహెచ్ సుబ్బలక్ష్మి, పి. మోహనరావు, తాండ్ర చంద్ర మనోహర్, బివి శివరాజ్, సిహెచ్ నాగేశ్వర్, పొన్నాడ రాధాకృష్ణ ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి భజన పోటీలు ఆగస్టు 18న ఉదయం 6 గంటల నుండి ఘనంగా ప్రారంభం



**అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలోని మోసయ్యపేటలో వెలసిన శ్రీ గౌరి పరమేశ్వరాల ఆలయంలో ఈనెల 18న (ఆదివారం) ఉదయం 6 గంటల నుండి జిల్లా స్థాయి భజన పోటీలు జరగనున్నాయి. శ్రీ గౌరి సేవా సంఘం ఆధ్వర్యంలో, భారత్ శక్తి పీఠం వ్యవస్థాపకులు గూడా భారతినంద మహారాజు గారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. పోటీల్లో ప్రథమ బహుమతిగా ?31,000, ద్వితీయ బహుమతిగా ?21,000, తృతీయ బహుమతిగా ?11,000 నగదు బహుమతులు అందించనున్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పలువురు ప్రముఖులు పాల్గొననున్నారు. భజన టీంలకు కొన్ని నిబంధనలు విధించారు. ప్రతి టీమ్‌కు ప్రవేశ రుసుము ?360గా నిర్ణయించారు. ఒక్క టీమ్‌లో 6 నుండి 15 మంది వరకు సభ్యులు ఉండాలి. పురుషులు తెలుపు దుస్తులు, మహిళలు సంప్రదాయ చీరలు ధరించాలి. ఒక్కో టీమ్‌కు 30 నిమిషాల ప్రదర్శన సమయం కేటాయించబడుతుంది. అలాగే, పాల్గొనే వారందరికీ భోజన సదుపాయం కూడా కల్పించనున్నారు. నిర్వాహకులు తెలిపారు ఇది కేవలం పోటీ మాత్రమే కాక, భక్తి, సాంప్రదాయాల ఆవిష్కరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- మండలంలో కొండలు మాయం అవుతున్నాయి**

**- చుట్టం చూపులా చూస్తున్నా సంబంధించిన అధికారులు సిపిఎం**





**అచ్యుతాపురం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం వెదురువాడ సర్వే నెంబరు ఒకటి వెదురువాడ లో భారీగా మట్టి తవ్వకాలు పూనుకున్న ప్రదేశాల్లో సిపిఎం పార్టీ బృందం పర్యటించడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఎం కన్వీనర్ ఆర్ రాము, సభ్యులు కే సోమునాయుడు మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీ రాత్రి భారీ యంత్రాలు లారీలతో పెద్దఎత్తున మట్టి తవ్వకాలకు పాల్పడిన మట్టి దొంగలు భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించారు, ఈ వ్యవహారంపై మైనింగ్, రెవెన్యూ ,పోలీస్ అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని, ఎలమంచిలి నియోజకవర్గంలో మట్టి దొంగలు తరుచూ నియోజకవర్గంలో ఏదో ఒకచోట గతంలో ఏపీఐఐసి భూములు ,ఇరువాడ ,కొండకర్ల, దోశేర్ల , మల్లవరం, ఎర్రవరం, చోడపల్లి, దార భోగాపురం, నడింపల్లి ఇప్పుడు వెదురువాడ గ్రామాల్లో చెరువులు, కొండలు, బంజర్లు వంటి రకరకాల ప్రాంతాల్లో పిచ్చలవిడిగా మట్టి తవ్వకు పోతున్నారు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే మట్టి మాఫియా అధికారులు, ప్రజా ప్రతినిధులు అండతో నిబంధనలను బేకాతరూ చేస్తూ సెలవు రోజుల్లో రాత్రులు ఏదో ఒక చోట మట్టి మాఫియా తవ్వుతున్నారు ఇటువంటి ప్రాంతాల్లో మైనింగ్ అధికారులు, రెవెన్యూ, పోలీస్ అధికారులు గట్టి నిగా పెట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## అన్ రాక్ కంపెనీ భూ నిర్వాసితులకు న్యాయమూర్తి సమక్షంలో చెక్కులు పంపిణీ



**నర్సీపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం రాచపల్లి సమీపంలో ఉన్న అన్ రాక్ కంపెనీ 21 మంది భూ నిర్వాసితులు 2016 నుంచి వారికి రావలసిన నష్టపరిహారం గురించి యాజమాన్యంతో సంప్రదించి న్యాయం కోసం పోరాటం చేశారు గాని నిర్వాసితులకు అన్ రాక్ కంపెనీ వాళ్లు ఎటువంటి నష్టపరిహారం చెల్లించకపోవడంతో వాళ్లు న్యాయస్థానానికి మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జ్ షియాజ్ ఖాన్ గారికి ఈ సంవత్సరం జనవరి 2025లో ఫిర్యాదు 2/25 నమోదు చేసుకోవడం జరిగింది జరిగిందని రైతులు తెలిపారు.. జడ్జి విచారణ జరుపుతూ ఈరోజు సోమవారం నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా నష్ట పరిహారానికి 21 మంది నిర్వాసితులకు ఎస్ డి అనిత స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఏపీ ఐ ఐ సి విశాఖపట్నం వారు మరియు అన్ రాక్ కంపెనీ యాజమాన్యం వారు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ షియాజ్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వాసితులకు పరిహారం సొమ్మును చెక్కులు ద్వారా పంపిణీ చేయడం జరిగింది. 21 మంది నిర్వాసితులు వారికి న్యాయం జరిగినందుకు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తు న్యాయమూర్తి జస్టిస్ షియాజ్ ఖాన్ గారికి కృతజ్ఞతతో ధన్యవాదాలు తెలిపారుళ్ల క్వారీ రద్దుకై దళిత రైతులు పాల్గొన్నారు.

## పంచకర్ల వెంకటేశ్వరరావు చేతుల మీదుగా హీరో షోరూం ప్రారంభోత్సవం



**సబ్బవరం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో సబ్బవరం మేజర్ పంచాయితీ ఆఫీస్ ప్రక్కన హీరో షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని సబ్బవరం మండలం సబ్బవరం పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన హీరో షోరూం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి రామానాయుడు, చొక్కాకుల వెంకటరావు , బోకం శ్రీనివాసరావు , సబ్బవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కర్రి కనకరాజు , సబ్బవరం మేజర్ పంచాయితీ సర్పంచ్ దెడ్డం ప్రసాద్ , సబ్బవరం ,బోకం స్వామి నాయుడు , సింగంపల్లి శ్రీనివాసరావు , ,పల్లి మంగరాజు, తదితరులు పాల్గొనడం జరిగింది..

## రాళ్ల క్వారీ రద్దుకై దళిత రైతులు

### మోకాళ్ళపై నిరాహార దీక్ష



**నర్సీపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం జి.కోడూరు క్వారీ రద్దు చేయాలని 13రోజులుగా నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద దళిత రైతులు నిరాహార దీక్ష చేస్తున్న, అధికారులు, స్థానిక నాయకులు పట్టించుకోలేదనే ఆవేదనతో సోమవారం దీక్ష శిబిరం వద్ద మోకాళ్ళపై నించొని ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బహుజన బొట్టా నాగరాజు మాట్లాడుతూ అధికారులకి దళితులన్న, దళితులు భూములన్న మరియు దళితులు ప్రాణాలు అన్న లెక్కలేదని, మైనింగ్ మాఫియాను కాపాడటమే కోసమే పనిచేస్తున్నారని, 13 రోజుల నుంచి నర్సీపట్నం హెడ్ క్వార్టర్లో నిరాహార దీక్ష చేస్తున్న పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని, ఇదే దారిన వస్తున్నారు వెళ్తున్నారు కానీ, కనీసం దళిత రైతులు చేస్తున్న దీక్ష శిబిరం వద్దకు వచ్చి, ఎందుకు చేస్తున్నారని అడగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మీకు ఎన్నికల సమయంలో ఓట్లు కావాలి, కానీ ఇప్పుడు మాత్రం మైనింగ్ చేస్తున్నా వాళ్ళకి కాపాడ్డానికి ఉన్నారా అని ప్రశ్నించారు. అలాగే జి.కోడూరు క్వారీ రద్దుకు దీక్ష చేస్తున్న దళిత రైతులకు మద్దతుగా ఐద్వా నాయకురాలు ఎల్ గౌరీ, సూర్య ప్రభ మద్దతు తెలియజేశారు. మరియు ఆదివాసి హక్కుల సంఘం నాయకులు జనార్దన్ మద్దతు తెలుపుతూ, క్వారీ రద్దు చేసే వరకు వదిలేదే లేదని, భవిష్యత్తులో రైతులతో కలిసి మేమందరం ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మట్ల చంటి, సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి, బాధిత రైతుల నాయకులు అప్పారావు,లోవరాజు కళ్యాణం, పెంటయ్య, మారిసు, నాగభూషణం పెద్ద సంఖ్యలో మహిళలు పిల్లలు వృద్ధులు పాల్గొన్నారు.

## ఓమివానిపాలెం గ్రామంలో నూతనంగా రేషన్ సబ్ డిపో ప్రారంభోత్సవం



**సబ్బవరం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం అంతకాపల్లి పంచాయతీ లో నూతనంగా రేషన్ సబ్ డిపో ప్రారంభోత్సవం.. పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు సహకారంతో సబ్బవరం మండలం అంతకాపల్లి పంచాయతీ శివారు ఓమివానిపాలెం గ్రామంలో నూతనంగా రేషన్ సబ్ డిపో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేశ్వరి ,లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ అధినేత చొక్కాకుల వెంకటరావు స్థానిక ఎంపీటీసీ చొక్కాకుల గోవిందరావు, సబ్బవరం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కర్రి కనకరాజు ,సర్పంచ్ నారాయణ మూర్తి ,మాజీ జడ్పీటీసీ రొంగాలి దేవుడు బాబు, మిడతడ మహాలక్ష్మి నాయుడు, జనసేన నాయకులు పల్లా రమణ, సబ్బవరపు రమణ, నరసింహామూర్తి, సబ్బవరపు గాంధీ, సబ్బవరపు నాయుడు, బోకం శ్రీను, ఒమ్మి కోటి బాబు, కె.మోహన్ ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గొనడం జరిగినది.

## గిరిజన గ్రామాల్లో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ



**కొత్తూరు, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మండలంలోని గొట్టిపల్లి ,ఇరపాడు గూడ, గిరిజన గ్రామాల్లో మండల వైసీపీ ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం పై విస్తృతం గా పర్యటించారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాల ను గిరిజనులకు వివరించారు. నిత్యావసర సరకులు తీసుకొని వెళ్ళడానికి ఇబ్బందులు పడుతు న్నట్లు వైసీపీ నేతలకు వివరించారు.వైసీపీ నేతలు పర్యటన కు గిరిజనుల నుండి మంచి స్పందన లభించింది. యంపిపి సవర సావిత్రి, కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు ఆనందరావు సర్పంచ్ లు ధర్మారావు, బాలకృష్ణ , వి లక్ష్మీనారాయణ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## “పని చేయని ఫోన్లు మాకొద్దు” అంగన్వాడీల ఆందోళన

### ఫోన్లు మూటగట్టి మూకుమ్మడిగా కార్యాలయంకు అందజేత



**కొత్తూరు, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం సరఫరా చేసిన ఫోన్లు మాకొద్దని , అవి పనిచేయడం లేదని అంగన్వాడీ వర్కర్లు తమ ఫోన్లు సోమవారం ఐసిడియస్ కార్యాలయం కు మూకుమ్మడిగా అప్పగించారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ కు ఇచ్చిన ఫోన్లు పోషణ ట్రాకర్లు , బాల సంజీవిని యాప్ లు అప్ లోడ్ చేయడానికి సహకరించడం లేదని వారన్నారు. సోమవారం సాయంత్రం కార్యాలయం ఆవరణ లో సిఐటియు ఆధ్వర్యంన అంగన్వాడీ కార్యకర్తలు ఆందోళన నిర్వహించారు.లబ్ధిదారులకు ఫోటో కాపర్చర్,ఓ టి పి, ముఖ గుర్తింపు వ్యవస్థ ద్వారా సరకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిటు నేత సిర్ల ప్రసాదరారావు అన్నారు.అన్ని సరకులు ఒకే సారి కేంద్రాలకు సరఫరా కావడం లేదని,నెట్ సిగ్నల్ లేకపోవడం, సర్వర్ పనిచేయక పోవడం వలన లబ్ది దారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిర్ల అన్నారు.అన్ని యాప్ లు కలసి ఒకే యాప్ప గా మార్పు చేయాలని, ముఖ గుర్తింపు, హాజరు ఇన్, అవుట్ రద్దు చేయాలని సిర్ల డిమాండ్ చేశారు.సెంటర్ నిర్వహణకు 5జి తో నాణ్యమైన ట్యాబులు సరఫరా చేయాలని అంగన్వాడీ లు కోరారు.దేశమంతటా పోషన్ ట్రాకర్ ఒకే యాప్ ఉండగా , రాష్ట్రంలో ఎక్కువ యాప్ లు అమలు లో ఉన్నాయన్నారు.ప్రధానమంత్రి మాతృ వందనం పథకం కొత్తగా అంగన్వాడీ లకు అప్పగించారాదనీ అన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘ నేత సిర్ల ప్రసాదరావు,కె వి హేమలత,అనురాధ, కె లక్ష్మీ ,నీరజ , బోడెమ్మ, సుదీష్ణ, విజయ, రజని శ్రీలత , మధురవేణి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి మాయమాటలతో ప్రజలు కుదేలు..

### - పేటలో బాబు ష్యూరిటీ
### - మోసం గ్యారెంటీలో నాయకులు ..



**నరసన్నపేట, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని కొత్త వీధి, హట్కోకాలనీ కాలనీ లలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని మండల వైసీపీ నాయకులు, పట్టణ నాయకులు సోమవారం ఆధ్వర్యంలో నిర్వహించారు. బాబు మోసపూరిత హామీలతో ప్రజలు కుదేలయ్యారని, ప్రచార ఆర్భాటం తప్ప ప్రజలకు అందించిన సంక్షేమ ఏమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రవేశపెట్టిన పథకాలు లోని కొన్ని నేడు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గడచిన 15 నెలలుగా ప్రభుత్వం ఒక్క కొత్త పథకమైన మంజూరు చేయలేదని, ఒక్క రేషన్ కార్డు అయినా మంజూరు చేయలేదని, ప్రజలు ఏ పథకాన్ని కోసం దరఖాస్తు చేసినా ప్రభుత్వ ఉత్తర్వులు రాలేదనే సమాధానం అధికారుల నుండి వస్తుందని, బాబు మాటలకు మోసపోయామని ప్రజల గ్రహిస్తున్నారని, మళ్లీ వైసిపి ప్రభుత్వం ఏర్పాటుకు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారని వార్డు సభ్యులు బంకుపల్లి లోకనాథ్ శర్మ అన్నారు. 2019 ఎన్నికల్లో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కి ప్రజలందరూ అఖండ మెజారిటీతో గెలిపించారు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వొమ్ము చేయకుండా వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల అమలుపరిచి, ప్రజలకు ప్రభుత్వ పథకాలు ఇంటి ఇంటికి చేరుతున్నాయో లేదో అని స్థానిక నాయకులతో గడప గడప కార్యక్రమాలు చేసి ప్రజల సదాక బాధలు స్థానిక నాయకులు తెలుసుకునేలా చేసి ప్రజలకు ఇంటి వద్దకే ప్రభుత్వ పాలన తెచ్చారు. 2024 ఎన్నికల్లో అబ్బదపు హామీలను ఇచ్చి ప్రజలకు 2014 లో చేసిన మోసమే చెయ్యాలని ప్రజలు అప్పగించిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు అధికారపక్షాన్ని ప్రశ్నిస్తారానే వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కి ప్రతిపక్ష హొదాకూడా కల్పించని టీడీపీ ప్రభుత్వం గాంధీజీ కళలు కన్న గ్రామ స్వరాజన్ని తెచ్చిన నాయకుడు వై.ఎస్.జగన్మోహనరెడ్డి గతంలో వృద్దులు పెంక్షన్ తీసుకునేందుకు గ్రామ పంచాయతీ కార్యాలయాలల్లో పడిగాపులు గాసే జ్ఞాపకాలు ఎన్నో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ వృద్ధులకు వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే పెంక్షన్ ఇచ్చే కార్యక్రమం మెదలు పెట్టడం వలనే నేడు సాక్షాత్తు ముఖ్యమంత్రి హొదాలో ఉన్న చంద్రబాబు వృద్దుల వద్దకే పెంక్షన్ తెచ్చి ఇస్తున్నారు.

ప్రస్తుత అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు 01వ తేది నాడు వృద్ధుల పెన్షన్ వాళ్ళు ఇంటిలో నుంచి ఇస్తున్నట్లు ఫొటోస్ తీసుకోని వాట్సాప్ మధ్యమాలలో హల్చల్ చేస్తున్నారు. కూటమి నాయకుల చర్యలు లబ్ధిదారులకు ఎంత బాధిస్తుందో అర్థం చేసుకోలేని మనస్తత్వలతో వ్యవహారిస్తున్న తీరు ప్రజలందరూ గమనిస్తున్నారని కోరాడ చంద్రభూషణ గుప్తా అన్నారు .ఈ కార్యక్రమంలో నరసన్నపేట మండలం ఎంపీపీ ఆరంగి మురళిదర్ , జడ్పీటీసీ ప్రతినిధి చింతు రామారావు, మాజి సూడాచైర్మన్ ప్రతినిధి కె చంద్రభూషణ గుప్త, మాజీ రాష్ట్ర పొందర చైర్మన్ ప్రతినిధి రాజాపు అప్పన్న , వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు,పట్టణ పార్టీ అధ్యక్షులు పొట్నూరు సాయిప్రసాద్, నియోజకవర్గం యువత అధ్యక్షులు, దండి జయప్రకాశ్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు సూరంగి నరసింగరావు, మండలపార్టీ అధ్యక్షులు నాయకులు లుకలాపు రవి, మండల యువత అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ ఎంపీటీసీ లు రాజేశ్వరరావు,వార్డు మెంబెర్స్ డేవిడ్, పాపారావు, చీపురు నారాయణ, శర్మ, మరియు పెదిరెడ్ల రాము ,వృద్వి,భార్గవ్, ధనరాజ్, సుధారాణి,సవర. శైలజ పట్టణ నాయకులు టార్గెట్ 2029టీమ్ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా పై వీడియో పోటీకి కలెక్టర్ పిలుపు

### ఉత్తమంగా రూపొందించిన వీడియోలకు రూ.25 వేలు బహుమతి



**శ్రీకాకుళం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** జిల్లా ఏర్పాటు అయిన 75 ఏళ్ల శుభవేళలో శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి, ప్రత్యేకతలపై సమగ్రమైన అవగాహన కలిగించే వీడియోల తయారీకి సోషల్ మీడియా ఇన్‌ఫ్లువెన్సర్లతో ప్రత్యేక పోటీ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇన్‌ఫ్లువెన్సర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధి, సంస్కృతి, ప్రకృతి సౌందర్యం, చారిత్రక ప్రాముఖ్యత తదితర అంశాలను హైలైట్ చేసేలా లాండ్స్‌కేప్ ఫార్మాట్‌లో మూడు నిమిషాల నిడివి కలిగిన వీడియోను రూపొందించాలని సూచించారు. ావీడియోలను ఆగస్టు 9వ తేదీ ఉదయం 11 గంటల లోపు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సాయికుమార్ మెయిల్ ఐడికి (dsdosrikakulam@apssdc.in) పంపవలసిందిగా కోరారు. ఉత్తమంగా రూపొందించిన వీడియోలకు ప్రథమ బహుమతి రూ.25,000, ద్వితీయ బహుమతి రూ.15,000, తృతీయ బహుమతి రూ.10,000 గా నిర్ణయించారు. ఈ పోటీలో పాల్గొనదలచిన సోషల్ మీడియా ఇన్‌ఫ్లువెన్సర్లు, యువతీ యువకులు స్వచ్ఛందంగా భాగస్వాములై జిల్లాకు తమ విశేష కృషిని అంకితమివ్వాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## లావేరు మండలంలో రూ.1.70 కోట్లతో బిటుమిన్ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**లావేరు, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలోని ప్రభుత్వం దిశానిర్దేశం చేస్తోందని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పేర్కొన్నారు. పెదలింగాలవలస పంచాయతీ పరిధిలో వెంకటాపురం నుండి వయా పెదలింగాలవలస మీదుగా పోతయ్యవలస వరకు నిర్మించనున్న రూ.1.70 కోట్ల విలువైన బిటుమిన్ రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిపై ప్రసంగించిన ఎమ్మెల్యే, “పల్లె ప్రగతే దేశ ప్రగతి” అనే నినాదంతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అదే తరహాలో గ్రామంలో రూ.50 లక్షల వ్యయంతో 12 సిమెంట్ రోడ్లు నిర్మించామని, మరో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలు దశలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు లుకలాపు అప్పలనాయుడు, ముప్పిడి సురేష్, చౌదరి అవినాష్, లంక రాంబాబు, తోటయ్యదొర, పిన్నింటి మధుబాబు, దామోదరరావు, గొర్లె శ్రీనివాసరావు, శంబాన రమేష్, మీసాల త్రినాధ్, ముల్లు సాయి, బూటు సత్తిబాబు, శ్రీనివాసరావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్య తీర్చాలంటూ కలెక్టర్‌కు వినతిపత్రం



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** స్థానిక గవరపాలెం ముత్రాజ్ కాలనీ లో గల రైతుల సోమవారం రాతిబావి ఈ బావి సుమారుగా 70 సంవత్సరాల నుండి పెరడు అనే 30 ఎకరాలు వ్యవసాయ భూమికి ఈ రాతి బావి ద్వారా నీరు తోడుకొనుచు చిన్న వ్యవసాయాలు చేసుకుంటున్నామని తన పంటలకు నీటిని అని అందిస్తున్న భావి లో మోటార్ కి వున్న విద్యుత్ కనెక్షన్ అకారణంగా తొలగించారని దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని అంటూ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బుద్ధ రమణాజీ, విల్లూరిగణేష్ ,భాను, మళ్ల చక్రవర్తి ,పరదేశి నాయుడు, జగతి, విల్లూరు చిన్నతల్లి, నూకాలమ్మ, బులెట్ అమ్మ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ ఛైర్మ న్ గా బాధ్యతలు స్వీకరించిన 'బుజ్జి'



**నక్కపల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:**నక్కపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) అధ్యక్షుడిగా కొప్పిశెట్టి వెంకటరమణ( బుజ్జి )సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. సోమ వారం పీఏసీఎస్ అధ్యక్షులుగా బుజ్జి,డైరెక్టార్ గా శ్రీనివాసరావు,కొండబాబు పదవి భాధ్య యతలు చెపట్టారు.ఖరీఫ్ పంట రుణాలు మంజూరుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భభ%శీ%గా బుజ్జి మాట్లాడా థూ ఖరీఫ్ సీజన్లో రైతులకు అవసరమైన పంట రుణాలను తక్కువ వడ్డీతో అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, సీనీయర్ నాయకులు తోటా నగేష్,నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్,శ్రీకాంత్,శ్రీను పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు శత్రుచర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**పాతపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** రాజకీయాల్లోనూ,వ్యక్తిత్వంలోనూ మకుటం లేని మహారాజు శత్రుచర్లని ఎమ్మెల్యే ఎంజీఆర్ కొనియాడారులి మాజీ మంత్రివర్యులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శత్రుచర్ల విజయరామరాజు జన్మదిన సందర్భంగా తన స్వగ్రామమైన చిన్న మేరంగి కోటలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయ రామరాజు 6 సార్లు ఎమ్మెల్యేగా,3 సార్లు ఎంపీగా,ఒక పర్యాయం ఎమ్మెల్సీగా,10 సంవత్సరాలు మంత్రిగా ఎనలేని సేవలు అందించారని అలాగే రాజకీయంలోనూ,వ్యక్తిత్వంలోనూ మకుటం లేని మారాజు శత్రుచర్లని ఎమ్మెల్యే కొనియాడారు.

# క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాలి

### - పి జిఆర్.ఎస్.కు 284 అర్జీలు

### - కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 4, మేజర్ న్యూస్:** ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్రస్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాల జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెల్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు పి.జి.అర్.ఎస్. లో 284 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి , పి జి ఆర్ ఎస్ ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, రామ మని, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా గృహనిర్మాణ శల,జిల్లా గ్రామీణ అభివృద్ధి, డ్వామా పధక సంచాలకులు శ్రీనివాస్, శచిదేవి, పూర్ణిమ దేవి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నారాయణ మూర్తి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఆల్ ఆంధ్ర రోడ్ లో ఉన్న డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని ఎమ్మార్వోకి సబ్ కలెక్టర్ ఆదేశాలు

**పాతపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** పాతపట్నం నుండి మెలియాపుట్టికి వెళ్లే ఆల్ ఆంధ్ర రోడ్ రహదారి ప్రక్కన పాతపట్నం టౌన్ నుండి రోజువారి సేకరిస్తున్నటువంటి చెత్తను రోడ్డుకు ఆనుకొని డంపింగ్ చేయడం వల్ల ఆ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి కాలనీ వాసులు, డంపింగ్ యార్డ్ కి దగ్గరగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్లలో చదువుకుంటున్న విద్యార్థులు అనారోగ్య పాలవడం, ప్రతిరోజు అదే రోడ్డు మార్గంలో ప్రయాణిస్తున్న వాహనదారులు డంపింగ్ యార్డ్ నుంచి వస్తున్న



విపరీతమైన దుర్వాసన భరించలేక పడుతున్నటువంటి ఇబ్బందులు దృష్ట్యా గతంలో కలెక్టర్ దృష్టిలో అలాగే ఈ మధ్యకాలంలో సబ్ కలెక్టర్ గారి దృష్టిలో పెట్టడం వలన ఈరోజు చెత్త డంపింగ్ యార్డ్ ను సబ్ కలెక్టర్ మరియు అధికారులు పరిశీలించడం జరిగింది సబ్ కలెక్టర్ పరిశీలించిన వెంటనే స్పందిస్తూ చెత్త డంపింగ్ యార్డ్ కి కావాల్సిన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి రోడ్డుకు ఆనుకొని ఉన్న చెత్త డంపింగ్ యార్డ్ ను త్వరగతిన జనావాసాలకు దూరంగా తరలించాలని స్థానిక ఎమ్మార్వో మరియు సర్వేయర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## తల్లిపాలు ముద్దు... డబ్బా పాలు వద్దు

### తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అన్నవరం వారపు సంతలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు



**చింతపల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** తల్లిపాలే శిశువులకు శ్రీరామరక్ష అని అంగన్వాడీలు అన్నారు. తల్లిపాల వారోత్స వాల కార్య క్రమంలో భాగంగా చింతపల్లి మండలం అన్నవరం గ్రామంలో ఐ సి డి ఎస్ సి డి పి ఓ ఆదేశాల మేరకు సెక్టార్ సూపర్వైజర్ ఎం లక్ష్మి సూచన ల మేరకు అన్నవరం వారపు సంతలో అంగన్వాడీలు సోమ వారం ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా అంగన్వాడీలు తల్లి పాలు ముద్దు.. డబ్బా పాలు వద్దు, శిశువు జన్మించిన వెంటనే తల్లి ముర్రుపాలు త్రాగించాలంటూ నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా అంగన్వాడీ సిబ్బంది శాంతి మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు శ్రేయ స్కరం అన్నారు. పుట్టిన వెంటనే శిశువుకు తల్లి ముర్రు పాలు త్రాగించాలన్నారు.. ముర్రు పాలు త్రాగించడం వలన శిశువులకు వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు.ఈ కార్య క్రమంలో అంగన్వాడీలు నాగమణి, పూర్ణిమ, ముత్యాలమ్మ, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు

# బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

### పంచాయతీ, గ్రామ వార్డు సచివాలయం సమీక్షలో

### జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి ,ఆగష్టు 4, మేజర్న్యూస్:** సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వెయ్యాలని మరియు కాలానుగుణ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని జిల్లాలో డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రభలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ముఖ్యంగా ప్రతి గ్రామ పంచాయతీ లో శత శాతం వాటర్ ట్యాంకు ల్లో క్లోరినేషన్ మరియు చెత్తకుప్పలు నిల్వా లేకుండా ఏరోజు కు ఆరోజు శు



భ్రం చెయ్యాలని గ్రామాల్లో మురుగు కాలవలును రోడ్లను సుబ్రపరచాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఎంపీడీఓలను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి, మండల అభివృద్ధి అధికారులు, తహసీల్దార్ల, పంచాయతీ కార్యదర్శుల తో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపడుతున్న సర్వీస్ లపై , ఎస్. డబ్యు.పి.సి. షెడ్లు, గ్రామీణ నీటి సరఫరా, జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ సర్వే, గృహ నిర్మాణం, పంచాయతీ రాజ్, డ్వామా శాఖ లపై, సూర్య ఘర్, ఉపాధిహామీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో వీడియో కన్ఫరన్స్ ద్వారా ఎంపిడిఓలు, మున్సిపాల్ కమిషనర్లు, మెడికల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయత్ రాజ్, గృహ నిర్మాణా, విద్యుత్ శాఖల డి ఇ లు, జె ఇ లు ,ఈ ఈ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. సచివాలయాల ద్వారా నిర్వహిస్తున్న సర్వేలన్నిటిని త్వరతగిన పూర్తిచేయాలని ఎంపీడీఓ లను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంకు సంబందించి పనులను, కేటాయించిన పనిదినాల తాలుక లక్ష్యాలను పూర్తిచేయ్యాలన్నారు, గిరి శిఖర గ్రామాలలో మంచినీటికి యిబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామలలో పారిశుద్యంపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. ఎస్.డబ్యు.పి.సి. షెడ్లు శత శాతం వినియోగంలోనికి తీసుకురావాల న్నారు, ప్రతిరోజు పారిశుద్యపనులను పర్యవేక్షణచేయాలని ఎంపీడీఓలకు సూచించారు. పశు సంవర్ధక శాఖ కు సంబందించిన గోకులం షెడ్డులను త్వరతగతిన పూర్తి చెయ్యాలన్నారు. గ్రామాల్లో ఒక ఆవు ఉన్న గృహలను గూర్తించి వాళ్లకు 2 ఆవులను స్వయం సహాయక బృందల ద్వారా లోన్ ఇప్పించు టకు తగు ఏర్పాట్లు చెయ్యాలని ఎంపీడీఓ లకు ఆదేశించారు,గ్రామ వార్డు సచివాలయలలకు సంబందించి సిబ్బంది తప్పనిసరిగా శతశాతం సచివాలయల్లోనే బయోమెట్రిక్ వెయ్యించాలన్నారు.గ్రామ పంచాయతీ ల్లో శత శాతం క్లాప్ మిత్ర ద్వారా ఇంటి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ చేసి చెత్త సంపద సృష్టి కేంద్రానికి పంపించే ఏర్పాటు చెయ్యాలని. క్లాప్ మిత్ర లకు క్రమం తప్పకుండ నెల నెల జీతం చెల్లించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సి ఈ ఓ నారాయణ మూర్తి, డ్వామా పి డి పి పూర్ణిమ దేవి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ ఎ.ఎస్ ఎ. రామస్వామి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి హైమావతి, ఇపీడీసీల్ ఎస్ ఈ ప్రసాద్, డి పి అర్సీ జిల్లా కో ఆర్డినేటర్ నాగ లక్ష్మి, జిల్లా గ్రామ వార్డు సచివాలయల అధికారి మంజుల వాని ఇతర జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, పంచాయత్ రాజ్ డి ఇ లు, జె ఇ లు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు లోడ్ క్రమబద్ధీకరణకు గడువు డిసెంబర్ 31 వరకు పొడిగింపు వినియోగదారులకు 50% ఫీజు రాయితీ

### ఎస్ ఇ కృష్ణ మూర్తి నాగిరెడ్డి



**శ్రీకాకుళం, ఆగష్టు 4, మేజర్ న్యూస్:** ఈపీడీసీఎల్ సీఎండీ ఇమ్మడి పృథ్వీ తేజ్ ఆదేశాల మేరకు, వినియోగదారులు తమ అదనపు విద్యుత్ లోడును డిసెంబర్ 31 లోపు స్వచ్ఛందంగా క్రమబద్ధీకరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈపీడీసీఎల్ శ్రీకాకుళం సర్కిల్ పర్యవేక్షక ఇంజినీర్ కృష్ణ మూర్తి నాగిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గడువులోగా అదనపు లోడ్‌ను క్రమబద్ధీకరించుకున్న వినియోగదారులకు ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వబడుతుందన్నారు. ఇదివరకు మార్చి 1 నుండి జూన్ 30 వరకు మాత్రమే ఈ అవకాశం కల్పించగా, వినియోగదారుల విజ్ఞప్తి మేరకు మరియు ఏపీఈఆర్సీ మార్గదర్శకాల ప్రకారం గడువును డిసెంబర్ చివరి వరకు పొడిగించినట్లు సంస్థ ప్రకటించిందన్నారు. అదనపు లోడ్ క్రమబద్ధీకరణ వల్ల వినియోగదారులకు భద్రత, నిరంతర విద్యుత్ సరఫరా మరియు ఆర్థిక ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. విద్యుత్ వినియోగదారులలో అవగాహనను పెంచేందుకు శ్రీకాకుళం సర్కిల్ పరిధిలో వివిధ ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్ ఇ తెలిపారు. సంబంధిత వినియోగదారులు తమ అదనపు లోడును తక్షణమే క్రమబద్ధీకరించుకొని రాయితీని పొందాలని ఆయన సూచించారు.

## ఇచ్చిన హామీలు ప్రతీ ఒక్కటీ నెరవేరుస్తున్నాం

### పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష.



**పలాస, ఆగష్టు 4, మేజర్న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రతీ ఒక్కటీ అమలు చేస్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస మండలం సుమ్మాదేవి గ్రామంలో సోమవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరిం్గచారు.అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు.గ్రామాల్లో సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పలాస ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు వంకల కూర్మరావు, కుత్తుం లక్ష్మణ్ కుమార్, ఆర్ భాస్కరరావు, టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరించండి ఎమ్మెల్యే ఎంజిఆర్



**పాతపట్నం, ఆగష్టు 4, మేజర్న్యూస్:** ఆర్డబ్ల్యూఎస్ & పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు. పాతపట్నం నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యలపై ఈరోజు శాసనసభ్యులు వారి కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ మరియు పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని దిశనిర్దేశించిన నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు.ఈ సమావేశంలో అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట కదంతొక్కిన జర్నలిస్టులు

### - ఏపీడబ్ల్యూజేఎఫ్ డిమాండ్స్ దేకు అనూహ్య స్పందన

### - కలెక్టర్కు వినతిపత్రం సమర్పణ...






**విశాఖపట్నం, ఆగష్టు 4, మేజర్న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు విశాఖపట్నం జిల్లా ఫెడరేషన్ యూనిట్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్,ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లు సోమవారం కలెక్టరేట్ ఎదుట డిమాండ్ల సాధనకై నినాదాలు చేస్తూ కదం తొక్కారు. దాదాపు 14 డిమాండ్లపై జర్నలిస్టులు నినాదాలు చేశారు నిరసన ప్రదర్శన అనంతరం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీన జరుగు మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేసి ప్రభుత్వం ఆమోదించాలని కోరారు.ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,అక్రిడేషన్లు,బీమా సదుపాయం,పింఛన్లు జారీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాస్తవ విషయాలు గుర్తించి జర్నలిస్టు న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని అలా కాని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు..ఇప్పటికే రాష్ట్ర మంత్రులకు జర్నలిస్టుల సమస్యలను విశాఖపట్నంలో వివరించామని శ్రీనుబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ విశాఖపట్నం జిల్లా యూనిట్ అధ్యక్షులు పోతుమహంతి నారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఏసీ. బస్సుల్లో ప్రయాణించే సదుపాయం కల్పించాలని,ప్రమాద బీమా పథకం అమలు చేయాలని, సమాచార శాఖ అన్ని విధాలా జర్నలిస్టులకు సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, పింఛన్ సదుపాయం కల్పించాలని, రైల్వే పాసులు జారీ చేయాలని,జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ కమిటీల్లో జర్నలిస్టుల సంఘాలకు ప్రాతి నిధ్యం కల్పించాలని,జర్నలిస్టుల కోసం వృద్ధాశ్రమాలు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ. సాంబశివరావు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ పిఎస్ ప్రసాద్, ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్ ఎన్ రామకృష్ణ వై.రామకృష్ణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులు ఈరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, త్రినాథ్, నాయుడు, సీనియర్ జర్నలిస్ట్ మధు, ఫెడరేషన్ సంయుక్త కార్యదర్శి నగేష్ బాబు,ఆనంద్,స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీ ఎస్ జగన్మోహన్,కోశాధికారి కేవీ శర్మ,సంయుక్త కార్యదర్శి బీ ప్రసాద్,కార్యనిర్వాహక సభ్యులు అరుణ్ భాస్కర్ (హరి),వీ గణేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తాం

### - కోల్పోయినవన్నీ సాధించే వరకు పోరాడుతాం

### - అఖిలపక్ష పార్టీల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, వర్తక, వాణిజ్య సంఘాల నాయకులు



**చింతపల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** చింతపల్లి కి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని,అదే క్రమంలో కోల్పో యిన ప్రభుత్వ కార్యాలయా లతో పాటు, చింతపల్లి శాసన సభ నియోజకవర్గాన్ని సాధించుకునే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అఖిలపక్ష పార్టీల నాయకులు, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయ, వర్తక, వాణిజ్య సంఘాల నాయకులు అన్నారు. ఈ కార్య క్రమంలో వివిధ సంఘాల నాయకులు తో పాటు చింతపల్లి వాసుల తో ఆదివారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. చింతపల్లిని అసెంబ్లీ నియోజక వర్గంగా పునరుద్ధ రించాలని, ఈ ప్రాంతం నుంచి తరలిపో యిన ఐటీడీఏ, డెయిరీ ఫారం సహా ఇతర ప్రభుత్వ కార్యాలయాలన్ని చింతపల్లి లోనే నెలకొల్పాలని అన్నారు.. తెదేపా, జనసేన, బిజెపి, వైసిపి, కాంగ్రెస్ పార్టీల నాయ కులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, వర్తక, వాణిజ్య సంఘాల నాయకులు, ఇతర రంగాలకు చెందిన నాయకుల తో కలసి స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా సంత బయ లు వరకు కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్థానిక పాత బస్టాం డ్ వద్దనున్న మహాత్మ గాంధీ కూడలి వద్ద మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఉద్యోగ, ఉపా ధ్యాయ సంఘం నాయకులు, రాజ కీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన చింతపల్లి, పాలకుల నిర్లక్ష్య వైఖరి కారణంగా అభివృద్ధికి ఆమడ దూరాన ఉండడమే కాక గతంలో అసెంబ్లీ నియోజకవర్గంగా వెలుగొందిన చింతపల్లి గడచిన రెండు దశాబ్దాలుగా నిర్లక్ష్యాని కి గురై%శీ%దన్నారు. ఇందులో భాగంగా చింతపల్లి కి మంజూ రైన ఐటీడీఏ ను పాడేరు లో నెలకొల్పడం, చింతపల్లి కేంద్రం గా ఉన్న డెయిరీ ఫారం ను పాడేరు తరలించుకుపోవడం, అదే క్రమంలో ఇతర ప్రభుత్వ కార్యాలయాలను, ఆఖరుకు చింతపల్లి నియోజకవర్గాన్నీ సైతం పాడేరులో విలీనం చేయడంతో చింతపల్లి ప్రాంతం మరుగున పడిందన్నారు. ఒకప్పుడు అసెంబ్లీ నియోజ కవర్గంగా ఉన్న చింతపల్లి నేడు మండల కేంద్రంగా మాత్రమే ఉండడం బాధాకరమన్నారు. రాబోవు రోజుల్లో శాసనసభ నియోజకవర్గాల పునర్విభజ నలో కూడా చింతపల్లి పేరు కాకుండా మరో మండలం పేరు వినిపిస్తుండడం ఆందోళన కలిగిస్తుందన్నారు. ఇటువంటి నిర్ణయాలను ప్రభుత్వం ఉప సంహరించుకుని చింతపల్లి ని శాసనసభ నియోజకవర్గంగా పునరుద్ధరించడంతో పాటు, ఐ టి డి ఏ ను చింతపల్లికి తర లించాలని, చింతపల్లిలో బీ.ఈడీ కళాశాలను ఏర్పాటు చేయాలని వారు నినదించా రు. ఈ సందర్భంగా కూటమి పార్టీలకు చెందిన నాయకులే గాక ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం నాయకులు, వర్తక, వాణిజ్య సంఘ నాయకులు, గ్రామంలో ప్రముఖులు ఈ సందర్భంగా తమ తమ సందేశాన్ని వినిపించారు. ఈ కార్య క్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు, ఉద్యోగ, ఉపా ధ్యాయ, వర్తక, వాణిజ్య, ఇతర రంగాలకు చెందిన నాయకులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారానికి 7వ వార్డు నాయకులు



**మధురవాడ, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** అట్టహాసంగా భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం భీమిలి లో జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన ఇంచార్జ్ సందీప్ పంచకర్ల ఆదేశాలు మేరకు జీవీఎంసీ 7 వ వార్డ్ నుంచి వార్డ్ అధ్యక్షులు నాగోతి నరసింహ నాయుడు ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన జనసేన నాయుకులు, కార్యకర్తలు. కోపరేటి బ్యాంక్ మెంబెర్ పోతిన మీనాక్షి తిరుమల రావు,పిళ్ళా శ్రీను, సతీష్, వెంకటేష్, నాని, త్రినాధ్,చిన్న, శంకర్, శివ,విజయ్ కుమార్, నూకరాజు, అప్పన్న,కామేష్, రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొనడం తమకు చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు.

## అరకులోయకు నాల్గోరోజు చేరిన జీపుజాతా




**అరకులోయ, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ఆదివాసీల దీర్ఘకాలిక సమస్యల సాధన కోసం ఆదివాసీ గిరిజన సంఘం, ఆదివాసీ నిరుద్యోగుల సంఘం,ప్రత్యేక డీఎస్సీ సాధన కమిటీ సంయుక్తంగా చేపట్టిన జీపు జాతా అరకులోయకు సోమవారం చేరుకుంది. గిరిజనులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపుజాతా కార్యక్రమాన్ని ఇక్కడ నాల్గవ రోజు చేపట్టారు. జీపు జాతా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పద్మాపురం గ్రామ ఉద్యానవన కేంద్రం ముఖ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో అల్లూరి జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి,జీపు జాతా రథసారథి పొద్దు.బాలదేవ్ మాట్లాడుతూ శత శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీలోనే ఏజెన్సీ టీచర్ పోస్టులు భర్తీ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఏకలవ్య విద్యాలయాల్లో బోధన, బోధనేతర పోస్టులు అర్హులైన స్థానికులతోనే భర్తీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈనెల 1వ తేదీన ప్రారంభమైన జీపు జాతా జిల్లా కేంద్రం పాడేరులో 8వ తేదీన ముగుస్తుందని ఆయన తెలిపారు.నాలుగు వందల కిలోమీటర్ల పరిధిలో ఉన్న 300 గ్రామాల్లో యువగళం పేరిట జీపుజాతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు.గ్రామాల్లో గిరిజనుల నుంచి జీపుజాతకు మంచి ఆదరణ లభిస్తోందని, ఈ నేపథ్యంలో ఉల్లాసంగా, ఉత్సాహంగా జీపు జాతాను ముందుకు తీసుకు వెళ్తున్నట్టు పొద్దు.బాలదేవ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, జీపుజాతా రథసారథులు సత్యనారాయణ,సాగిన ధర్మానపడాల్,భాను నాయుడు,మండల ఆదివాసీ గిరిజన సంఘం కార్యనిర్వాహక సభ్యులు రాజ్ కుమార్,భగత్ రాం,సన్యాసి, ఐసుబాబు,రామారావు, రాము,కొండ,శ్రీను,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలి

### సిపిఎం పార్టీ డిమాండ్



**డుంబ్రిగుడ, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** సెకీ ఒప్పందాన్ని రద్దు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. మండల కేంద్రంలోని సోమవారం సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పోతురాజు మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. ప్రతిపక్ష హెూదాలో ఉన్నప్పుడు ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్మార్ట్ మీటర్లను తీవ్రంగా వ్యతిరేకించారని, అధికారంలో వచ్చిన తర్వాత అదాని కంపెనీ కు వత్తాసు పలకడం వెనుక రహస్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నాడు పగలగొట్టు, నేడు తెచ్చిపెట్టు అన్నట్టు వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. ఒప్పందాన్ని రద్దు చేసే వరకు ప్రజలందరూ వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ పిలుపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పాంగి.సురేష్ కుమార్, తామర్ల. సూర్యనారాయణ, సత్యనారాయణ, మహేష్, కోటి, గురుమిసింగ్, దేవగున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండపల్లివలసలో ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



**అరకులోయ, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** అరకులోయ మండలం, పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన ప్రధానమైన గ్రామం ఎండపల్లి వలసలో అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట సోమవారం జరిగింది. ఎండపల్లివలస గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు వీరాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టింపజేశారు. పవనపుత్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గంటా రవితేజ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత



**భీమునిపట్నం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** జి.వి.ఎమ్.సి. 1వ వార్డు పరిధిలో గల తగరపువలస, బంగ్లా మెట్ట వెంపాడ వీధి లో నివాసం ఉంటున్న వెంపాడ అరవింద్ రెడ్డి 9 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి పూర్తి గా లేవలేని పరిస్థితి లో ఉన్నారు.అతను వెన్నుముఖకు బలమైన దెబ్బ తగలడంతో ఆయన మంచానికే పరిమితమయ్యారు. ఈ విషయం స్థానిక వార్డు తెలుగుదేశం పార్టీ యూత్ అధ్యక్షులు గరే సదానంద కు తెలిసిన వెంటనే స్థానిక నియోజకవర్గ శాసన సభ్యులు గంటా శ్రీనివాస రావు కి తెలియపరచడం జరిగింది. వెంటనే శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు స్పందించి , ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి 1,65,000/- రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. ఈ నగదును చెక్ రూపంలోను యువ నాయకులు గంటా రవితేజ చేతులు మీదుగా వారికి అందజేశారు. ఆర్ధిక సహాయం చేసిన “గంటా” కి లబ్ధిపొందిన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉల్లిభద్రలో ఆర్చిని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి



**గరుగుబిల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామం ప్రారంభంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ముఖద్వారము (ఆర్చి)ను కురుపాం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు పాముల పుష్పశ్రీవాణి,పార్వతీ పురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజులు సోమవారం ప్రారంభించారు.ఉల్లిభద్ర గ్రామం ప్రారంభం లో శెట్టి అప్పలస్వామినాయుడు జ్ఞాపకార్ధం వారి కుమారులు ముఖ ద్వారమును గడిచిన కొద్దిరోజుల క్రితం నిర్మాణం చేపట్టారు.అయితే ముఖ ద్వారం నిర్మాణం పనులు పూర్తి కావడంతో సోమవారం కురు పాం నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు మరియు మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పాముల పుష్పశ్రీవాణి, పార్వతిపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజులు ప్రారంభించారు.ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి,శెట్టి శ్రీనివాసరావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దూరు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు, అంబటి గౌరునాయుడు,గరుగుబిల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మాజీ అధ్యక్షులు బొబ్బిలి వెంకటదామోదరరావు, ముడిలి శంకరరావు,తదితరులు పాల్గొన్నారు.

# పలాస ప్రజలు అభివృద్ధి చేయమని పట్టం కడితే..బూతులతో కాలక్షేపమా...

- ఎమ్మెల్యే శిరీషపై మాజీ మంత్రి మండిపాటు
- శిరీష నోరు అదుపులో పెట్టకో
- మాజీ మంత్రి అప్పలరాజు హితవు



**పలాస, ఆగష్టు 4, మేజర్‌న్యూస్:** పలాస ప్రజలు ఈ నియోజకవర్గ వర్గాన్ని అభివృద్ధి చేయమని పట్టం కడితే.. బూతుల పురాణంతో కాలక్షేపం చేయడం సమంజసం కాదని ఎమ్మెల్యే గౌతు శిరీష పై మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. అభివృద్ధిలో పోటీ పడితే తాను సంతోషిస్తానని,రాజకీయాలలో హుందాగా వ్యవహరించాలని, అంతేకానీ శిరీష నోరు అదుపులో పెట్టుకుంటే ప్రజలు హర్షిస్తారని మాజీ మంత్రి అప్పలరాజు హితవు పలికారు. సోమవారం సాయంత్రం స్థానిక ప్రగతి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.చానల్లలో కాని పత్రికలలో కాని ఏమైనా ఆరోపణలు వస్తే పత్రికా ముఖంగా ఖండించాలని, అలా కాకుండా తన పై దూషణలు చేస్తే సహించేది లేదని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు హెచ్చరించారు.ఒక చానల్లో లో ఎమ్మెల్యే శిరీష భర్తపై అభియోగాలు వస్తే తన పేరుతో దూషించడం ఏమిటని ప్రశ్నించారు.పశువు, సైకో అంటూ ఎవరికి పడితే వారికి ఇష్టమొచ్చినట్లు మాడ్లాడితే చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు.శిరీషకు సైకో అంటే తప్పేమిటన్నారు.శిరీష బాష, సాంస్కారం,పద్దతి చూస్తే ఎమ్మెల్యేగా పనికిరాదని,ఆమె బాష వారి కుటుంబ సభ్యులకు కూడా నచ్చదన్నారు.ఎంత సేపు 60 ఏళ్ల తాత తండ్రి పాలన అంటారు తప్పితే ఆమె చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పగలరా అని అన్నారు.నల్లబొడ్లూరు,ఉజ్జడిమెట్ట పై తనపై ప్రతీ సారి చేస్తున్న ఆరోపణలపై చర్చకు తాను సిద్దంగా ఉన్నానని, అధికార యంత్రాంగంతో చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. ఓడిపోయాడు అంటూన్నావని నీలా నీచ రాజకీయాలు చేయలేకే ఓడిపోయానని, లిక్కరు బాటిల్పై అధనంగా పది రూపాయలు,ఇసుక లారీల సిక్కర్లుకు నెలకు ఐదు వేలు వసూలు చేయడం, ఆఖరు కు తోపుడు బళ్ళపై కూడా నెలకు వెయ్యి రూపాయలు వసూలు చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు.వైశ్యుల కుటుంభ వ్యవహారంలో 25 లక్షల రూపాయలు పార్టీ ఫండ్ గా ఇవ్వాలని అడగడం తనకు తెలియదని అనుకుంటున్నారా,ఇలా చెప్పుకుంటూ పోతే మీ అవినీతి చిట్టా విప్పి రాత్రులు నిద్రలేకుండా చేస్తానని హెచ్చరించారు.తాను రాష్ట్ర ప్రభుత్వ పాలసీపై మాట్లాడు తున్నానని,రాజకీయాలు హుందాగా చేయాలని, ప్రెస్టేషన్ కు పోకూడదని హితవు చెప్పారు.అత్యధిక మెజార్టీ సాధించి న శిరీష తన తాత,తండ్రి పేరు నిలబెట్టాలని,నాతో అభివృద్ధి కోసం పోటీ పడాలని హితవు పలికారు.

## యూరియా కొరత లేకుండా చూడాలని గ్రీవెన్స్‌లో వినతి అందజేత



**గరుగుబిల్లి, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని పార్వతి పురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజుతోపాటు కురుపాం నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు,మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పాముల పుష్పశ్రీవాణిలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రమును అందజేశారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు రైతు సేవా కేంద్రాల ద్వారా పూర్తిస్థాయిలో డి ఏ పి, యూరియా అందజేయక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నార న్నారు.రైతులకు అవసరమైన యూరియా, డిఏపి, పూర్తిస్థాయిలో సరఫరా చేయక పోవడంతో వరి ఉభాలు చేపడుతున్న రైతులు సకాలంలో ఎరువులు అందక ఇబ్బందులకు గురవుతున్నారని పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు, మాజీ ఉప ముఖ్యమంత్రి వర్యులు పాముల పుష్పశ్రీవాణిలు అధికారులకు అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెర్లి ఎల్లంనాయుడు, బొబ్బిలి వెంకటదామోదరరావు, గంట సింహాచలంనాయుడు, మర్రాపు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ వాణిజ్య దినోత్సవం



**భీమునిపట్నం, ఆగష్టు 4, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్ వి ఎల్ ఎన్ ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రపంచ వాణిజ్య దినోత్సవాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు ఒక కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేసి విద్యార్థులు పారిశ్రామివేత్తలుగా తయారవ్వాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హెడ్ అఫ్ ద డిపార్ట్మెంట్,డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ డాక్టర్ చీడి విష్ణుమూర్తి మాట్లాడుతూ వ్యాపారం మన దైనందక జీవితంలో భాగమని ఏ దేశమైతే ఆర్థిక పరంగా అభివృద్ధి చెందుతుందో ఆ దేశం పురోగతి సాధి స్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కామర్స్ అధ్యాపకులు డాక్టర్ బి.సహదేవుడు, వై. శ్రీనివాసరావు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ బి. ప్రసాద్ రావు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి ప్రమాణ స్వీకారానికి వందలాదిగా తరలి వెళ్లిన జనసైనికులు



**ఆనందపురం, ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** మార్కెట్ చైర్మన్ రామస్వామి మాట్లాడుతూ ఆనందపురంలో రైతుబజార్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ప్రజలు అధిక ధరలకు కూరగాయలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో ఈ చర్య అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం మండలానికి చెందిన ముగ్గురు సభ్యులు ఆనందపురం గ్రామానికి చెందిన జనసైనికురాలు కుప్ప రామలక్ష్మి, పెద్దిపాలెం గ్రామానికి చెందిన బీజేపీ నాయకురాలు ఉప్పాడ గౌరీ, చిన్నయ్య పాలెం గ్రామానికి చెందిన రైతు, మాజీ జడ్పిటిసి మారిక నూకరాజులు భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారీగా రాజకీయ నేతలు హాజరయ్యారు. జనసేన నుండి: తమ్మిన అప్పలరాజు, కోరుకొండ మూర్తి, బద్ధపు గోవిందా, రౌతు నాగరాజు. తాడివాడ శివకృష్ణ, ప్రశాంత్, బాలు రాజు తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం నుండి: సర్పంచ్ బీఆర్‌బీ నాయుడు, సురాల సత్య వరప్రసాద్, పాండ్రంగి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నుండి: ఉప్పాడ అప్పారావు, ప్రసాదరావు పట్నాయక్, మీసాల రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ స్క్రీనింగ్ పక్కాగా నిర్వహించి ఆరోగ్య సమస్యలు గుర్తించాలి



**సీతానగరం,ఆగస్టు 4, మేజర్‌న్యూస్:** పిల్లలు, విద్యార్థుల హెల్త్ స్క్రీనింగ్ పక్కాగా నిర్వహించి ఆరోగ్య పరమైన సమస్యలు, లోపాలు సకాలంలో గుర్తించాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు స్పష్టం చేశారు. కె.వెంకటాపురం(కె.డి వలస) లో అంగన్వాడీ కేంద్రం,హెల్త్ వెల్నెస్ కేంద్రాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ప్రస్తతం కొనసాగుతున్న పిల్లల హెల్త్ స్క్రీనింగ్ వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు.ఎంత మంది అంగన్వాడీ పిల్లలు,స్కూల్ విద్యార్థులకు హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించారు, ఏ విధమైన ఆరోగ్య సమస్యలు గుర్తించారు,వైద్యాధికారి నిర్ధారణ చేసినవి,ఇంకా ఎంత మందికి స్క్రీనింంగ్ చేయాలి పెండింగ్ వివరాలు,ఆన్లైన్ నమోదు తీరు పరిశీలించారు. ఆరోగ్య వివరాల రికార్డులు తనిఖీ చేశారు. హెల్త్ స్క్రీనింగ్ లో 4డి గుర్తించడంపై దృష్టి సారించాలని వ్యాధులు, శారీరక,మానసిక లోపాలు,వైకల్యాలు,ఆరోగ్య సమస్యలు సకాలంలో గుర్తించి తగు చికిత్స కొరకు కార్యాచరణ చేయాలన్నారు. దీర్ఘకాలిక రోగుల ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని సూచిస్తూ,జ్వరలక్షణాలతో గ్రామంలో ఎవరైనా ఉన్నారా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వెల్నెస్ కేంద్రంలో మందుల లభ్యతపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సంధ్యారాణి,జయ లక్ష్మి,అంగన్వాడీ సిబ్బంది ప్రియాంక తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో నూతన ఒరవడులను సృష్టించాలి




**భీమునిపట్నం, ఆగష్టు 4, మేజర్‌న్యూస్:** తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు నిర్మాణ్ అనే ఇండక్షన్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో గౌరవ అతిథిగా డాక్టర్ సిహెచ్. బిందు మాధురి మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఎన్నో ఉద్యోగావకాశములు ఉన్నాయని వాటిని అంది పుచ్చు కోవాలంటే మంచి నైపుణ్యం, అంకితభావం, కష్టపడేగుణము కలిగి ఉండాలి అప్పుడే మీకు ఏదైనా సాధ్యం అవుతుందని చెప్పారు. మీ ఆలోచనలు నూతనంగా, అద్భుతమైన విధంగా ఉండాలని, ప్రస్తుత సమాజములో మంచి గుర్తింపు కలిగి ఉండాలని హితవు పలికారు. విద్యార్థి దశ అనేది చాలా కీలకం, మీరు సమాజంలో మంచి చెడులను గుర్తించి మంచి భవిష్యత్ నిర్మించుకోవాలని చెప్పారు. టైమ్ మానేజ్మెంట్, కెరీర్ ప్లానింగ్, ప్రాజెక్ట్స్ మీద దృష్టి పెట్టాలి. మీరు ఎంచుకొని రంగంలో ఉన్నతమైన ఆలోచనలు రూపొందించుకోవాలి. ఆర్టిఫిషయల్ ఇంటలిజెన్స్ ప్రస్తుతం అన్ని రంగాలలోను ప్రముఖ పాత్ర పోషిస్తుంది. డాక్టర్ అబ్దుల్ కలాం గారిని ఆదర్శంగా తీసుకొని నూతన ఆవిష్కరణలు దిశగా మీ ఆలోచననలు ఉండాలని సూచించారు. మరో గౌరవ అతిథిగా శ్రీ వాసు సింగంపల్లి, టెక్ లీడ్ ఎక్స్పర్ట్ ఇన్ ఏఐ డ్రివెన్ డెవలప్మెంట్, మౌరి టెక్, విశాఖపట్నం, మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు సూచనలిస్తూ మీరు ఏద్దైతే ఇంజనీరింగ్ బ్రాంచ్ తీసుకున్నారో అందులో మీరు మంచి ప్రావీణ్యం సంపాదించాలి. ప్రస్తుత ప్రపంచంలో ఉద్యోగం సాధించడం అంటే కమ్యూనికేషన్ స్కిల్స్ పైన, టెక్నికల్ స్టిల్స్ పైన, పైథాన్, జావా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి కోర్సులు మీద అవగాహన కలగి ఉండాలని సూచించారు. ప్రస్తుత ప్రపంచంలో ఆధునాతన సాంకేతికత కలిగి ఉండాలి అలాగే ఛార్జ్ జీపీటీ పైన అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈకార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా బ్రహ్మకుమారిస్ సిస్టర్ మాధురి, విశాఖపట్నం మాట్లాడుతూ అవంతి కళాశాలలో ఇంజనీరింగ్ సీట్ పొందిన విద్యార్థులకు ముందుగా హార్ధిక శుభాకాంక్షలు, మీరు మొదటి రోజు నుండి ప్రణాళిక వేసుకొని చక్కగా ఏరోజు చెప్పిన సబ్జెక్టను ఆ రోజునే మీరు అవలంపు చేసుకుంటే మీకు ఎటువంటి ఇబ్బంది ఉండదు. కష్టపడే తత్వాన్ని మీరు అలవాటు చేసుకోవాలి, ప్రస్తుతం ప్రతి విద్యార్థి మొబైల్ ఫోన్ ను మీరు చదువు కోవడానికి, సాంకేతికతను తెలుసుకోవటానికి మాత్రమే ఉపయోగించాలని వివరించారు. మీరు దయచేసి తల్లిదండ్రులని, మిమ్మల్ని మోసం చేసుకోవద్దు. అవంతి లో ర్యాగింగ్ అనేది పూర్తిగా నిషేధంచబడింది. మీరు చిన్న, చిన్న విషయాలకు ఆందోళన చెందకుండా క్రమశిక్షణతో మెలగాలని విద్యార్థులకు హితభోద చేశారు. మనం మంచిగా ఆలోచించాలి, మంచిగా నడవాలి, మంచిగా జీవించాలి అని దృక్పథం కలిగి ఉండాలి. మీ వలన తల్లిదండ్రులకు గాని, చదువు కున్న కాలేజీ కానీ చెడ్డ పేరు తీసుకురాకూడదు. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని చూసి గర్వపడే విధంగా మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. మీ జీవితంలో ధ్యానం, యోగ అనేవి చాలా ముఖ్యం. డైరెక్టర్ డాక్టర్ ఏ. చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ మీ లక్ష్యాలను ఉన్నతగా ఉండాలి, అలాగే మీ మీద మీరు మంచి నమ్మకముతో నేను ఏదైనా సాధించాలి అనే దృఢ సంకల్పం కలిగి ఉండాలని ప్రథమ సంవత్సరములో జాయిన్ అయిన విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తల్లిదండ్రులు కూడా మీపిల్లలు మీద శ్రద్ధ పెట్టి వాళ్ళు ఏలా చదువుతున్నారు అనేది పర్యవేక్షణ కలిగి ఉండాలని తల్లిదండ్రులకు విన్నవించారు. అలాగే ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ ఎవరైతే క్రమశిక్షణ కలిగి, పట్టుదల కలిగి, ఏకాగ్రతతో సబ్జక్ట్స్ పైన అవగాహన కలిగి ఉంటారో వాళ్ళు తప్పనిసరిగా లక్ష్యం చేరుకోగలరు, ప్రతి విద్యార్థి తను ఎంచుకున్న బ్రాంచ్ లో నైపుణ్యత కలగి క్రొత్త, క్రొత్త ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు కలిగి ఉండాలని ఆకాక్షించారు. డాక్టర్ గండి సత్యనారాయణ గారు, డిన్ అకాడమిక్స్ మాట్లాడుతూ ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఉండేటట్టు సిలబస్ లను రూపొందించడం జరిగింది. మీరు మీ లక్ష్యాన్ని నిర్దేశించుకొని చక్కగా చదువుకొని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని విద్యార్థులకు సూచించారు. డాక్టర్ టి. శ్రీనివాసరావు, డీన్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మాట్లాడుతూ కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్మెంట్ చేసుకోవాలి, ఈరోజు నుండే మీ లక్ష్యాన్ని నిర్దేశించుకోని మీరు సబ్జెక్టు పైన అవగాహన పెంచుకొని నైపుణ్యత సాధించాలి.